అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 3-6-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 153 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

మృత్యు గంటలు




సిగ్నలింగ్ వైఫల్యంతో చితికిన బతుకులు

- ఒకేచోట పట్టాలు తప్పిన రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు
- గూడ్స్‌ను ఢీకొని పల్టీలు కొట్టిన కోరమండల్
- ప్రక్క ట్రాక్ పడిన బోగీలను ఢీకొన్న యశ్వంత్‌పూర్
- 50 మంది పైగా ప్రయాణికులు మృతి - 350 మందికి గాయాలు వివరాలు 6లో
- ఒడిశాలో బాలాసోర్ సమీపంలో ఘోర ప్రమాదం
- సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి

తెలంగాణ ప్రగతి దేశానికే దిక్సూచి

ప్రతిరంగంలోనూ యావద్దేశం నివ్వెరపోయేలా ఫలితాలు

- ప్రజా సంక్షేమమే మా ధ్యేయం
- తలసరి ఆదాయం 3.17 లక్షలకు చేరింది
- 5.5 లక్షల కోట్ల నుంచి 12.93 లక్షల కోట్లకు జీఎస్‌డీపీ
- నాలో సత్తువ ఉన్నంతవరకు సర్వతోముఖాభివృద్ధికి శ్రమిస్తా
- దశాబ్ది ఉత్సవాల వేడుకలో సీఎం కేసీఆర్



తెలంగాణ ప్రగతి దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చెప్పారు. తొమ్మిదేండ్ల కాలంలో కరోనాతో దాదాపు మూడేండ్ల కాలం వృథా అయినా ఆరేండ్లల్లోనే ప్రతి రంగంలోనూ యావద్దేశం నివ్వెరపోయేలా ఫలితాలు సాధించామన్నారు. రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు పెడుతున్నదన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా తెలంగాణ మోడల్ అనే మాట మార్మోగిపోతున్నదని చెప్పారు. రాష్ట్రం చేరుకోవాల్సిన గమ్యాలు, అందుకోవాల్సిన అత్యున్నత శిఖరాలు మరెన్నో ఉన్నాయనీ, ప్రజలందరి దీవెనలతో తనలో సత్తువ ఉన్నంత వరకూ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి కోసం పరిశ్రమిస్తూనే ఉంటానని ప్రజలకు మాటిచ్చారు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఏయే రంగాల్లో ధ్వంసం చేయబడిందో ఆ రంగాలన్నింటినీ మళ్లీ చక్కదిద్ది సమాజాన్ని అభివృద్ధి పథకంలో నడిపించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీగా చేపట్టిందని సీఎం కేసీఆర్ వివరించారు. అటు తెలంగాణ ఉద్యమంలోనూ, ఇటు ప్రగతి ప్రయాణంలోనూ ఉద్యోగులు, ప్రజలు ప్రదర్శించిన స్ఫూర్తినీ, అమరుల ఆశయాలను, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని మననం చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైనదన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నేటి నుంచి 21 రోజుల పాటు నిర్వహిస్తున్నామనీ, ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో గల గన్‌పార్కులోని అమరవీరుల స్థూపానికి సీఎం కేసీఆర్ నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో దశాబ్ది ఉత్సవాలను జాతీయ జెండాను ఎగురవేసి ప్రారంభించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మలిదశ ఉద్యమాన్ని, అమరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. తెలంగాణలో జరిగిన ప్రగతి ప్రస్థానాన్ని వివరించారు. సచివాలయం పక్కనే 125 అడుగుల ఎత్తు ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇంకెక్కడి తెలంగాణ అని ప్రజల్లో నిర్వేదం అలుముకున్న సమయంలో ఆ నిర్వేదాన్నీ, నిస్పృహని బద్దలు కొడుతూ 2001లో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని గుర్తుచేశారు. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించే చారిత్రాత్మక పాత్ర తనకు లభించడంతో తన జీవితం ధన్యమైందన్నారు. తమది ఎంప్లాయీ ఫ్రెండ్లీ ప్రభుత్వమన్నారు. ఉద్యోగుల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామనీ, కరోనా కాలంలోనూ గత పీఆర్సీలో 30 శాతం పిట్‌మెంట్ ఇచ్చామన్నారు. అంగన్‌వాడీలు, ఆశాల గౌరవ వేతనాలు పెంచామన్నారు. వీఆర్‌ఏల క్రమబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పాలనా సంస్కరణలు తీసుకొచ్చామనీ, కొత్తజిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తెలంగాణకు హరితహారం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం 27 శాతానికి పెరిగిందని చెప్పారు. ఐటీరంగంలో అద్భుతమైన ప్రగతి జరిగిందన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి, నిరంతరాయ విద్యుత్, మెరుగైన శాంతిభద్రతలతో అనేక ఐటీ పరిశ్రమలు తెలంగాణకు వస్తున్నాయన్నారు. 2014కు ముందు 3.2 లక్షల మంది ఐటీ ఉద్యోగులుంటే...ఇప్పుడు రాష్ట్రంలో వారి సంఖ్య 8,27,124కి పెరిగిందన్నారు.

సంపదను పెంచుదాం....ప్రజలకు పంచుదాం

'తెలంగాణను పునరన్వేషించుకోవాలి..తెలంగాణను పునర్నిర్మించుకోవాలి' అనే నినాదంతో ముందడుగు వేసి నేడు దేశానికే స్ఫూర్తినిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని సీఎం కేసీఆర్ చెప్పారు. సంపద పెంచుదాం..ప్రజలకు పంచుదాం అనే నినాదం తెలంగాణ సంక్షేమంలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరించిందన్నారు. 2014లో తలసరి ఆదాయం రూ.1,24,104 కోట్లుంటే..రాష్ట్రం సాధించిన ప్రగతితో రూ.3,17,115 రూపాయలకు పెరిగిందని వివరించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ ...2లో



ఉత్సవాలు సరే.. హామీల మాటేమిటి...?

విభజన అంశాల ఊసెత్తని బీజేపీ

- రైల్వే కోచ్, యూనివర్సిటీల ప్రస్తావనే లేని వైనం
- నిధులు, ఆర్థిక సాయాలపై నోరు మెదపని మంత్రి కిషన్‌రెడ్డి
- రాష్ట్రాన్ని విస్మరించిన 'గోల్కొండ కోట' ఉత్సవాలు


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'పైన పటారం.. లోన లొటారం...' అన్నట్టుగా ఉంది బీజేపీ నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వానికి ధీటుగా హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ఉత్సవాలను నిర్వహిస్తామంటూ ప్రగల్భాలు పలికిన కమలం పార్టీ...'ఆత్మస్తుతి, పరనింద' అనే ట్రైపులోనే వ్యవహరించింది తప్ప వాటి వల్ల రాష్ట్రానికి, ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంతా తానై అన్నట్టు వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీనీ, బీజేపీని పొగుడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాన్నీ, ...5లో

లైంగిక వాంఛ తీర్చాలని

మహిళా రెజ్లర్లపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ అనుచిత ప్రవర్తన

- ఛాతీపై చేతులు వేశారు
- కౌగిలించుకునేందుకు ప్రయత్నించారు
- ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు





న్యూఢిల్లీ : తన లైంగిక వాంఛ తీర్చాలంటూ మహిళా రెజ్లర్లపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ ఒత్తిడి చేశారని ఆరోపణలు నమోదయ్యాయి. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెండు ఎఫ్ఐఆర్ (ప్రాథమిక సమాచార నివేదిక)లను, పది ఫిర్యాదులను నమోదు చేశారు. రెజ్లర్లతో అసభ్య పదజాలాన్ని ఉపయోగించి సంభాషించడం వంటివి చేసేవారని బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తన లైంగిక వాంఛ తీర్చాలని ఆయన మహిళా రెజ్లర్లను డిమాండ్ చేశారని ఆరోపణలు నమోదు చేశారు. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో వీటిని నమోదు చేశారు. బ్రిజ్ భూషణ్ ...5లో



ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదు..

- తెలంగాణ అభివృద్ధి అంటే హైదరాబాద్ అభివృద్ధే కాదు..
- ఫలాలు మారుమూల ప్రాంతాలకు చేరినపుడే సార్థకత : ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గవర్నర్ తమిళిసై

వివరాలు 2లో..



ప్రజల జీవితాల్లో మార్పు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల బాధలు పోలే :ఆవిర్భావ దినోత్సవంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్

వివరాలు 2లో..

రాజద్రోహం కొనసాగాల్సిందే

- శిక్ష కూడా పెరగాలి
- లా కమిషన్ రిపోర్టు

న్యూఢిల్లీ : రాజద్రోహాన్ని నేరంగా పరిగణించడం కొనసాగించాలని, అంతేకాకుండా శిక్షా కాలాన్ని మూడేండ్ల నుంచి ఏడేండ్లకు పెంచాలని, అయితే కొన్ని సవరణలు అవసరమని లా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 124ఏను కొన్ని సవరణలతో కొనసాగించాలని తెలిపింది. విశ్రాంత కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రితు రాజ్ అవస్థి నేతృత్వంలోని కమిషన్ ఈ సిఫారసు చేసింది.



రాజద్రోహాన్ని నేరంగా పరిగణించే ఐపీసీ సెక్షన్ 124ఏను కొన్ని సవరణలతో కొనసాగించాలని, ఈ సెక్షన్ క్రింద నేరస్థులకు మూడేండ్ల ...5లో

ఎన్నికల కసరత్తు

- తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ
- ఐదు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కీలక ఆదేశాలు జారీ



న్యూఢిల్లీ : తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది. ఈ మేరకు శుక్రవారం 5 రాష్ట్రాల (తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం)ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ రాష్ట్రాల్లో మూడేండ్లు దాటిన ప్రభుత్వ అధికారులను బదిలీ చేయాలని ...5లో


ఎన్ఈపీకి కర్నాటక చెల్లుచీటీ?



బెంగళూరు : కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఈపీ) రద్దు చేయాలని కర్నాటక ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రానికి ప్రత్యేకంగా విద్యా విధానాన్ని రూపొందించాలని భావిస్తోంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకంగా విద్యా విధానాన్ని రూపొందిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 'నాగపూర్ విద్యా విధానం' తమకు అవసరం లేదని చెప్పారు. దీనిపై కూలంకషంగా చర్చిస్తామని తెలిపారు. నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ కార్యాలయం స్ఫూర్తితో కేంద్రం విద్యా విధానాన్ని రూపొందించిందని విమర్శించారు. పలు విద్యా సంస్థలు ఉన్న తనకే ఎన్ఈపీ ...5లో

వెలుగు జిలుగుల తెలంగాణ

విద్యుత్ సరఫరాలో నెంబర్‌వన్... 18,453 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం



- 5,741 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి
- మరో మూడేండ్లలో అదనంగా 12,677 మెగావాట్లు
- కేంద్ర ప్రభుత్వం కుట్రలను, విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించాం
- తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో గణనీయమైన పురోగాభివృద్ధి సాధించిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ విలేకరి ఎస్‌కె.జహంగీర్‌కు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత నుంచి వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ కీర్తి నేడు దశ దిశలా వ్యాపించిందని అన్నారు. 2014కు ముందు విద్యుత్ కోతలతో సహా రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కోగా..నేడు మిగులు విద్యుత్ దశకు రాష్ట్రం చేరుకున్నదని అన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగానికి సబ్సిడీ కింద ప్రభుత్వం రూ.36,890 కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 26.96 లక్షల వరకు ఉన్నాయని... దేశంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని సంతోషం వ్యక్తం చేశారు. కరెంటు కోతలు, పవర్ హాలీడేలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం శాశ్వత ముగింపు ఇచ్చిందని తెలిపారు.

18,453 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను కూడా మెరుగుపర్చిందని జగదీశ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విభజన నాటికి రాష్ట్రంలో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే ఉండేదని, ఇప్పుడు స్థాపిత సామర్థ్యం 18,453 మెగావాట్లకు పెరిగిందని వెల్లడించారు. ఇప్పుడు 16 వేల మెగావాట్లకు పైగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ వేసవిలో 15 వేల మెగావాట్లకు పైగా డిమాండ్ వచ్చినా విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూశామని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పరిశ్రమలు, కంపెనీలు పూర్తి సామర్థ్యంతో పని చేస్తుండటం వల్ల కార్మికులు నిరంతరం ఉపాధి పొందుతున్నారని అన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వం ...5లో

ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదు..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. హైదరాబాద్ ఒక్కటే అభివృద్ధి చెందితే రాష్ట్రమంతా అభివృద్ధి చెందినట్టు కాదని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు మారుమూల ప్రాంతాల ప్రజలకు దక్కినప్పుడే నిజమైన సార్థకత అని అన్నారు. రాష్ట్రావిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాజ్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. అదే సమయంలో ఆమె జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం గవర్నర్ మాట్లాడుతూ కొంత మంది ఉన్నత పదవుల్లో ఉన్న వారు అభివద్ధి చెందితే అది అందరూ అభివృద్ధి చెందినట్టుగా భావించలేమని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అయిన రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్ఫూర్తిదాయక పోరాటానికి తెలంగాణ పోరాటం ప్రతిరూపమనీ, పూర్తిగా అహింసాయుతంగా ఉద్యమం జరిగిందని గుర్తుచేశారు. అన్ని రంగాల్లో తెలంగాణ ఎదగాలనీ, స్వరాష్ట్ర ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటూ విద్యార్థులు, యువకులతో పాటు ఎందరో ఆత్మబలిదానాలు చేశారని స్మరించుకున్నారు. 1969 తొలి దశ ఉద్యమంలో 300 మందికిపైగా ప్రాణాలర్పిస్తే, తుది దశ ఉద్యమంలో 85 లక్షల కుటుంబాల్లో ప్రతి ఒక్కరు పాల్గొన్నారని తెలిపారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ వారు సైతం పాల్గొన్న అద్భుత ఉద్యమమంటూ అభివర్ణించారు. హైదరాబాద్ ఐటీ, లైఫ్‌సైన్సెస్ తదితర రంగాల్లో సహజసిద్ధంగా ఎదిగి అంతర్జాతీయ నగరంగా పేరుగాంచిందని తెలిపారు. ఇక్కడి నీళ్లు, నియామకాలు, నిధులు తెలంగాణ వారికే చెందాలని ఉద్యమించారనీ, కానీ అది పూర్తిగా నెరవేర లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం అంతర్జాతీయంగా ఉన్న ప్రవాస తెలంగాణీయులు మరింత చురుగ్గా భాగస్వాములు కావాలని ఆమె కోరారు. విద్యారంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు జీ-20, వై-20 వంటి కార్యక్రమాలను ఉపయోగించుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమగ్ర, సమతుల్య అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. జై తెలంగాణ ఒక నినాదం మాత్రమే కాదనీ, అది ఒక ఆత్మగౌరవ నినాదమంటూ అమరవీరులకు జోహార్లు తెలిపారు.

నా జీవితం ప్రజలకు అంకితం

తన జీవితంలోని ప్రతి నిమిషం ప్రజల కోసమేనని గవర్నర్ స్పష్టం చేశారు. తెలంగాణకు గవర్నర్‌గా రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రజల పురోగతిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేశారు. తాను ప్రజలతో ఉన్నాననీ, ప్రజలు తనతో ఉన్నారని గవర్నర్ తెలిపారు.వేడుకల సందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థులతో కలిసి కొంత సేపు నృత్యం చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్రాంచీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 1969 తెలంగాణ ఉద్యమకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్జున్ మిశ్రా, ఏపీవీఎన్ శర్మ, ఎ.కె.మొహంతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రగతి దేశానికే దిక్సూచి

(మొదటిపేజీ తరువాయి)

విలువ రూ.5,05,849 కోట్ల నుంచి 12,93,469 కోట్లకు చేరిందని సగర్వంగా చెప్పారు. రాష్ట్రంలో 155 శాతం వృద్ధిరేటు నమోదైందన్నారు. ఈ రోజు రాష్ట్రంలో కరెంటు కోతలు లేవనీ, వరి కోతలే కనిపిస్తున్నాయని అన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని వెల్లడించారు. ఎత్తిపోతలతో తరలించిన నదీజలాలతో తెలంగాణ బీడు భూములన్నీ తరిభూములయ్యాయని చెప్పారు. మిషన్ కాకతీయతో చెరువులకు మళ్లీ జల వచ్చిందనీ, మిషన్ భగీరథతో తాగునీటి వ్యథలకు చరమగీతం పాడామని వివరించారు. వృత్తిపనుల వారికి ఆర్థిక ప్రేరణ ఇవ్వడంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పరిపుష్టి చేకూరిందని తెలిపారు.

పోడు భూములకూ పట్టాలు, రైతుబంధు

దశాబ్ది వేడుకల వేళ ఈ నెల 24 నుంచి ఆదివాసీ, గిరిజనులకు పోడు పట్టాలను అందజేస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. అటవీ భూములపై ఆధారపడిన 1.50 లక్షల మంది ఆదివాసీ, గిరిజనులకు నాలుగు లక్షల ఎకరాల పోడు భూములపై యాజమాన్య హక్కులు కల్పించబోతున్నామని ప్రకటించారు. ఆ భూములకు రైతు బంధు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతున్నదన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు...జూలైలో గృహలక్ష్మి పథకం

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే సేకరించి ఉన్న ప్రభుత్వ భూముల్లో దశాబ్ది వేడుకల్లో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాల పంపిణీ చేపట్టనున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారు. సొంత స్థలముండి ఇండ్లు కట్టుకోలేని పేదలకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల ఆర్థికసహాయాన్ని ప్రభుత్వం నుంచి అందిస్తామనీ, ఆ పథకాన్ని జూలైలో ప్రారంభిస్తామని ప్రకటించారు. అయితే, ఆ సహాయాన్ని మూడు దశల్లో ఇస్తామని తెలిపారు. పేదలకు ఉచితంగా రెండు పడకల గదుల ఇండ్లను నిర్మించి ఇచ్చే పథకం దేశంలో మరెక్కడా లేదన్నారు. పేదలకు గృహనిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అనీ, దాన్ని కొనసాగిస్తామని నొక్కి చెప్పారు.

వృత్తిపనుల వారికి ఆర్థిక ప్రేరణ..
రెండో విడత గొర్రెల పంపిణీ

దశాబ్ది వేడుకల్లో బీసీ కుల వృత్తుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద రూ.లక్ష సాయం చేస్తామని సీఎం కేసీఆర్ తెలిపారు. రజక, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి, మేదరి కుటుంబాలకు దీనివల్ల ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదే విధంగా గొల్లకురుమలకు రెండో విడతలో భాగంగా రూ.5 వేల కోట్లతో 3.38 లక్షల మందికి గొర్రెల పంపిణీ చేస్తామని మరోమారు చెప్పారు.

ఉద్యమంలా దళితబంధు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బోధనలే శిరోధార్యంగా భావించిన రాష్ట్ర ప్రభుత్వం దళితులు స్వశక్తితో, స్వావలంబనతో జీవించాలన్న ఆశయంతో విప్లవాత్మకమైన దళిత బంధు పథకం తీసుకొచ్చామని సీఎం కేసీఆర్ అన్నారు. 118 నియోజకవర్గాల్లో 1.30 లక్షల మందికి దళిత బంధు పథకం అందిస్తున్నామని వివరించారు. విదేశాల్లో చదివే దళిత విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దళితుల గృహఅవసరాల కోసం 101 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు.

ఇంటింటికీ సురక్షిత తాగునీటి సరఫరా ఒక్క తెలంగాణలోనే

ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా నూటికి నూరు శాతం గృహాలకు నల్లాల ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని సీఎం కేసీఆర్ నొక్కి చెప్పారు. ఇంటింటికీ నీళ్లివ్వకపోతే ఓట్లు అడగనని తొలినాళ్లలోనే ప్రతిజ్ఞ చేసి దాన్ని నిలబెట్టుకున్నానన్నారు. ఒక్క తెలంగాణలోనే 99.95 శాతం నల్లా నీళ్లలో కలుషిత కారకాలు లేవని కేంద్ర జలశక్తి శాఖ 'వాటర్ క్వాలిటీ ఇన్ఫర్మేషన్ నివేదిక' ద్వారా చెప్పడం గర్వకారణంగా ఉందనీ, నేషనల్ వాటర్ మిషన్ అవార్డు, జల్‌జీవన్ అవార్డులతో సహా అనేక ప్రశంసలు మిషన్ భగీరథకు దక్కాయన్నారు.

ఆశ్చర్యపోయేలా స్థానికసంస్థల అభివృద్ధి

నేడు తెలంగాణ గ్రామాలను చూసిన వారెవ్వరైనా ఇవి ఒకప్పటి గ్రామాలేనా? ఎంతలో ఎంత మార్పు? అని ఆశ్చర్యపోయేలా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరిగిందని సీఎం కేసీఆర్ చెప్పారు. ప్రతి ఊరికీ పంచాయతీ కార్యదర్శిని నియమించామన్నారు. పల్లెప్రగతి ద్వారా గ్రామాల్లోని అన్ని సమస్యలనూ పరిష్కరిస్తున్నామని చెప్పారు. 12,769 గ్రామాలుంటే అన్నింటినీ ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్ది దేశంలోనే టాప్ ర్యాంకును మన రాష్ట్రం సాధించిందనీ, ఇటీవల జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మన పల్లెలకు 13 జాతీయ అవార్డులు లభించగా సర్పంచులు రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డులు అందుకున్నారని వివరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2022 అవార్డుల్లో రాష్ట్రంలోని 23 పట్టణ స్థానిక సంస్థలకు అవార్డులు రావడం గొప్ప విషయమన్నారు. నేడు పల్లెలు, పట్టణాలు మౌలిక వసతులతో, పరిశుభ్రతతో, పచ్చదనంతో ఆహ్లాదకరంగా రూపుదిద్దుకున్నాయని చెప్పారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్థానిక ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ విజయం

తెలంగాణ రాష్ట్రమొస్తే అంధకారమవుతుందనీ, తీగల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని ఎద్దేవా చేసిన వారి అంచనాలను తలక్రిందులు చేశామనీ, అన్ని రంగాలకు 24 గంటల పాటు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ కీర్తి దేశనలుమూలలా వ్యాపించిందని సీఎం కేసీఆర్ వివరించారు. విద్యుత్ రంగాన్ని తీర్చిదిద్దడం కోసం త్రిముఖ వ్యూహాన్ని అనుసరించామని తెలిపారు.

సాగునీటి రంగంలో స్వర్ణయుగం

'తలాపున పారుతుంది గోదారి..మను చేను, మనచెలుకా ఎడారి' అని పాటలు పాడుకోవడం ఇంకెన్నాళ్లు అని సాగునీటి రంగంలో సాధించాల్సిన లక్ష్యాలను ఉద్యమ సమయంలో స్పష్టంగా నిర్దేశించుకున్నామనీ, దాన్ని అమల్లో తీసుకొచ్చి నేడు సాగునీటి రంగంలో స్వర్ణయుగం సాధించామని సీఎం కేసీఆర్ చెప్పారు. కాళేశ్వరం పూర్తయిందనీ, ఆ ప్రాజెక్టు నిర్మాణం దేశ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టమని అన్నారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు 80 శాతానికిపైగా పూర్తయిందని చెప్పారు. అనేక పెండింగ్ ప్రాజెక్టులను వడివడిగా పూర్తిచేసుకునే దిశగా ప్రయాణిస్తున్నామన్నారు. ప్రాజెక్టులపూర్తి, మిషన్ కాకతీయతో చెరువుల పూడిక తీత, కాల్వల ద్వారా చెరువులు నింపడం వంటి చర్యలతో రాష్ట్రంలో భూగర్భజలాలు పెరిగాయన్నారు. గతంలో పొట్టచేతబట్టుకుని వలసెళ్లిన జనం తిరిగి సొంతూర్లకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు పనులు తుది దశకు చేరాయని వివరించారు. రాష్ట్రంలో 75 లక్షలకు సాగునీటి వసతి ఏర్పడిందనీ, రెండు,మూడేండ్లలో మరో 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీనిచ్చారు.

పండుగలా సాగు..భూమి బరువయ్యేలా దిగుబడి

సమైక్యరాష్ట్రంలో తెలంగాణ రైతుబిడ్డది తీరని దు:ఖమనీ, పాలకులు సాయం అందక రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, తెలంగాణ ఏర్పడ్డాక వ్యవసాయ రంగంలో అద్భుత పరివర్తన వచ్చిందన్నారు. సాగు సరిగ్గా సాగాలంటే నీళ్లొక్కటే సరిపోవని గుర్తించే రైతు పెట్టుబడి కష్టాలు తీర్చేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చామని వివరించారు. 65 లక్షల మంది ఖాతాలో 65వేల కోట్ల రూపాయలకుపైగానగదు జమచేయడం ఎవరైనా ఊహిస్తారా? అని అడిగారు. రైతుబంధు పథకం కేంద్ర పాలకుల కండ్లు సైతం తెరిపించిందన్నారు. ఏ కారణంచేతనైనా రైతు మరణిస్తే ఆదుకునేందుకు తీసుకొచ్చిన రైతుబీమా పథకం కింద బాధిత కుటుంబాలకు పదిరోజుల్లోపే రూ.5 లక్షల రూపాయలు అందజేస్తున్నామని తెలిపారు. ఏడువేల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఊర్లలోనే పంటను మద్దతు ధరతో కొంటున్నామని చెప్పారు. కేంద్రం నిరాకరించినా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోటీ 21 లక్షల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు.

ప్రజాసంక్షేమే పరమావధిగా..

రాష్ట్రంలో ప్రజాసంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. గురుకుల విద్యలో తెలంగాణకు సాటిరాగల రాష్ట్రమే లేదన్నారు. తొమ్మిదేండ్లలో 1002 గురుకుల జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో 5.59 లక్షల మంది విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా నాణ్యమైన వసతులతో విద్యను అందిస్తున్నామన్నారు. అంపశయ్యమీద ఉన్న ఆరోగ్యరంగాన్ని గాడిలో పెట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తున్నామన్నారు. హైదరాబాద్ చుట్టూ నాలుగు కార్పొరేట్ స్థాయి ఆస్పత్రులను కడుతున్నామని తెలిపారు. నిమ్స్, వరంగల్ ఆస్పత్రులను విస్తరిస్తున్నామన్నారు. బస్తీదవాఖాలను తీసుకొచ్చామన్నారు. మెరుగైన వసతుల కారణంగా ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల రేటు 30 శాతం నుంచి 62 శాతానికి పెరిగిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఆసరా పింఛన్లను రూ.200 నుంచి రూ.2,016కి పెంచామన్నారు. రాష్ట్రంలో ఆసరా ద్వారా 44లక్షలకుపైగా లబ్ధిపొందుతున్నారని వివరించారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లీలకు సహాయం కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా 11వేల కోట్ల రూపాయలను ఖర్చుచేశామని తెలిపారు. చేనేత కార్మికులకు చేనేత మిత్ర పథకం ద్వారా నూలు, రంగులపై 40 శాతం సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు. వారికి పావల వడ్డీకే రుణాలిస్తున్నామని చెప్పారు. వారికి లక్ష రూపాయల వరకకు రుణమాఫీ చేశామన్నారు. నేతలకు మరింత ఉపాధి చూపెట్టేలా బతుకమ్మ చీరల తయారీని వారికే అప్పగిస్తున్నామన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.500 కోట్లు ఖర్చుచేశామని తెలిపారు. గీతకార్మికులకు చెట్ల పన్నును రద్దుచేశామనీ, వైన్‌షాపుల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. గీతకార్మికులకు పింఛన్ల కింద ఇప్పటిదాకా రూ.800 కోట్లను ప్రభుత్వం అందించిందన్నారు. మైనార్టీలు, బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎంతో చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్, ఎంపీలు కె.కేశవరావు, జోగినపల్లి సంతోష్ కుమార్, నామా నాగేశ్వర్ రావు, దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, బడుగులు లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్సీలు కవిత, శేరి సుభాష్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, గోరేటి వెంకన్న, రవీందర్ రావు, విఠల్, పాడి కౌశిక్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, వివేకానంద గౌడ్, ఎల్విస్ స్టీవెన్ సన్, ప్రభుత్వ సలహాదారులు ఏకేఖాన్, రాజీవ్ శర్మ, అనురాగ్ శర్మ, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు సోమేష్ కుమార్, సీఎం సెక్రటరీలు స్మితా సభర్వాల్, భూపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆకుల లలిత, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పోరేషన్ల ఛైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పలువురు అధికారులు, ప్రముఖ క్రీడాకారిణి సానియా మీర్జా, సీఎం మనవడు హిమాన్షు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో మార్పు కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కాంగ్రెస్‌తోనే సాధ్యమని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ చెప్పారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల బాధలు తీరలేదని చెప్పారు. ప్రజలకు అభివృద్ధి ఫలాలు దక్కాలంటే, కాంగ్రెస్ రావడం అనివార్యమని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల బాధ అర్థం చేసుకున్న సోనియాకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ప్రకటించారు. తెలంగాణ ప్రజలను అందరూ మోసం చేశారనీ, వారి సమస్య ఎవరూ వినలేదన్నారు. సోనియా మాత్రమే తెలంగాణ ప్రజలను అర్థం చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన మీరాకుమార్... శుక్రవారం గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ అంటూ నినదించారు. అక్కడి నుంచి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత నిజాం కళాశాల మీదుగా మెహిదీపట్నం మార్కెట్ నుంచి గాంధీభవన్‌కు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మీరాకుమార్ ప్రారంభించారు. అనంతరం టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మీరాకుమార్ మాట్లాడారు. తెలంగాణ ప్రజల బాధలు చూసి రాష్ట్ర ఏర్పాటు చేశామన్నారు. రాజ్యాంగ పరిధిలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిదేండ్ల గడిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పరిస్థితులు మారనందుకు బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కాస్త పక్కకి వెళ్లి చూస్తే తెలంగాణలో ఉన్న పరిస్థితులు తెలిసాయన్నారు. ఇక్కడి ప్రజల బాధలను మార్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోందని చెప్పారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు. అందు కోసం ఎప్పుడు పిలిచినా రాష్ట్రానికి వస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా దేశంలో రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉండాలంటే, కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరముందన్నారు. 'నాకు తెలుగులో మాట్లాడాలని ఉంది. తెలుగు భాష చాలా అందంగా ఉంటుంది. మా నాన్న ఇక్కడికి వచ్చేవారు. అప్పటి నుండే నాకు తెలుగుతో అనుబంధం ఉంది. ఈ వేదికపై విప్లవకారులు కూర్చున్నందుకు ఈ వేదిక వెలిగిపోతోంది' అని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడుతూ తెలంగాణలో యువత ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రైతులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని 10వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణ ప్రజలకు ఆయన దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాష్ట్రంలో అంత సులువుగా ఏర్పడ్డ రాష్ట్రం కాదన్నారు. 60 ఏండ్లపాటు రగిలిన ఉద్యమ అగ్నిగోళం అని తెలిపారు. 1200 మంది ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిందన్నారు. తెలంగాణ ఇచ్చిపదేండ్లు అవుతున్నా...మన బతుకులు మారలేదని తెలిపారు. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అసమానతలు ఉన్న ప్రాంతాల్లో తిరుగుబాటు వస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటు నిర్ణయం వెనక సోనియాగాంధీ కృషి ఎంతో ఉందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకత గురించి గంట పాటు సోనియా గాంధీకి వివరించినట్టు గుర్తు చేశారు. బహిరంగ సభలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మెన్ దామోదర్ రాజానర్సింహ, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్ యాదవ్, బలరాం నాయక్, పొన్నంప్రభాకర్, సిరిసిల్ల రాజయ్య, సురేష్ షెట్కార్, ఏఐసీసీ కార్యదర్శులు చిన్నారెడ్డి, నదీమ్ జావిద్, రోహిత్ చౌదరి, జి. నిరంజన్, సంగిశెట్టి జగదీశ్వర్ తదితరులు. పాల్గొన్నారు. సభ ప్రారంభంలో ప్రజాగాయకుడు గద్దర్ తెలంగాణ పాట పాడి ఉత్సాహాన్ని నింపారు. మీరాకుమార్ బోనం ఎత్తారు. అనంతరం పలువురు తెలంగాణ ఉద్యమకారులను ఆమె సన్మానించారు.

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో యువతి ఆత్మహత్యాయత్నం

- ఎమ్మెల్యే వేధింపులే కారణం?

న్యూఢిల్లీ : ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో మంచిర్యాలకు చెందిన ఆరిజిన్ డెయిరీ సీఈఓ బోడపాటి షేజల్ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. వెంటనే స్పందించిన తెలంగాణ భవన్ సిబ్బంది ఆమెను ఆర్ఎంఎల్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు చికిత్స అం దిస్తున్నారు. ప్రస్తుతానికి ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలిసింది. షేజల్ గత కొంతకాలంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఆరోప ణలు చేస్తున్న విషయం తెలిసిందే. మానసికంగా, లైంగికంగా ఎమ్మెల్యే చిన్నయ్య వేధిస్తున్నాడని ఆమె ఆరోపించింది. రెండ్రోజుల క్రితం ఢిల్లీలోని మహిళా కమిషన్, మానవ హక్కుల సంఘం (హెచ్‌ఆర్సీ)ని కూడా కలిసి ఫిర్యాదు చేసింది. చంపుతానని ఎమ్మెల్యే బెదిరిస్తున్నాడని ఫిర్యాదులో ఆమె పేర్కొంది. తనపై తప్పుడు కేసులు పెట్టించి భయాందోళనకు గురి చేస్తున్నాడని వివరించింది. దీనిపై తెలంగాణ పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించింది. ఎమ్మెల్యే నుంచి తనకు ప్రాణహాని ఉన్నదనీ, రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరింది. ఎమ్మెల్యే తనను లైంగికంగా వేధిస్తున్నాడనీ, తనకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తానని షేజల్ తెలిపింది.

55కు పైగా వాంగ్మూలాలు

- 473 పేజీలతో కూడిన చార్జ్‌షీటు
- ఐఐటీ బాంబే దళిత విద్యార్థి ఆత్మహత్య కేసులో పలు కీలక విషయాలు

ముంబయి : ఐఐటీ బాంబేలో సంచలనం సృష్టించిన దళిత విద్యార్థి దర్శన్ సోలంకి ఆత్మహత్య కేసులో పలు ఆసక్తికర విషయాలు వెల్లడవుతున్నాయి. పోలీసులు ఇప్పటికే 473 పేజీలతో కూడిన చార్జ్‌షీటును కోర్టు ముందు దాఖలు చేశారు. ఇందులో 55కు పైగా వాంగ్మూలాలు ఉన్నాయి. గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి మధ్య ఐఐటీ బాంబేలో దర్శన్ సోలంకి గడిపిన సమయాన్ని అందులో విశ్లేషించారు.

అతను ఎదుర్కొన్న సంఘటనలు, నెలకొన్న పరిస్థితులు, తోటి విద్యార్థులతో ఎదురైన అవమానాలు, చదువు, పరీక్షల్లో అతని ప్రదర్శన.. ఇలా పలు అంశాలకు సంబంధించి పోలీసులు అందులో పొందుపరిచారు. దర్శన్ సోలంకి ఈ ఏడాది ఫిబ్రవరి 12న క్యాంపస్‌లో ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. దర్శన్‌సోలంకి తల్లిదండ్రులు, సోదరి, తోటి విద్యార్థులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఇచ్చిన వాంగ్మూలాలు ఇందులో ఉన్నాయి. ఈ చార్జ్‌షీటును ముంబయి క్రైం బ్రాంచ్ పోలీసులకు చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ముందు మంగళవారం ప్రవేశపెట్టిన విషయం విదితమే.

అలయ్ బలయ్‌లో పాల్గొన్న హర్యానా గవర్నర్

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మెన్ బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్ నిర్వహించారు. కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలు వేసి నివాళి అర్పించారు. ప్రజా గాయకుడు గద్దర్ పాల్గొని.. ప్రభుత్వం నియంత పాలన అవలంబిస్తుందని, అమరులను విస్మరించడం, త్యాగాలను మరచిపోవడం సమంజసం కాదని వ్యాఖ్యానిస్తూ ప్రత్యేక గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి మాచినేని శ్రీనివాస్, మాజీ ఎంపీ, మాజీ గవర్నర్ విద్యాసాగర్, జర్నలిస్టు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దోస్త్‌కు 66,650 మంది రిజిస్ట్రేషన్

- 33,114 వెబ్‌ఆప్షన్ల నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీఎస్‌డబ్ల్యూ, బీసీఏ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు 66,650 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ ఆర్ లింబాద్రి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 10వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువున్నదని తెలిపారు. ఇప్పటి వరకు 33,114 వెబ్‌ఆప్షన్లు నమోదయ్యాయని వివరించారు. ఈనెల 11వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశమున్నదని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీన తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకు **https://dost.cgg.gov.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

రేపే జేఈఈ అడ్వాన్స్‌డ్ రాతపరీక్ష

1.90 లక్షల మంది దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ రాతపరీక్ష ఆదివారం దేశవ్యాప్తంగా జరగనుంది. ఈ పరీక్షను ఐఐటీ గువాహటి నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. జేఈఈ మెయిన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 2.50 లక్షల మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. వారిలో 1.90 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తు చేసినట్టు సమాచారం. వారిలో 1.46 లక్షల మంది అబ్బాయిలు ఉండగా, 44 వేల మంది అమ్మాయిలున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రాథమిక సమాధానాల కీని ఈనెల 11న, ఫలితాలను అదేనెల 18న విడుదల చేస్తారు. తెలంగాణలో ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్‌తో మొత్తం 13 ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో 22 ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలున్నాయి. అడ్మిట్ కార్డులను **www.jeeadv.ac.in** వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది.

టీఎస్‌పీఎస్‌సీ పేపర్లు అమ్ముకున్నందుకు సంబరాలా?

- డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీఎస్‌పీఎస్‌సీ పేపర్లు లీక్ చేసి, రూ.కోట్లకు ఉద్యోగాలను అమ్ముకున్నందుకు నిరుద్యోగులు తెలంగాణ సంబరాలను జరుపుకోవాలా? అని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 30 లక్షల నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన టీఎస్‌పీఎస్‌సీ చైర్మెన్, సభ్యులతో రాజీనామాను ఎందుకు చేయించటం లేదని ప్రశ్నించారు. పేపర్ల లీకేజీలో పాత్రధారులను అరెస్టు చేసిన ప్రభుత్వం సూత్రధారులను ఎందుకు అరెస్టు చేయటంలేదని విమర్శించారు. వారందరూ సీఎంవోలోనే ఉన్నారని ఆరోపించారు.

దామరచర్ల @46.8

ఈ ఏడాది ఇదే అత్యధిక ఉష్ణోగ్రత

- ఈ వారంలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం!

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రం భగభగ మండుతున్న ఎండలతో అట్టుడుకిపోతున్నది. ఉదయం 9 గంటల నుంచే భానుడు తన విశ్వరూపాన్ని చూపుతున్నాడు. దీనికితోడు ఉక్కపోత తీవ్రంగా ఉంది. మరోవైపు వేడిగాల్పులు భయపెడుతున్నాయి. పెద్దపల్లి, నల్లగొండ జిల్లాలో ఎండలు మరీ ఎక్కువ ఉన్నాయి. నల్లగొండ జిల్లా దామరచర్లలో శుక్రవారం 46.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. వాస్తవానికి ఈ ఉష్ణోగ్రత ఒకటెండ్రు డిగ్రీలు ఎక్కువే ఉందన్న భావన కలుగుతున్నది. ఇప్పటిదాకా ఈ ఏడాది ఇదే అత్యధికం. పెద్దపల్లి జిల్లా ముత్తారంలోనూ 46 డిగ్రీలు దాటింది. రానున్న నాలుగైదు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముంది. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటిపోయాయి. రెడ్ అలర్ట్ జాబితాలో నల్లగొండ, పెద్దపల్లి, సూర్యాపేట, కరీంనగర్, ఆదిలాబాద్, కొమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం, తదితర జిల్లాలున్నాయి. ఆయా జిల్లాల ప్రజలు ఉష్ణోగ్రతలు, వేడిగాల్పుల వల్ల అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. సాధ్యమైనంత మేరకు ఎండలో బయటకు రావొద్దనీ, అత్యవసరమైతే పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

నేటినుంచి జయశంకర్ బడిబాట

రాష్ట్రవ్యాప్తంగా 17 వరకు నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో శనివారం నుంచి 17వ తేదీ వరకు జయశంకర్ బడిబాట కార్యక్రమం జరగనుంది. పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు ఈనెల 12వ తేదీ నుంచి పునఃప్రారంభం కానున్నాయి. శనివారం నుంచి ఈ నెల తొమ్మిదో తేదీ వరకు విద్యార్థుల నమోదు ప్రక్రియ ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం ఏడు నుంచి 11 గంటల వరకు ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి క్యాంపెయిన్ చేపట్టాలి. ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు రోజువారీ కార్యక్రమాలను నిర్వహించాలి. బడిబాట కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మెన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్లు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాల్సి ఉంటుంది. కలెక్టర్ల నేతృత్వంలో డీఈవోలు కోఆర్డినేటర్లుగా వ్యవహరించాలని, ఉపాధ్యాయ సంఘాలను, సామాజిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలి. మండలం, జిల్లాల్లోని పాఠశాలల వారీగా ఈ కార్యక్రమం నిర్వహణకు ముందస్తు ఏర్పాటు చేసుకోవాలి. అన్ని ఆవాస ప్రాంతాల్లో గల బడిఈడు పిల్లలందర్నీ గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి. సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం, నాణ్యమైన విద్యను అందించడమే బడిబాట లక్ష్యమని తల్లిదండ్రులకు వివరించాలి. సమాజ భాగస్వామ్యంతో సర్కారు బడులను బలోపేతం చేయాలి. సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఐదేండ్ల వయస్సు పూర్తి చేసుకున్న పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి. ఐదో తరగతి పూర్తి చేసుకున్న పిల్లల్ని ప్రాథమికోన్నత/ఉన్నత పాఠశాలలో చేర్పించాలి. విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ (వీఈఆర్)ను అప్‌డేట్ చేయాలి. తక్కువ ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలలను గుర్తించి విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారి వయస్సుకు తగ్గ తరగతిలో చేర్పించాలి.

జయశంకర్ బడిబాట వివరాలు

తేది	కార్యక్రమం
12.6.2023	మన ఊరు-మనబడి/ మనబస్తీ-మనబడి
13.6.2023	తొలిమెట్టు
14.6.2023	సామూహిక అక్షరాభ్యాసం
15.5.2023	ప్రత్యేక అవసరాలు గల పిల్లల నమోదు
16.5.2023	ప్రభుత్వ బడుల్లో ఆంగ్ల మాధ్యమం ప్రాధాన్యత
17.5.2023	బాలికా విద్య, కెరీర్ గైడెన్స్

ఎస్‌బిఐ లైఫ్ చేతికి సహారా బీమా పాలసీలు

న్యూఢిల్లీ : సహారా ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ (ఎస్‌ఐఎల్‌ఐసి)కి చెందిన 2,00,000 పాలసీలను ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ స్వాధీనం చేసుకుంది. సహారా లైఫ్ రెగ్యులేటరీ నిబంధనలు పాటించని నేపథ్యంలో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) ఈ చర్య తీసుకుంది. పాలసీదారుల ప్రయోజనాలను పరిరక్షించడంలో సహార లైఫ్ విఫలమయ్యింది. ఆర్థిక నష్టాలు పెరిగి సంక్షోభంలో చిక్కుకుంది. సహారా లైఫ్ పాలసీదారులకు సజావుగా సేవలందించడానికి గాను ఐఆర్‌డిఎఐ 2017లో ఓ ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. పాలసీదారుల ప్రయోజనాలను కాపాడేందుకు ఇన్సూరెన్స్ చట్టం, 1938లోని సెక్షన్ 52బి సబ్ సెక్షన్ (2) కింద అధికారాలను ఉపయోగించి సహారా లైఫ్ జీవిత బీమా వ్యాపారాన్ని మరొక జీవిత బీమా సంస్థకు బదిలీ చేయాలని అథారిటీ నిర్ణయించింది. ఎస్‌ఐఎల్‌ఐసి పాలసీదారుల ప్రయోజనాల దృష్ట్యా పరిస్థితిని పర్యవేక్షిస్తు అవసరమైన ఆదేశాలను కూడా జారీ చేస్తామని ఐఆర్‌డిఎ తెలిపింది. పాలసీదారుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్‌బిఐ లైఫ్‌ను ఐఆర్‌డిఎఐ ఆదేశించింది. గడిచిన ఏప్రిల్‌లో ఎస్‌బిఐ లైఫ్ నూతన వ్యాపార ప్రీమియం 8 శాతం పెరిగి రూ.1,336.87 కోట్లకు చేరింది. ఈ సంస్థ దేశ వ్యాప్తంగా 990 శాఖలతో 4,90,36,079 పాలసీదారులకు సేవలు అందిస్తుంది.

క్రీడారంగంలో దేశానికే తెలంగాణ ఆదర్శం

- సాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ
- ఎల్బీ స్టేడియంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్ : సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో తెలంగాణ క్రీడారంగం అద్భుతమైన విజయాలు సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయగౌడ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సాట్స్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ.. క్రీడారంగ రిజర్వేషన్లు, నగదు ప్రోత్సాహకాల పెంపు, క్రీడా మైదానాల నిర్మాణం, గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, తదితర విప్లవాత్మక నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రగతి దూసుకుపోతున్న దన్నారు. మన రాష్ట్ర, దేశ గౌరవాన్ని నిలబెట్టేది, కాపాడేది క్రీడాకారులేననీ, క్రీడాకారులు ఆత్మగౌరవాన్నీ కోరుకుంటారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడాకారుల ఆత్మగౌరవాన్ని జాతి తల ఎత్తుకునేలాగా సమున్నతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు.

సీఎం కప్ పోటీల విజయవంతానికి కృషిచేసిన అధికారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, క్రీడా సంఘాల ప్రతినిధులకు, కోచ్‌లకు, సిబ్బందికి ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, కోచ్‌లు, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోనూ పరిష్కారం కాని భూసమస్య

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళి
- మఖ్దూంభవన్‌లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు
- హామీల అమలుకు ఉద్యమం : చాడ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భవించినా భూ సమస్య ఇంకా పరిష్కారం కాలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. భూస్వాములకే తిరిగి చట్టబద్ధంగా భూములను అప్పగిస్తున్నారని చెప్పారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో మఖ్దూంభవన్‌లో శుక్రవారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి ఆ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్ కేంద్ర హోంమంత్రిని కలవగానే శరత్‌చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారిపోయారని, అవినాష్ రెడ్డికి బెయిల్ వస్తుందని, ఇదంతా క్విడ్ ప్రోకో మాదిరిగా జరిగిందన్నారు. ఎమ్మెల్సీ కవితను ఇరికించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జగన్‌ను వాడుకుంటుందని విమర్శించారు.

తెలంగాణలో దళితుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. దళిత బంధు పేరుతో ఇస్తున్న రూ.10 లక్షల్లో కేవలం రూ.మూడు, నాలుగు లక్షలు మాత్రమే వారికి అందుతున్నాయని చెప్పారు. పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోతే ప్రతిపక్షాలు ప్రశ్నించాయని, ఇక్కడ సచివాలయం ప్రారంభానికి తనను కూడా ఆహ్వానించలేదంటూ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వ్యాఖ్యనించారని గుర్తు చేశారు. రాష్ట్రపతి ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాప్రతినిధులు ఎన్నుకున్నారని, గవర్నర్‌ను కేంద్రం నియమిస్తుందని అన్నారు. ఆహ్వానించలేదంటూ గవర్నర్ ఆక్షేపించడంలో అర్థం లేదన్నారు. రాష్ట్రపతిగా ఉన్న ఆదివాసీ మహిళను పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోవడం దురదృష్టకరమని చెప్పారు. తెలంగాణలో అనేక వనరులున్నాయని, అయినా నిరుద్యోగులు ఎందుకు అలమటిస్తున్నారని ప్రశ్నించారు. దీని కోసమా తెలంగాణ సాధించుకున్నదని ఆయన ప్రశ్నించారు. అమరవీరుల ప్రాణత్యాగాలతోనే తెలంగాణ వచ్చిందని, స్వాముల చుట్టూ తిరిగితే రాలేదన్నారు. ఇలాంటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వామపక్ష పార్టీల బలోపేతం కావాల్సిన అవసరముందని, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక కొన్ని రంగాల్లో ప్రగతి సాధించిందన్నారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కృష్ణా జలాల వాటా ఇంత వరకు తేల్చలేదన్నారు. ధరణి పోర్టల్ పూర్తిగా దరిద్రపు పోర్టల్ అని విమర్శించారు. ఎనిమిది లక్షల మంది రైతులు బజారున పడి తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం విభజన హామీలను అమలు చేయడంలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, వీఎస్ బోస్, పశ్య పద్మ, ప్రజా నాట్యమండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాస్, పల్లె నర్సింహ్మ, ఏఐటీయూసీ నాయకులు పి ప్రేమ్ పావని, బి వెంకటేశం, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ ఛాయాదేవి, నాయకులు ఆది రెడ్డి, స్టాలిన్, కమతం యాదగిరి, శేఖర్ రెడ్డి, చంద్రమోహన్ గౌడ్, పడాల నళిని, నెర్లేకంటి శ్రీకంత్, ఏఐవైఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లాఖాద్రీ, కె ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల పోరాట ఫలితం "తెలంగాణ" : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సబ్బండ వర్గాల పోరాటం ఫలితంగానే తెలంగాణ ఏర్పడిందని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం మూడు కోట్ల మంది ప్రజలు ఏకమై, కొట్లాడితే రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలోఉద్యమ ఆకాంక్షలు, ఆశయాలు కనుమరుగ వుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



జవహర్ బాలభవన్‌లో ముగింపు వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జవహర్ బాలభవన్‌లో ముగింపు వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. శుక్రవారం పబ్లిక్ గార్డెన్‌లోని జవహర్ బాలభవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు తాము నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు. నృత్యం, స్కేటింగ్ తదితర విషయాల్లో తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, చిన్నారులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు వేడుకలు నిర్వహించినప్పటికీ తరగతులు యధావిధిగా ప్రతి రోజు జరుగుతాయని స్పష్టం చేశారు. కళలు, క్రీడల్లో ఆసక్తిని ప్రోత్సహిస్తే పిల్లలు చదువుల్లోనూ రాణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంపాదకీయం

ఐక్య ప్రతిఘటన



ఢిల్లీ పాలనా వ్యవహారాల్లో అంతిమ నిర్ణయాధికారాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి)కు దఖలు పరుస్తూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నిరంకుశ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాల మద్దతు అంతకంతకూ విస్తరిస్తుండటం మంచి పరిణామం. ఆర్డినెన్స్‌కు చట్ట రూపం ఇచ్చేందుకు

> ఈ పూర్వరంగంలో ఢిల్లీ అధికారాల్లో కేంద్ర పెత్తనం కోసం మోడీ సర్కారు తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కేవలం ఆ రాష్ట్రానికే పరిమితం కాదు. రేపొద్దున ఏ రాష్ట్రానికైనా రావొచ్చు. 'మనదాకా రాలేదు కదా అనుకుంటే మనదాకా వచ్చాక మనల్ని రక్షించడానికి ఎవరూ ఉండరన్న' హిట్లర్ కాలంనాటి జర్మనీ నానుడిని ప్రతిపక్షాలు మననం చేసుకోవాలి. బీజేపీ పట్ల అవకాశవాదంతో వ్యవహరించే వైసిపి, టిడిపి, జనసేన వంటి పార్టీలు ఆలోచించుకోవాల్సిన సమయం. 'ఢిల్లీ' ఆర్డినెన్స్‌ను పార్లమెంట్‌లో తిప్పికొట్టి రాజ్యాంగ, సమాఖ్య వ్యవస్థలను కాపాడుకోవాలి.

పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు దానికి వ్యతిరేకంగా ఓటు వేస్తామని మంగళవారంనాడు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మధ్య జరిగిన భేటీ అనంతరం ఏచూరి ప్రకటించారు. మిగతా అన్ని విపక్ష పార్టీలూ ఏకతాటిపైకొచ్చి ఆర్డినెన్స్‌ను తిప్పికొట్టాలని పిలుపునిచ్చాయి. ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ఓటు వేసి రోల్‌బ్యాక్ చేయాలంటూ కేజ్రీవాల్ కొన్ని రోజులుగా ప్రతిపక్ష నాయకులను స్వయంగా కలుసుకొని మద్దతు సమీకరణ చేపట్టగా, పలు పార్టీల నుంచి సానుకూల స్పందన వ్యక్తం కావడం విశేషం. ప్రస్తుతం బీజేపీకి రాజ్యసభలో తగినంత బలం లేదు. కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలన్నీ సమన్వయంతో వ్యవహరించి రాజ్యాంగ విరుద్ధ ఆర్డినెన్స్‌ను వెనక్కికొట్టగలిగితే, రాజ్యాంగాన్ని, సమాఖ్య వ్యవస్థను, తుదకు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతున్న మోడీ ప్రభుత్వ దూకుడుకు కొంతైనా కళ్లెం పడుతుంది.

ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను కబ్జా చేసేందుకు మోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది. అధికారుల నియామకాలు, బదిలీలపై అధికారం ప్రజలతో ఎన్నికైన ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విస్పష్టంగా తీర్పు చెప్పినప్పటికీ, అధికారాలను ఎల్‌జికి అప్పగిస్తూ ఆర్డినెన్స్ తేవడం దౌర్జన్యపూరితం. కోర్టు ధిక్కారంతో పాటు న్యాయవ్యవస్థకు సవాల్ విసరడమే. పార్లమెంట్‌నూ పక్కనపెట్టింది మోడీ సర్కారు. ఏదైనా ప్రధాన అంశం ముందుకొచ్చినప్పుడు పార్లమెంట్‌లో కూలంకషంగా చర్చించి, అన్ని పక్షాల అభిప్రాయం తీసుకొని, బిల్లు ఆమోదింపజేసుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి. ఢిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చిన వెనువెంటనే, అదేదో కొంపలు మునిగిపోయినట్లు అత్యయిక ఉత్తర్వు తెచ్చింది మోడీ ప్రభుత్వం. అందుకు జాతి ప్రయోజనాలంటూ వక్ర భాష్యం లంకించుకుంది. జాతి ప్రయోజనాలు సుప్రీం రాజ్యాంగ ధర్మాసనానికి తెలీదని న్యాయ స్థానంపైనే అభాండాలు మోపింది. ఆప్ ప్రభుత్వంపై కక్ష సాధింపు, తనకు సుప్రీంలో బెడిసికొట్టిందన్న బాధ తప్ప ఆర్డినెన్స్ తేవడానికి మరే కారణం కనిపించదు. మోడీ ప్రభుత్వ తొలినాళ్లల్లో ఆర్డినెన్స్‌ల వెల్లువపై నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ బహిరంగంగానే అసహనం తెలిపారు. కాబట్టి తాను అనుకున్నది రాజ్యాంగ విరుద్ధమైనా, కోర్టుధిక్కరణ అయినా ఏకపక్షంగా అమలు చేయడమే బీజేపీ ఎంచుకున్న బాట.

రాజ్యాంగం మన వ్యవస్థను ఫెడరల్ వ్యవస్థగా నిర్దేశించింది. కేంద్రం, రాష్ట్రాల అధికారాలను నిర్వచించింది. విభిన్న జాతుల, సంస్కృతుల, ప్రాంతాల సమాహారంగా ఉన్న దేశం మనుగడ సాగించాలంటే లౌకిక, సమాఖ్య స్ఫూర్తే అత్యుత్తమ పరిష్కారంగా భావించింది. కాగా ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకత్వంలో నడుస్తున్న మోడీ ప్రభుత్వం కేంద్రం వద్ద అధికారాలు కేంద్రీకరించేందుకు, రాష్ట్రాల హక్కుల్లోకి బలవంతంగా చొరబడేందుకు అన్ని విధాలా బరి తెగిస్తోంది. జిఎస్‌టి, మూడు వ్యవసాయ చట్టాలు, సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు, వంటి విషయాల్లో రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకోవట్లేదు. విద్యుత్ సంస్కరణలపైనా అదే ధోరణి. ఈ పూర్వరంగంలో ఢిల్లీ అధికారాల్లో కేంద్ర పెత్తనం కోసం మోడీ సర్కారు తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కేవలం ఆ రాష్ట్రానికే పరిమితం కాదు. రేపొద్దున ఏ రాష్ట్రానికైనా రావొచ్చు. 'మనదాకా రాలేదు కదా అనుకుంటే మనదాకా వచ్చాక మనల్ని రక్షించడానికి ఎవరూ ఉండరన్న' హిట్లర్ కాలంనాటి జర్మనీ నానుడిని ప్రతిపక్షాలు మననం చేసుకోవాలి. బీజేపీ పట్ల అవకాశవాదంతో వ్యవహరించే వైసిపి, టిడిపి, జనసేన వంటి పార్టీలు ఆలోచించుకోవాల్సిన సమయం. 'ఢిల్లీ' ఆర్డినెన్స్‌ను పార్లమెంట్‌లో తిప్పికొట్టి రాజ్యాంగ, సమాఖ్య వ్యవస్థలను కాపాడుకోవాలి.

ప్లాస్టిక్‌తో పర్యావరణ సంక్షోభం



ప్రపంచం 50ఏండ్లుగా ప్రపంచ పర్యావరణ దినాన్ని జరుపు కుంటున్నది. పర్యావరణ చైతన్యాన్ని ప్రజల్లో నింపే కార్యక్రమ 50వ వార్షికోత్సవాన్ని జూన్ 5న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో కోట్ డెల్‌వాయిర్‌లో జరుపుకోబోతున్నాం. పుడమి, పర్యావరణాన్ని కాపాడుకోవాలన్న లక్ష్యంతో మొదలైన ఈ చైతన్యయాత్ర గత 50ఏండ్లలో ఏం సాధించిందీ, పర్యావరణం ఏ మేరకు మెరుగైందీ సమీక్షించుకునే సందర్భం కూడా ఇది. మెరుగుదల మాట అటుంచి పర్యావరణం పెనం మీది నుండి పొయ్యిలోకి పడినట్టుగా తయారయింది. ప్రపంచం ఇప్పుడు మూడు సంక్షోభాల మధ్య కొట్టుమిట్టాడుతోంది. వాతావరణ మార్పు పెను సంక్షోభానికి తోడు ప్రకృతి జీవవైవిధ్యం కనుమరుగు కావటం, కాలుష్యం - వ్యర్థాలు పడగవిప్పటంతో చావోరేవో తేల్చుకోవలసిన పరిస్థితి తలెత్తింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుగా ఐక్యరాజ్యసమితి 'పేర్కొన్న ఏ ఒక్క లక్ష్యమూ గడపదాటని స్థితి. భూగోళం ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న వాతావరణ మార్పును నిరోధించే కీలక క్లైమేట్ చర్యలు' తీసుకోవడానికి మీనమేషాలు లెక్కపెడుతున్నాయి. ప్రపంచ దేశాలు మరీ ముఖ్యం గా కాలుష్యపు పొగబెట్టి ప్రపంచాన్ని ప్రమాదపు అంచున నిలబెట్టిన అమెరికా వంటి ధనికదేశాలు వాతావరణ మార్పునకు కారణమైన హరిత గృహ వాయువుల నియంత్రణకు పెట్రోలు ఉత్పత్తుల వినియోగానికి అడ్డుకట్టవేయడానికి అంగీక రించడం లేదు. ఈ నేపథ్యంలో తక్షణం పర్యావరణాన్ని కాపాడే క్లైమేట్ చర్యలు' చేపట్టాలనే అత్యవసర డిమాండ్‌తో ఈ పర్యావరణ దినం జరుపుకోవలసి ఉంది.

ప్లాస్టిక్ కాలుష్యానికి స్వస్తి చెప్పేందుకు కాలుష్య నివారణ మార్గాలపై కేంద్రీకరించాలని పిలుపునిచ్చింది ఐక్యరాజ్యసమితి. ప్లాస్టిక్ కాలుష్యానికీ వాతావరణ మార్పుకూ మధ్య విడదీయలేని బంధం ఉంది. ప్రధానంగా ప్లాస్టిక్ పెట్రోలియం ఉత్పత్తి. ఇది పెట్రోలియం సహజవాయువుల నుండి తయారవుతుంది అంటే ప్లాస్టిక్ ఉత్పత్తి వాతావరణ మార్పును మరింత వేగిర పరుస్తుంది. ప్లాస్టిక్‌ను కాల్చటం వలన ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఈ భూమ్మీద ప్రతి మనిషి రోజుకు 50వేలకు పైగా ప్లాస్టిక్ రేణువులను తెలియకుండానే తినేస్తున్నాడు. ఇంకా ఎన్ని శ్వాసిస్తున్నాడో అంచనా లేదు. ఇదంతా ప్రధానంగా మనం ఒకేసారి వాడిపడేసే ప్లాస్టిక్ తెస్తున్న అనర్థం. వాడిపడేసే ప్లాస్టిక్ సంచులు మొదలు వాటితో చెరువులు, నదులతో పాటు సముద్రాలు కూడా కాలుష్య కాసారాలయ్యాయి. ఇదిలాగే పెచ్చుమీరితే 2050 నాటికి మన సముద్రాల్లో చేపలకు బదులు ప్లాస్టిక్ వ్యర్థాలుంటాయని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పును అదుపులో పెట్టడంలో సముద్రాలు మనకు సహజ మిత్రులు. భూ ఉపరితలం నుండి వెలువడే సీఓ2ను తనలో ఇముడ్చుకునే శక్తి సముద్రాలకుంది. సముద్రాల్లో నివసించే మొక్కలు, జంతువులకు ప్లాస్టిక్ వ్యర్థాలు మరణశాసనం రాస్తున్నాయి. ప్రపంచంలోనే అన్నింటికంటే ఎత్తైన పర్వతం ఎవరెస్టు సముద్రంలో అత్యంతలోతైన ప్రాంతం మరియానా ట్రెంచ్ అని కూడా తెలిసిందే. ఇక్కడికి చేరుకోవటం ఎంత కష్టమో చెప్పనవసరం లేదు. కాని ఇక్కడ కూడా చిన్న ప్లాస్టిక్ ముక్కలున్నాయంటే ఆశ్చర్యంగా ఉంది కదూ! కాని ఇది వాస్తవం. కాలుష్య రక్కసి విశ్వరూపానికి ఇవి కొన్ని ఉదాహరణలు. మన మారుమూల పల్లెల్లో నుంచి నీళ్లు దొరకవేమో గాని కోకోకోలా, పెప్సికోలా వంటి శీతల పానీయాలు తేలిగ్గా దొరుకుతాయి. ఒక్క కోకోకోలా కంపెనీకే నిముషానికి రెండు లక్షల ప్లాస్టిక్ సీసాలు తయారు చేస్తోందంటే దీని తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్లాస్టిక్ కాలుష్యం గురించి మరీ ఇంతగా భయపడటమెందుకంటే ఇవి మట్టిలో కలిసిపోవు. వందల సంవత్సరాలు ఏ జీవికీ లొంగకుండా నేలపొరల్లో నిలిచిపోతాయి. ఒక ప్లాస్టిక్ కప్పు 50 సంవత్సరాలు వాడేసి ప్లాస్టిక్ రుమాలు 450 సంవత్సరాలు కరగదంటే నమ్మగలరా! సముద్ర ఆవరణ వ్యవస్థ మరో ఇరవై సంవత్సరాలలో కుప్పకూలిపోతుందని గ్లోబల్ సముద్ర పర్యావరణ సర్వే అంచనా వేసింది. ప్లాస్టిక్ ఉత్పత్తిని 55శాతానికి తగ్గించాలని నిపుణుల సూచన. వాడిన వాటిని తిరిగి వినియోగంలోకి తెచ్చే పనికి ఆయా కంపెనీలు బాధ్యత వహించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టటం అవసరం. వాడిన ప్లాస్టిక్‌ను తిరిగి ఇస్తే వారికి డబ్బిస్తామంటే కొన్నవాళ్లే జాగ్రత్తగా తిరిగి ఇస్తారు. మనదేశంలో ఉత్పత్తి అయిన ప్లాస్టిక్‌లో స్వల్ప భాగమే పునర్వినియోగానికి వచ్చి దాదాపు 85శాతం వ్యర్థాలుగా పర్యావరణంలోకి చేరుకుంటున్నది. అన్ని పరిశ్రమలు 2030 నాటికి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను కాలుష్య రహితంగా, విషపదార్థలు విడుదల చేయకుండా రీసైకిల్ చేయాలి. కార్పొరేట్‌ల సామాజిక బాధ్యత అంటే అదే కదా! ఇన్ని అనర్థాలకూ మూలం మనం ఎంచుకున్న అభివృద్ధి నమూనాలోనే ఉంది. సమాజ క్షేమం, భూగోళం ఉనికి కంటే అభివృద్ధి ముఖ్యం కాదు. పర్యావరణ పరిరక్షణ రాజకీయ పార్టీల ఎజెండాలోకి వచ్చేలా పర్యావరణ ఉద్యమాలతో ఒత్తిడి తేవాల్సి ఉంది.



ప్రొ॥ కట్టా సత్యప్రసాద్

మళ్లీ బ్యాంకుల ప్రయివేటీకరణ పల్లవి అందుకున్న నిర్మలమ్మ!

నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మాట్లాడుతూ బ్యాంకుల ప్రయివేటీకరణ షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దేశ విశాల ప్రయోజనాలను పట్టించుకోకుండా ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించే చర్యలు తీసుకుంటుండడం సమర్థనీయం కాదు!! ఆర్థికమంత్రి ప్రకటన బట్టి ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రయివేటుపరం చేయడం ప్రభుత్వ ప్రాధమ్యంగా మారిందని అర్థం అవుతోంది. 1969కి ముందు అనేక సందర్భాలలో పార్లమెంటులో వామపక్ష పార్లమెంట్ సభ్యులు బ్యాంకులను జాతీయం చేయాలన్న డిమాండును లేవనెత్తుతూ వచ్చారు. దేశంలో ఆదాయాల పంపిణీ ఏ తీరుగా ఉందో అధ్యయనం చేసిన పి.సి.మహల్‌నోబిస్ కమిటీ 1960 నాటికి దేశంలోని పదిశాతం మంది సంపదలో 40శాతం వాటా పొందు తున్నారని తేల్చింది. దేశంలో గుత్తసంస్థల తీరును అధ్యయనం చేసిన మోనోపలీస్ ఎంక్వైరీ కమిషన్ 1964 నాటికి దేశంలోని పరిశ్రమలలో 85శాతం కొద్దిపాటి గుత్తసంస్థల చేతుల్లో ఉన్నాయని తెలిపింది. 1947-1951 మధ్య 205ప్రయివేటు బ్యాంకులు బోర్డులు తిప్పేశాయి. 1951లో 567 ప్రయివేటు బ్యాంకులు ఉంటే 1969 నాటికి అవి కాస్తా 91 అయ్యాయి. ప్రయివేటు బ్యాంకులెంత దివాలా తీశాయో దీనినిబట్టి స్పష్టం అవుతున్నది.



పి. సతీష్
9441797900


> ప్రధాన మంత్రి పేరు మీద ఉన్న జీవన జ్యోతి బీమా యోజన, జనశ్రీ బీమా యోజన పథకాలలో ఎల్ఐసి, ప్రభుత్వ రంగ సాధారణ బీమా సంస్థల భాగస్వామ్యం 96శాతం ఉంటే, ప్రయివేటు బీమా సంస్థల భాగస్వామ్యం కేవలం 4శాతం మాత్రమే. జన్‌ధన్ యోజన పథకంలో ప్రభుత్వరంగ బ్యాంకుల వాటా 97శాతం ఉంటే, ప్రయివేటు బ్యాంకుల వాటా కేవలం 3శాతం. ఇవి ప్రభుత్వ గణాంకాలు!! నష్టాలు వచ్చే సామాజిక పథకాల్లో ప్రయివేటు బ్యాంకులు, బీమా సంస్థల పాత్ర నామమాత్రంగా ఉంది!! అయినా, ప్రభుత్వరంగ బ్యాంకు, బీమా కంపెనీల ప్రయివేటీకరణకు ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగడం తీవ్ర అభ్యంతరకరం.

1969లో బ్యాంకుల జాతీయకరణపై పార్లమెంట్‌లో జరిగిన చర్చలో ఆనాడు యువ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న అటల్ బిహారీ వాజ్‌పేయి పాల్గొని బ్యాంకుల జాతీయకరణను వ్యతిరేకిస్తూ నాలుగు అంశాలు పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయకరణ ఒక వికృతమైన చర్య అని, అవసరం లేనిదనీ అకారణమైనదనీ, అనుచితమని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థల పట్ల బీజేపీ వైఖరికి నిలువెత్తు తార్కాణం. అయితే, ఆనాడు కాంగ్రెస్, వామపక్ష పార్టీలు బ్యాంకు జాతీయకరణకు పట్టుపట్టడం వల్లనే అది సాకారం అయ్యింది. బ్యాంకుల జాతీయకరణ (1969, 1980) జరిగిన నాటి నుండి బ్యాంకింగ్ రంగం గణనీయంగా పురోగతి సాధించింది. 1969లో మన దేశంలో మొత్తం ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్ల మొత్తం రూ.5000 కోట్లు కాగా, 2021 నాటికి అవి రూ.157 లక్షల కోట్లకు పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాల్లో సైతం పెద్ద ఎత్తున బ్యాంక్ శాఖలు ప్రారంభించిన ఘనత ప్రభుత్వ రంగ బ్యాంకులదే. 1969లో మొత్తం బ్యాంక్ శాఖల సంఖ్య 8000 కాగా, 2021 నాటికి ఆ సంఖ్య 1,18,000కు పెరిగింది. ఆర్థిక వ్యవస్థలో కీలకరంగాలైన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాలు విశేష ప్రయోజనం పొందడంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలకపాత్ర పోషించాయి.

దేశంలో బ్యాంకింగ్ రంగ చిత్రం 1991 నుండి పెనుమార్పులకు లోనయింది. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వాలు నయా ఉదారవాద విధానాలను అమలు చేయడం ప్రారంభించాయి. ఎవరికైనా రూ.ఒక కోటికి మించి రుణం ఇవ్వాలంటే రిజర్వుబ్యాంకు నుండి ముందస్తు అనుమతి ఉండాలన్న నిబంధనను తొలగించారు. వ్యవసాయం, సంబంధిత రంగాలకు, బలహీన వర్గాలకు రుణాలు ఇవ్వడం ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలన్న విధానాన్ని ఆచరణలో అమలు చేయకుండా నీరుగార్చారు. గుత్తపెట్టుబడుల నిరోధ చట్టం (ఎంఆర్‌టిపి యాక్టు)ను రద్దుచేశారు. క్రమేపీ బ్యాంకింగ్ రంగంలో విదేశీ పెట్టుబడులను 74 శాతానికి పెంచారు. అనేక ప్రభుత్వ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాలను దాదాపు 40శాతం పైగా అమ్మివేశారు. దీంతో బ్యాంకుల ప్రయివేటీకరణకు మార్గం సుగమం అయ్యింది. 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలోనూ వందల సంఖ్యలో ప్రయివేటు బ్యాంకులు దివాలా తీశాయి. 180ఏండ్ల చరిత్ర కలిగిన లెహమాన్ బ్రదర్స్, జేపీ మోర్గాన్ ఛేజ్, గోల్డ్ మ్యాన్ శాక్స్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మోర్గాన్ స్టాన్లీ, మెరిన్ లించ్, లాయిడ్స్, బ్యాంక్ ఆఫ్ స్కాట్లాండ్ వంటి అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజాలు సైతం కేవలం మొండి బకాయిల కారణంగా కుప్పకూలాయి. ఇవన్నీ ప్రభుత్వ ఉద్దీపన ప్యాకేజీ ద్వారా, ప్రజల సొమ్మును వాటిలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మాత్రమే నిలదొక్కుకున్నాయి.

బడాబాబులకు రుణాలు మాఫీ

2008 ఆర్థిక సంక్షోభం నుంచి మన దేశం నిలదొక్కుకొని గట్టెక్కడానికి ప్రభుత్వరంగ బ్యాంకులే ముఖ్య కారణమని ప్రపంచ దేశాలు కొనియాడాయి. మరి మన దేశంలో ప్రయివేటీకరణ తర్వాత మన బ్యాంకులు దివాలా తీస్తే వాటికి జవాబుదారు ఎవరు? ప్రజల సొమ్ముకు ఎవరు బాధ్యత వహిస్తారు? ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణ దేశాభివృద్ధిని వెనుక బాట పట్టించడమే గాక, ప్రజల కష్టార్జితాన్ని, విలువైన పొదుపును ప్రయివేటు వారికి, కార్పొరేట్లకు అప్పగించడం అవుతుంది. ప్రయివేటీకరణ సమర్థకులు ప్రభుత్వాల ప్రయివేటీకరణ విధానాలను సమర్థించేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకులపై లేనిపోని అభాండాలను మోపుతున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు నష్టాల్లో ఉన్నాయన్న వాదనలు ఈ కోవలోనివే. గత మూడేండ్లుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.2లక్షల కోట్ల నిర్వహణ లాభాలు ఆర్జిస్తున్నాయి. గత పదిహేనేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు ఆర్జించిన మొత్తం నిర్వహణ లాభాలు రూ.20,43,278 కోట్లు. ప్రభుత్వ పెద్దల అనుయాయులు బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు భారీగా ఎగ్గొట్టడం వల్ల మాత్రమే, ప్రభుత్వ రంగ బ్యాంకులకు నష్టాలు వస్తున్నాయి. గత ఆరేండ్లలో ప్రభుత్వ బ్యాంకుల 11లక్షల కోట్ల రూపాయల పారు బకాయిలను మాఫీ చేశారు. ప్రభుత్వ బ్యాంకుల పారు బకాయిల్లో 73శాతం హెయిర్ కట్ చేస్తున్నారు. 'హెయిర్ కట్' పేరుతో భారీ బకాయిలు పడిన సంస్థలను అతితక్కువ మొత్తం చెల్లించి బడా గుత్తసంస్థలు చేజిక్కించుకోగలుగుతున్నాయి. ఇది ఉద్దేశ్య పూర్వకంగా బ్యాంక్ రుణాలు ఎగ్గొడుతున్న బడా బాబులపై ప్రభుత్వాల కున్న జాలి, దయ!! రైల్వేల తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది ప్రభుత్వ బ్యాంకింగ్ రంగం. దేశంలో పెద్దఎత్తున వ్యవసాయ రంగానికి రుణాలిచ్చి వెన్నుదన్నుగా నిలుస్తున్నది ప్రభుత్వ బ్యాంకులే. చదువుకున్న, వెనుకబడిన, షెడ్యూల్డ్ కులాల వ్యక్తులకు రిజర్వేషన్ల ద్వారా ఉపాధి, ఆర్థిక సాయం కల్పిస్తున్నది ప్రభుత్వ బ్యాంకింగ్ రంగమే. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పేరుతో 50కోట్లపై చిలుకు 'జన్‌ధన్' ఖాతాలను తెరిచింది ప్రభుత్వ బ్యాంకులే.



కేంద్ర ప్రభుత్వం నిర్వహించమన్న సామాజిక పథకాలను కేవలం ప్రభుత్వ రంగమే నిర్వహిస్తోంది.

ప్రధాన మంత్రి పేరు మీద ఉన్న జీవన జ్యోతి బీమా యోజన, జనశ్రీ బీమా యోజన పథకాలలో ఎల్ఐసి, ప్రభుత్వ రంగ సాధారణ బీమా సంస్థల భాగస్వామ్యం 96శాతం ఉంటే, ప్రయివేటు బీమా సంస్థల భాగస్వామ్యం కేవలం 4శాతం మాత్రమే. జన్‌ధన్ యోజన పథకంలో ప్రభుత్వరంగ బ్యాంకుల వాటా 97శాతం ఉంటే, ప్రయివేటు బ్యాంకుల వాటా కేవలం 3శాతం. ఇవి ప్రభుత్వ గణాంకాలు!! నష్టాలు వచ్చే సామాజిక పథకాల్లో ప్రయివేటు బ్యాంకులు, బీమా సంస్థల పాత్ర నామమాత్రంగా ఉంది!! అయినా, ప్రభుత్వరంగ బ్యాంకు, బీమా కంపెనీల ప్రయివేటీకరణకు ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగడం తీవ్ర అభ్యంతరకరం.

ఉపాధి కల్పనపై ప్రయివేటీకరణ ప్రభావం

బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల నియామకాలు దాదాపు దశాబ్ద కాలంపాటు నిలిపివేయడమేగాక, లక్షలాది మందిని స్వచ్ఛంద పదవీ విరమణ పేరుతో సాగనంపారు. బ్యాంకింగ్‌లో ప్రభుత్వ వాటాలు అమ్మడం మొదలైన తరువాత నుండి ఇప్పటి దాకా దాదాపు 40శాతం పైగా వాటాలను ప్రభుత్వ బ్యాంకుల నుండి ఉపసంహరించడం జరిగింది. ఇప్పటికే 2 సార్లు పైగా స్వచ్ఛంద పదవీ విరమణను బ్యాంకింగ్ రంగంలో ఇవ్వడం జరిగింది. బ్యాంకింగ్ రంగంలో లక్షల్లో ఉద్యోగులు సమీప భవిష్యత్తులో రిటైర్ అవుతుంటే, కేవలం వేల సంఖ్యలో ఖాళీలు నింపుతామని ప్రకటిస్తున్నారు. ఇది యువత అవకాశాలకు గండి కొట్టడమే. రిజర్వ్ బ్యాంకు గణాంకాల ప్రకారం గతంలో 58శాతం గ్రామీణ రూరల్ శాఖలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే, 2021 నాటికి వాటి సంఖ్య 29శాతానికి పడిపోయింది. 2020 ఏప్రిల్ నుంచి ఇప్పటిదాకా అమలు జరిగిన బ్యాంక్ విలీనాల కారణంగా 28 ప్రభుత్వరంగ బ్యాంకుల సంఖ్య నేడు 12కు చేరుకుంది. భవిష్యత్‌లో ఇది 4 లేక 5కు పరిమితం చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఇప్పటికే బ్యాంక్ విలీనాల మూలంగా వందలాది శాఖలు తగ్గించబడ్డాయి. దీని ప్రభావం భవిష్యత్ నియామకాలపై పడింది.

ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గినప్పటికీ, ప్రభుత్వరంగ బ్యాంక్ ఉద్యోగులు పెద్ద ఎత్తున కస్టమర్లకు సేవలు అందిస్తున్నారు. స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగి సగటున 1680మందికి సేవలు అందిస్తుంటే, అదే ప్రయివేటు రంగంలో అగ్రగామి బ్యాంక్ అయిన హెచ్‌డిఎఫ్‌సిలో ఉద్యోగి కేవలం 467 కస్టమర్లకు సేవలు అందిస్తున్నాడు. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇంకా విశేష సేవలు అందించాలంటే, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాఖలు తెరవాలి. ఉద్యోగుల సంఖ్య పెరగాలి. ప్రస్తుతం అమలు జరుగుతున్న ప్రయివేటీకరణ విధానాల వలన ఇది సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ఏ కార్పొరేట్ల వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకులలో భారీగా పారు బకాయిలు పెరుగుతున్నాయో, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటీకరించాలని చూడటం, వారికి బ్యాంకులను అప్పగించాలని చర్యలు తీసుకోవడం బాధాకరం ప్రభుత్వ రంగ బ్యాంకులకు సరిపడినంత మూలధనాన్ని పెంచాలని, ఉద్దేశ్యపూర్వకంగా బ్యాంకు అప్పులు ఎగ్గొడుతున్న వారి ముక్కు పిండి బాకీలు వసూలు చేసేలా కఠిన చట్టాలు రూపొందించాలని, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణ విడనాడాలని కార్మిక వర్గం, దేశభక్తి కలిగిన ప్రజలు ఉవ్వెత్తున పోరాటాలు నిర్వహించాల్సి ఉంది.

> ప్రస్తుతం అమలు జరుగుతున్న ప్రయివేటీకరణ విధానాల వలన ఇది సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ఏ కార్పొరేట్ల వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకులలో భారీగా పారు బకాయిలు పెరుగుతున్నాయో, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటీకరించాలని చూడటం, వారికి బ్యాంకులను అప్పగించాలని చర్యలు తీసుకోవడం బాధాకరం ప్రభుత్వ రంగ బ్యాంకులకు సరిపడినంత మూలధనాన్ని పెంచాలని, ఉద్దేశ్యపూర్వకంగా బ్యాంకు అప్పులు ఎగ్గొడుతున్న వారి ముక్కు పిండి బాకీలు వసూలు చేసేలా కఠిన చట్టాలు రూపొందించాలని, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణ విడనాడాలని కార్మిక వర్గం, దేశభక్తి కలిగిన ప్రజలు ఉవ్వెత్తున పోరాటాలు నిర్వహించాల్సి ఉంది.

ఆరోగ్య సర్వేలో వికలాంగులకు స్థానం లేదా?

'మన దేశంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) ఆరవ రౌండ్‌సర్వే ఈనెలలో ప్రారంభమవుతుంది. వచ్చే సంవత్సరంలోపు సర్వే పూర్తి చేసి రిపోర్ట్ వెల్లడి చేస్తాం. ఆరోగ్యం, జనాభా, లింగ సమానత్వంలో పురోగతిని సర్వే ద్వారా అంచనా వేస్తాం. సర్వే నిర్వహణ కోసం అవసరమైన చర్యలు, ప్రశ్నలు గతంలో జరిగిన సర్వేల మాదిరిగానే ఉంటాయి' ఆరోగ్య పరిశోధన విభాగం కార్యదర్శి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహ్లా ప్రకటన ఇది. అయితే గతంలో ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ సర్వేలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి ఉన్నటువంటి అవకాశాన్ని ఈసారి రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సాంకేతిక పరమైన కారణాలను సాకుగా చూపుతోంది. వికలాంగులు అంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి లెక్కేలేదు. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' అంటూ దేశమంతా మోడీ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటూనే "సబ్ కా సాత్ వికలాంగులు కాదంటూ" తమ వైఖరిని స్పష్టం చేసింది.

దేశంలో మొదటి సారిగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 1992-93, రెండవ సర్వే 1998-99, మూడవ సర్వే 2005-06, నాల్గవ సర్వే 2014-15, ఐదవ సర్వే 2018-19లో జరిగింది. ఆరవ రౌండ్ సర్వే ఈ సంవత్సరం ప్రారంభమై 2024లో ముగుస్తుంది. సర్వే కోసం ఖరారు చేసిన ప్రశ్నాపత్రంలో వైకల్యానికి సంబంధించిన ప్రశ్న ఒక్కటీ లేదు. "వైకల్యం అనేది వైద్యుల ధృవీకరణ ఆధారంగా నిర్ణయించబడుతుంది. మా సర్వేయర్లు వైద్యులు కాదు. వారు మెడికల్ సర్టిఫికెట్లను తనిఖీ చేయలేరని ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ అధికారులు పేర్కొనడం దురదష్టకరం. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ సర్వే పత్రం నుంచి వికలాంగులకు సంబంధించిన ప్రశ్నను తొలగించమని కోరిందని, అందుకే ప్రశ్నను తొలగించామని అధికారులు చెప్పడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలి. కానీ ఎలాంటి శిక్షణ లేనటువంటి వారితో సర్వే జరిపించి వికలాంగులను సర్వే నుంచి మినహాయించే హక్కు ఎవరికీ లేదు. పైస్థాయిలో ఉన్న వ్యక్తులు తమకు అప్పగించిన ఉద్యోగ బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు పరచడానికి కృషి చేయాలి. అలా కాకుండా నేడు సమాజంలో వైకల్యంపై సమగ్రమైన అవగాహన లేనటువంటి అధికారులు ఉండడం వలన ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయం వలన వికలాంగులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. భారతదేశంలో వికలాం గులను అన్ని రంగాల్లో భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వాలు ఒకవైపు చట్టాలు చేస్తుంటే మరోవైపు వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి సాంకేతికపరమైన కారణాలు చూపించి నిరాకరించడం ఎంతవరకు సమంజసం?



ఎం. అడివయ్య



సెన్సస్, నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (ఎన్ఎస్ఎస్ఓ), ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ డేటా ఆధారంగా వికలాంగుల కచ్చితమైన సమాచారం ప్రకటించకుండా... సర్వే నిర్వహిస్తున్న సంస్థలు వారికి అనుకూలంగా ఉన్న అంశాల ఆధారంగా సర్వే నిర్వహించి వివరాలు నమోదు చేయడం వలన వికలాంగుల కచ్చితమైన సమాచారం రావడం లేదు. వివిధ కారణాల వల్ల 2021 జనాభా గణన ఆలస్యమైన నేపథ్యంలో, ఇప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2011 జనాభా లెక్కల్లో ప్రకటించిన (ఏడురకాల వైకల్యాలు) సమాచారంపైనే ఆధారపడుతున్నారు. కానీ 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాల ఆధారంగా వాస్తవమైన గణాంకాలు ఇప్పటివరకు ప్రకటించలేదు. వికలాంగుల జనాభా లెక్కల విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జనాభా లెక్కల ప్రకారం 2011 వికలాంగుల జనాభా 2.21శాతంగా గుర్తించబడింది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 దీనిని 1శాతంగా పేర్కొంది. అంటే జనాభా లెక్కలకు ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ సర్వే వివరాలకు మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో చేసిన సర్వేలో జరిగిన పొరపాట్లు ప్రస్తుతం చేస్తున్న సర్వేలో జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్‌పిఆర్‌డితో పాటు అనేక వికలాంగుల సంఘాల ప్రతినిధి బృందం... నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్‌లోని అధికారులను, నోడల్ డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజెబిలిటీస్ (డిఇపిడబ్ల్యుడి) అధికారులను కలిసి... ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ సర్వేలో వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది.

కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో, ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ సర్వేలో వికలాంగులను మినహాయించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వికలాంగుల హక్కులపై ఐక్యరాజ్య సమితి కన్వెన్షన్ (యుఎన్‌సిఆర్‌పిడి) చేసిన తీర్మానాల గురించి మాట్లాడటం లేదు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం (ఆర్‌పిడబ్ల్యుడి) చట్టం, యూనిక్ డిస్ఎబిలిటీ ఐడి (యుడిఐడి) ప్రాజెక్ట్ ద్వారా కచ్చితమైన సమాచారం రావడానికి అవకాశం ఉంది. యుడిఐడి వెబ్‌సైట్ ప్రకారం, ఈ ప్రాజెక్ట్ పిడబ్ల్యుడి కోసం జాతీయ డేటాబేస్‌ను రూపొందించడం, వైకల్యం ఉన్న ప్రతి వికలాంగునికి ఒక ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డును జారీ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పారదర్శకంగా వికలాంగులకు ప్రభుత్వ ప్రయోజనాలను సులభంగా అందించడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా వికలాంగులు అందరూ ఒక్కటే అనే భావన కలుగుతుంది. ప్రాజెక్ట్ అమలుపై కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ లేదు. సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖ 2021-22 వార్షిక నివేదిక ప్రకారం, 2022 జనవరి 1 నాటికి దాదాపు 1,74,25,905 మంది వికలాంగులు వైకల్య ధృవీకరణ పత్రాలు కలిగి ఉంటే 6.80లక్షల యుడిఐడి కార్డులు పంపిణీ చేశారు. 2011 జనాభా లెక్కల ద్వారా గుర్తింపు పొందిన వికలాంగుల సంఖ్య 2.68కోట్లుగా అంచనా. ఇప్పటి వరకు వారికి ధృవపత్రాలుగానీ కార్డులుగానీ పంపిణీ చేయలేదు.

దేశ పౌరులుగా వికలాంగులకు ఉన్నటువంటి అన్ని హక్కులు, అర్హతలను కోల్పోయే ప్రమాదం నేడు ఏర్పడుతున్నది. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా వికలాంగుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని, 2016 ఆర్‌పిడబ్ల్యుడి చట్టాన్ని తామే తెచ్చామని గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ 2013 డిసెంబర్‌లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం బిల్లులో వికలాంగులకు ఉపయోగపడే అనేక అంశాలను పొందుపరిస్తే... ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం వాటిని తొలగించి 2016లో చట్టం ఆమోదించింది. 2008లో ఐక్యరాజ్య సమితి వికలాంగుల హక్కుల ఒప్పందంపై (యుఎన్‌సిఆర్‌పిడి) భారత్ సంతకం పెట్టింది. యుఎన్‌సిఆర్‌పిడి స్ఫూర్తికి విరుద్ధంగా చర్యలు చేపడుతోంది. ఆ చట్టం ఉపోద్ఘాతంలో చెప్పినట్లుగా వికలాంగుల పట్ల వివక్ష పాటించకుండా చట్టాలను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. ఇతర చట్టాలు మార్చినట్లే వికలాంగుల చట్టాలనూ మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే దానికి వ్యతిరేకంగా ఎన్‌పిఆర్‌డి దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించింది. వికలాంగుల కోసం ఉన్నటువంటి 9 జాతీయ సంస్థలను విలీనం చేయాలని నిర్ణయిస్తే దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం జరిగింది. నేషనల్ ట్రస్ట్ ఛైర్మన్‌ను 2014 నుండి నియమించడం లేదు. రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, వికలాంగుల ప్రధాన కమిషనర్ కార్యాలయాలు కూడా నేటికీ కమిషనర్ లేకుండా ఖాళీగా ఉన్నాయి. ఈ మూడు ముఖ్యమైన సంస్థల స్వతంత్రతను దెబ్బతీసే విధంగా కమిషనర్లు, ఛైర్మన్‌ను నియమించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వం మరొకటి లేదు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వికలాంగుల వివరాలు నమోదు చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది. వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది.

పెండ్లి తర్వాత ప్రేమ..?

ప్రేమంటే ఒకరిని ఒకరు గౌరవించుకోవడం. ఒకరి అభిప్రాయాలను ఒకరు పంచుకోవడం. ప్రేమించే వ్యక్తి కోసం ఎన్నో త్యాగాలు చేస్తాం. అలాంటి ప్రేమ తరగని నిధిలా ఉండాలి. కాలంతో పాటు కరిగి పోకూడదు. ఇక ప్రేమించి పెండ్లి చేసుకున్న వారి మధ్య ఆ ప్రేమ మరింత రెట్టింపు కావాలి. బాధ్యతలు పెరిగినా ప్రేమ తగ్గకుండా చూసుకోవాలి. అప్పుడే ఆ బాధ్యతలు ఎంతో హాయిగా ఉంటాయి. లేదంటే ఇబ్బందులు వస్తాయి. అలాంటి సమస్యతోనే రాధిక ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది.

రాధిక ఇంటర్‌లో వున్నప్పుడు రాఘవను ప్రేమించింది. రాధిక వాళ్ళ బంధువుల ఇంటి దగ్గర రాఘవ ఉండేవాడు. ఒక ఫంక్షన్‌లో ఇద్దరికీ పరిచయం. ఆ పరిచయమే తర్వాత ప్రేమగా మారింది. అప్పట్లో రాధిక అడక్కపోయినా తనకు ఏం కావాలో తెలుసుకొని మరీ చేసేవాడు. ఇలా ఐదేండ్లు గడిచాయి. రాధిక బంధువులకు వాళ్ళ ప్రేమ గురించి తెలిసింది. 'ఆ అబ్బాయికి తాగే అలవాటు ఉంది. ఎలాంటి ఉద్యోగం లేదు. వాళ్ళ కుటుంబం కూడా అంత మంచిది కాదు, గొడవలు చేస్తుంటారు, అతన్ని పెండ్లి చేసుకుంటే కష్టాలు తప్పవు' అని చెప్పారు. అప్పటి నుండి రాధిక అతనితో మాట్లాడటం మానేసింది. రాఘవ మాత్రం రోజూ ఆమె కాలేజీ చుట్టూ తిరిగేవాడు. 'ఎందుకు నాతో మాట్లాడటం మానేశావు. నీతో మాట్లాడకుండా, నిన్ను చూడకుండా నేను ఉండలేను. నువ్వు ఏం చేయమంటే అది చేస్తాను. నాతో మాట్లాడు' అని బతిమాలాడు.

'నీకు తాగే అలవాటు ఉంది. ఎప్పుడూ గొడవలు చేస్తావంట! అవి మానేసి నా దగ్గరకు రా. అప్పుడు నీతో మాట్లాడతా' అంది రాధిక. 'నాది నిజమైన ప్రేమని నిరూపించుకుంటాను. అప్పుడే నీకు నా ముఖం చూపిస్తాను. తాగడం మానేస్తాను' అంటూ వెళ్ళిపోయాడు. అలా ఆమెకు రెండేండ్లు దూరంగా ఉన్నాడు. రాఘవ అన్నట్లుగానే తాగడం పూర్తిగా మానేశాడు. 'గొడవలకు దూరంగా ఉంటున్నాడు. స్నేహితులతో తిరగడం లేదు. ఎలాంటి గొడవలు లేవు. మంచిగా ఉద్యోగం చేస్తున్నాడు. చాలా మారిపోయాడు' అంటూ రాధిక బంధువులే ఆమెకు చెప్పారు.

రాఘవలో వచ్చిన మార్పుతో వారి ప్రేమ మళ్ళీ మొదలైంది. ఇద్దరూ తమ ప్రేమ గురించి పెద్దవాళ్ళకు చెప్పారు. వాళ్ళు ఒప్పుకోలేదు. స్నేహితుల సహాయంతో గుళ్ళో పెండ్లి చేసుకున్నారు. కూతురు ఇష్టం లేని పెండ్లి చేసుకుందని కుటుంబ సభ్యులు రాధికతో మాట్లాడటం మానేశారు. రాఘవ తల్లిదండ్రులు మాత్రం ఆరు నెలల తర్వాత మాట్లాడటం మొదలుపెట్టారు. రాఘవ లేనప్పుడు వాళ్ళ అత్త 'పెండ్లయి ఇన్ని రోజులైనా ఇంకా పిల్లలు లేరు, నీకింక పిల్లలు కారు' అంటూ రాధికను ఏదో ఒకటి అంటుండేది. 'వంట బాగోలేదు, బట్టలు ఉతకడం రాదు' అంటూ ఇలా ప్రతి విషయంలో ఏదో ఒకటి అంటూనే ఉండేది. ఏడాది తర్వాత రాధిక గర్భవతి అని తెలిసింది. రాఘవ తల్లి 'పిల్లలు పుడితే ఎవరు చూస్తారు, మీ అమ్మ వాళ్ళు నీతో మాట్లాడటం లేదు. వచ్చి మాతో ఉండండి' అన్నది. కానీ రాఘవకి అక్కడికి వెళ్ళడం ఇష్టంలేదు. 'మా ఇంట్లో అందరూ తాగేవాళ్ళే. నేను అక్కడికి వెళితే పాత స్నేహితులు కలుస్తారు. బలవంతంగానైనా తాగిస్తారు' అన్నాడు.

కానీ రాధిక 'మనకు పిల్లలు పుడతారు. వాళ్ళను చూసుకోవడానికి ఎవరో ఒకరు ఉండాలి. మీ అమ్మ మనకు సాయంగా ఉంటుంది. తనే రమ్మని అడుగుతుంది. మనం పోకపోతే బాధపడుతుంది. తల్లీ కొడుకులను విడదీసిన పాపం నాకెందుకు' అంటూ ఎలాగో రాఘవను ఒప్పించింది. రాధికకు బాబు పుట్టాడు. తర్వాత రాధిక తల్లిదండ్రులు కూడా ఆమెకు దగ్గరయ్యారు. అంతా బాగుంది అనుకుంటున్న సమయంలో రాఘవ మళ్ళీ తాగడం మొదలుపెట్టాడు. రాధిక వారిస్తే తాగేవాడు కాదు. కానీ ఆ మధ్య వాళ్ళ అమ్మ చనిపోయింది. అప్పటి నుండి తాగడం ఎక్కువైంది. 'ఎందుకు ఇలా తాగుతున్నావు' అంటే 'అమ్మ చనిపోయిన బాధ, తమ్ముడి పెండ్లి' అంటూ ఏదో వంకతో తాగుతూనే ఉండేవాడు.

కొన్నాండ్లకు పాప పుట్టింది. రాఘవ స్నేహితులతో తిరగడం ఎక్కువైంది. అర్ధరాత్రి వరకు బయటే వుండేవాడు. ఎందుకు ఇలా చేస్తున్నావు అంటే రాధికను కొట్టేవాడు. రెండు మూడు సార్లు అర్ధరాత్రి ఇంట్లో నుండి బయటకు నెట్టేశాడు. మీ ఇంటికి వెళ్ళిపో అనేవాడు. రాధిక గుమ్మం బయటనే కూర్చునేది. మత్తు దిగిన తర్వాత సారీ చెప్పేవాడు. ఇంట్లో వాళ్ళను కాదనుకుని చేసుకుంది. దాంతో తన బాధలు తల్లిదండ్రులకు చెప్పుకోలేకపోయింది. ఎలాగైనా భర్తను మార్చుకోవాలనుకుంది. కానీ లాభం లేదు. రాధిక ఏదైనా అంటే 'నీకు ఇష్టం లేకపోతే నన్ను వదిలేసి వెళ్ళిపో, నీకు దిక్కున్న చోట చెప్పుకో. నాకు నచ్చినట్లుగానే నేను ఉంటాను' అనేవాడు. అప్పటికి వాళ్ళ పెండ్లి జరిగి 18ఏండ్లు. రాఘవ, రాధికతో మాట్లాడటం మానేశాడు. ఆమె ఏమైనా చెప్పినా వినిపించుకోడు. ప్రతి దానికి చికాకు పడతాడు. లేదా గట్టిగా అరుస్తాడు. 'పిల్లల ముందు అలా చేస్తే వాళ్ళు ఏం నేర్చుకుంటారు' అని రాధిక ఏం మాట్లాడకుండా ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లోనే తెలిసిన వారి ద్వారా ఐద్వా లీగల్‌సెల్‌కి వచ్చి...



'నా జీవితం ఎందుకు ఇలా తయారైంది. నేనూ మనిషినే కదా! నాకూ కోరికలు ఉంటాయి కదా! వాటిని మాత్రం పట్టించుకోడు. నాకు చనిపోవాలనిపిస్తుంది. కానీ నేను చనిపోతే నా ఇద్దరు పిల్లలను ఎవరు చూస్తారు' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. తన సమస్యకు ఓ పరిష్కారం చెప్పమంటూ లీగల్‌సెల్ సభ్యులను వేడుకుంది. 'గతంలో నాతో గంటలు గంటలు మాట్లాడేవాడు, నిన్ను చూడ కుండా ఉండలేను అన్నాడు. ఇప్పుడు నావైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు. పెండ్లి తర్వాత ప్రేమ తగ్గి పోతుందా? పెండ్లి తర్వాత ప్రేమ పెరగాలి. కానీ ఇదేంటీ నా జీవితంలో ఇలా జరుగుతుంది. నాకేం అర్థం కావడం లేదు. ఇంట్లో ఉంటే ఇలాంటి ఆలోచనలతో పిచ్చెక్కు తుంది. అందుకే ఈ మధ్య ఉద్యోగానికి వెళు తున్నాను. రాఘవ నాతో కనీసం రెండు నిమిషాలు మాట్లాడినా చాలు అనిపిస్తుంది. ఆయనకు ఈ విషయం అర్థం కావడం లేదు' అంటూ బాధపడింది.

లీగల్‌సెల్ సభ్యులు రాఘవని పిలించి మాట్లాడితే 'రాధిక అంటే నాకు చాలా ఇష్టం, ప్రేమ. ఆమె లేకుండా నేను ఒక్క క్షణం ఉండలేను. అయినా నేను ఆమెకు ముందే చెప్పాను. మా వాళ్ళతో కలిసి ఉంటే తాగుడు అలవాటు అవుతుందని. నా మాట వినిపించుకోకుండా అందరితో కలిసి ఉంటే బాగుం టుందంటూ తీసుకువచ్చింది. నా స్నేహి తులు, బంధువులు నేను తాగను అంటే ఎగతాళి చేసే వారు. అందుకే మళ్ళీ తాగడం మొదలుపెట్టా' అన్నాడు.

దానికి సభ్యులు 'నువ్వేమి చిన్న పిల్లాడివి కాదు. ఎవరో ఏదో అంటున్నారని తాగుతూ నీ భార్యా, పిల్లల్ని ఇబ్బంది పెడతావా? పైగా రాధికను కొడుతున్నావు. మాట్లాడడం మానేశావు. నిన్ను నమ్మి నీతో వచ్చింది. అలాంటి రాధికకు అన్యాయం చేస్తావా? బంధులు ఎగతాళి చేస్తే కొన్ని రోజులు చేస్తారు. తర్వాత వాళ్ళే మానేస్తారు. ఇప్పుడు చూడు నీ జీవితం ఎలాంటి స్థితికి వచ్చిందో. రాధిక నీకోసం ఎంతగా బాధపడుతుందో అర్థం చేసుకో. మీరు ప్రేమించిన రోజులు ఒకసారి గుర్తు చేసుకో. ఆమెతో కలిసి ఉండటానికి ఎంతగా ప్రయత్నించావు. నీ అలవాట్లు మానుకున్నావు. నీ ప్రేమ కోసం మళ్ళీ ఇప్పుడు అలా చేయలేవా? కావాలంటే ఇప్పుడు మళ్ళీ ఎక్కడైనా దూరంగా వెళ్ళి వుండండి. మీకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. నీ ఆరోగ్య పరిస్థితి కూడా అంతగా బాగున్నట్టు లేదు. నిన్ను భరించలేక రాధిక నిన్ను వదిలి వెళ్ళిపోతే ఏం చేస్తావు. ఒకసారి ఆలోచించి నిర్ణయం తీసుకో' అన్నారు.

లీగల్‌సెల్ వారు చెప్పింది విన్న అతను కాస్త ఆలోచనలో పడ్డాడు. 'మీరు చెప్పింది నిజమే. నా వల్ల రాధిక, పిల్లలు చాలా బాధపడుతున్నారు. మీరు చెప్పినట్టు ఇక తాగడం మానేస్తా. నా స్నేహితులకు, బంధువులకు దూరంగా ఇల్లు చూసుకుంటాం. ఇకపై రాధికకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటా' అని చెప్పి రాధికకు సారీ చెప్పి ఆమెను తీసుకుని ఇంటికి వెళ్ళాడు.

> రాఘవని పిలించి మాట్లాడితే 'రాధిక అంటే నాకు చాలా ఇష్టం, ప్రేమ. ఆమె లేకుండా నేను ఒక్క క్షణం ఉండలేను. అయినా నేను ఆమెకు ముందే చెప్పాను. మా వాళ్ళతో కలిసి ఉంటే తాగుడు అలవాటు అవుతుందని. నా మాట వినిపించుకోకుండా అందరితో కలిసి ఉంటే బాగుంటుందంటూ తీసుకువచ్చింది. నా స్నేహితులు, బంధువులు నేను తాగను అంటే ఎగతాళి చేసేవారు. అందుకే మళ్ళీ తాగడం మొదలుపెట్టా' అన్నాడు.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

– వరలక్ష్మి, 9948794051

జిడ్డు తొలగిపోవాలంటే...



ఏదైనా పని మీద కొంచెం సేపు బయటకు వెళ్ళి వచ్చినా.. ఎండల వేడికి చెమట పట్టేస్తుంది. ముఖమంతా జిడ్డుగా అయిపో తుంది. ఫలితంగా ముఖం కళ తప్పి నల్లగా టాన్ ఏర్పడుతుంది. సున్నితత్వాన్ని కోల్పోతుంది. చర్మం కూడా ఫ్రెష్‌నెస్‌ను కోల్పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో చర్మాన్ని ఫ్రెష్‌గా, సున్నితంగా, కాంతివంతంగా చేయాల నుకుంటే కొన్ని చిట్కాలు పాటిస్తే సరి..

- టీస్పూన్ కొబ్బరినూనెలో ఒక టీస్పూన్ బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి చేతివేళ్లతో సున్నితంగా మర్దనా చేయాలి. పది నిమిషాల తర్వాత ముఖాన్ని శుభ్రంగా కడిగివేయాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై ఉన్న జిడ్డు తొలగిపోతుంది.
- చర్మం సున్నితంగా ఉండాలంటే కొద్దిగా టమోటో గుజ్జులో నిమ్మరసం వేసి బాగా మిక్స్ చేసి ముఖానికి పట్టించి అరగంట తర్వాత శుభ్రం చేసుకుంటే వేడితాపాన్ని తగ్గించి చర్మాన్ని దృఢంగా ఉంచుతుంది.
- టమాటాను తీసుకొని బాగా గుజ్జులా తయారుచేసి అందులో కొద్దిగా ఓట్ మీల్, ఒక చెంచా పెరుగు కలిపి, ఈ మిశ్రమాన్ని ముఖానికి మెడకు అప్లై చేయాలి. అరగంట తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల సన్ టాన్ తొలగించి చర్మం మెరిసేలా చేస్తుంది.
- ఒక క్యారెట్‌ని తురుముకుని కొంచెం నీరు పోసి ఉడకపెట్టాలి. చల్లారిన తర్వాత కొంచెం పాలు కలిపి మిశ్రమంలా తయారుచేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి అరగంట తరువాత చల్లని నీటితో కడిగివేయాలి. ఇలా చేయడం వల్ల మీ ముఖం కాంతివంతంగా, మృదువుగా తయారవుతుంది.
- వెల్లుల్లిని చిదిమి, దాని నుండి రసాన్ని వేరు చేయండి. దీనిని శుభ్రమైన గిన్నెలోకి తీసుకుని అందులో తాజా కలబంద గుజ్జును జోడించి కలపండి మొటిమలు మీద రాసి 10 నుండి 15 నిమిషాల తర్వాత సాధారణ నీటితో శుభ్రపరచాలి. ఇలా చేయడం వల్ల మొటిమల సమస్య తగ్గుతుంది.

ఆరోగ్యానికి మొక్కల పెంపకం...

ఇంట్లో మొక్కలు పెంచుకోవడం చాలా మందికి ఇష్టం. అవి ఇంటికి సహజ సౌందర్యాన్ని తీసుకువస్తాయి. ఇంట్లో మొక్కలు పెంచు కోవడం ఆకర్షణ మాత్రమేకాదు, కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇండోర్ ప్లాంట్స్ వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం...



మానసిక ఆరోగ్యం : ఇండోర్ మొక్కల పెంచుకోవడం వల్ల ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. ప్రశాంతతను ఫీల్ అవుతారు. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందట.

ఒత్తిడి, ఆందోళన తగ్గుముఖం : మొక్కల్లో ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ తక్కువ స్థాయిలో ఉంటుంది. అందువల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. ఈ మధ్య చాలా ఆస్పత్రులు తమ డిజైన్‌లలో మార్పులు చేసి మరీ మొక్కల పెంపకంపై దృష్టి పెడుతున్నారు.

రోగనిరోధక శక్తిని పెరుగుదల : ఇంట్లో మొక్కలు ఉండడం వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంచుకోవచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మొక్కలు ఫైటో సైడ్లను విడుదల చేస్తాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడడానికి సహాయపడే సహజ రసాయనాలు. అందువల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశాలను తక్కువ.

హాయి నిద్ర : లావెండర్ సహా జాస్మిన్‌తో సహా కొన్ని మొక్కలు మంచి నిద్రకు సహాయపడతాయి. ఇంట్లో, ఇంటి ఆవరణలో వీలైనంత ఎక్కువగా మొక్కలను పెంచుకుంటే మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని బాగు చేసుకోవచ్చు.

లైంగిక వాంఛ తీర్చాలని

(మొదటిపేజీ తరువాయి)

మహిళా రెజ్లర్లను అనుచితంగా ముట్టుకున్నారని, వారి ఛాతీపై చేతులు వేశారని, ఛాతీ నుంచి వీపువైపు తన చేతితో తడిమారని, వారిని వెంటాడారని ఈ ఫిర్యాదుల్లో ఆరోపించారు. ఈ ఫిర్యాదులు ఏప్రిల్ 21న నమోదయ్యాయనీ, రెండు ఎఫ్‌ఐఆర్‌లు ఏప్రిల్ 28న నమోదయ్యాయని పోలీసులు చెప్పారు. ఈ ఆరోపణలు రుజువైతే దోషికి సుమారు మూడేండ్ల వరకూ జైలు శిక్ష విధించవచ్చు.

ఆరుగురు ఒలింపియన్ల ఆరోపణల ఆధారంగా మొదటి ఎఫ్‌ఐఆర్‌ను, ఓ మైనర్ తండ్రి ఫిర్యాదు మేరకు మరొక ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేశారు. తనను బ్రిజ్ భూషణ్ అనుచితంగా ముట్టుకున్నారని, తన భుజాలను గట్టిగా నొక్కారని ఈ మైనర్ ఆరోపించింది. ఫొటో తీసుకోవాలనే సాకుతో ఆయన తనను గట్టిగా పట్టుకున్నారని తెలిపింది. తనను ఫాలో అవ్వొద్దని తాను బ్రిజ్ భూషణ్‌ను స్పష్టంగా కోరానని చెప్పింది.


తన భుజాలు, మోకాళ్లు, అరచేతులను సింగ్ అనుచితంగా ముట్టుకున్నారని ఓ రెజ్లర్ ఆరోపించారు. ఓరోజు ఆయన నన్ను పిలిచి టీషర్ట్ లాగారని, తన శ్వాస తీరును తెలుసుకునే నెపంతో తన ఛాతీని, పొట్టను అనుచితంగా ముట్టుకున్నట్టు తెలిపారు. ఓసారి నాకు తెలియని ఓ పదార్థాన్ని తీసుకొచ్చి తినమని చెప్పారని మరో ఫిర్యాదుదారు ఆరోపించారు. తనను ఆయన వైపునకు బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. తనను కౌగిలించుకుని, తనకు లంచం ఇవ్వజూపారని మరో రెజ్లర్ ఆరోపించారు. తాను వరుసలో నిల్చున్నపుడు తనను అనుచితంగా ముట్టుకున్నారని మరో బాధితురాలు ఆరోపించింది. కోచ్ లేని సమయంలో తమ వద్దకు వచ్చి ఇలాగే అభ్యంతరకరంగా ప్రవర్తించేవారని అవార్డు గెలుచుకున్న ఓ రెజ్లర్ ఆరోపణలు చేశారు.

బ్రిజ్ భూషణ్ తమతో దారుణమైన రీతిలో బెదిరింపులు, అనుచితమైన, దారుణమైన రీతిలో బెదిరింపులు, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని రెజ్లర్లు పేర్కొన్నారు. 'ఆయనకు భయపడి మహిళా అథ్లెట్లు ఎప్పుడు బయటకు వచ్చినా బృందాలుగానే ఉండేవారం. అయినప్పటికీ.. ఆయన మా బృందంలో నుంచి ఒకరిని వేరుగా తీసుకెళ్లి అభ్యంతరకర ప్రశ్నలు అడిగేవారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయేవాళ్లం" అని ఓ బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.

"విదేశాల్లో జరిగిన పోటీల్లో నేను గాయపడ్డాను. అప్పుడు ఆయన (బ్రిజ్ భూషణ్) నా వద్దకు వచ్చి.. తనతో సాన్నిహిత్యంగా ఉంటే ట్రీట్మెంట్ ఖర్చులన్నీ ఫెడరేషనే భరిస్తుందని చెప్పారు' అని మరో బాధితురాలు తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేసింది. ఫొటో తీసుకుందామంటూ తనను బలవంతంగా గట్టిగా హగ్ చేసుకున్నారని మరో రెజ్లర్ ఆరోపించింది.

ఇక, రెజ్లింగ్ సమాఖ్య సెక్రటరీ వినోద్ తోమర్ పైన ఓ రెజ్లర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. ఓసారి తాను ఢిల్లీలోని డబ్ల్యూఎఫ్ఎస్ఐ కార్యాలయానికి వెళ్లినప్పుడు.. తోమర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. గదిలో అందర్నీ బయటకు పంపించి, తనను బలవంతంగా ఆయనవైపు లాక్కొన్నారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు, బ్రిజ్ భూషణ్ పై వచ్చిన ఆరోపణలపై త్వరలోనే తుది నివేదకను కోర్టులో సమర్పించేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధమయ్యారు.

ఎన్నికల కసరత్తు



(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించింది. కీలక స్థానాల్లో వున్న పోలీస్, రెవెన్యూ అధికారులను బదిలీ చేయాలని సూచించింది. ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వొద్దని సీఈసీ ఆదేశించింది. జూలై 31 లోపు బదిలీల ప్రక్రియ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సూచించింది.

స్థానికంగా పోటీచేస్తున్న అభ్యర్థులతో అధికారులకు బంధుత్వాలు లేవని డిక్లరేషన్ తీసుకోవాలని.. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న ఉద్యోగులను ఎన్నికల విధులకు దూరంగా వుంచాలని ఈసీ ఆదేశించింది. గతంలో ఈసీ చర్యలు తీసుకున్న వ్యక్తులను కూడా విధులకు దూరంగా వుంచాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.

వెలుగు జిలుగుల తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

రూ.38,070 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

మరో మూడేండ్లలో అదనంగా 12,677 మెగావాట్లు..

తెలంగాణలో పెరిగే విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని 28 వేల మెగావాట్లకు తీసుకుపోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రకటించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు రామగుండంలోని ఎన్టీపీసీ ద్వారా 4 వేల మెగావాట్లకు కేంద్రం నుంచి ఆమోదం తీసుకున్నదని తెలిపారు. ఇప్పటికే మొదటి దశలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. 4వేల మెగావాట్ల యాదాద్రి ప్లాంటు నిర్మాణ పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు. ఛతీస్‌గఢ్ నుంచి రెండో దశలో మరో 1000 మెగావాట్లు, సింగరేణి నుంచి మరో 800 మెగావాట్లు, సీఎస్‌జీ ద్వారా 90 మెగావాట్లు, సోలార్ ద్వారా 1,584 మెగావాట్లు, హైడెల్ ద్వారా 90 మెగావాట్లు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వీటన్నింటి ద్వారా వచ్చే మూడేండ్లలో 12,677 మెగావాట్లు అదనంగా వచ్చి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

2,126 యూనిట్లకు పెరిగిన తలసరి విద్యుత్ వినియోగం..

తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని జగదీశ్‌రెడ్డి అన్నారు. 2014లో రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 1,356 యూనిట్లు మాత్రమే ఉండేదని అది 2021-22 నాటికి 2,126 యూనిట్లకు పెరిగిందని తెలిపారు. ఈ ఏడాది మరిన్ని యూనిట్ల వరకు తలసరి వినియోగం పెరిగే అవకాశం ఉందన్నారు.

యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల నిర్మాణం..

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి అన్నారు. గతంలో కరెంటు కోతల నుంచి ఇప్పుడు మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణ ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పుడు కొత్తగా రెండు పవర్‌ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్మిస్తోందని చెప్పారు. భద్రాద్రిలో 1080 మెగావాట్ల సామర్థ్యంతో 4 యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. 800 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన కొత్తగూడెం ప్లాంట్‌లోనూ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 1200 మెగావాట్ల సామర్థ్యంతో సింగరేణి నిర్మించిన ప్లాంటు కూడా ప్రారంభమైందని తెలిపారు. దీనికి అదనంగా 8,085 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నల్లగొండ జిల్లా దామరచర్లలో టీఎస్ జెన్‌కో నిర్మిస్తున్న 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు చివరి దశకు చేరుకున్నాయని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు.

5,741 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి..

రాష్ట్రం ఏర్పడే నాటికి సోలార్ పవర్‌లో కేవలం 74 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే ఉండేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల ఇప్పుడు రాష్ట్రంలో 5,741 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి జరుగుతున్నదన్నారు.

కేంద్రం కుట్రల నుండి విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించాం...

తెలంగాణలో కరెంట్ లేకుండా చేయాలని కేంద్రం చేసిన కుట్రలను, విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించామని మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు. సింగరేణి సంక్షోభంలోకి వెళితే దక్షిణ భారతదేశ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ కుప్పకూలుతుందనే సంగతి ప్రధానికి తెలియదా అని ప్రశ్నించారు. సింగరేణి ప్రైవేటీకరణ అనేది కేవలం ఆరు జిల్లాల సమస్య కాదని, సమస్త తెలంగాణ అంశమని, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని దెబ్బతీసే భారీ కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్ సంకల్పాన్ని ఎలాగైనా దెబ్బ తీయాలన్న కేంద్రం కుట్ర ఇందులో దాగి ఉందన్నారు.

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గుర్తింపు, గౌరవాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం ఓర్వలేక పోతోందన్నారు. విద్యుత్ ఉత్పత్తిని దెబ్బతీసి.. తద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కరెంట్ లేకుండా చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తెలంగాణ బలంగా అడ్డుకోవడం, మోటర్లకు మీటర్లు పెట్టమని తెగేసి చెప్పడంతో కేంద్రం దొడ్డిదారిలో సింగరేణిపై కన్నేసిందన్నారు. రాష్ట్ర అవతరణ తరువాత విద్యుత్ రంగంలో తెలంగాణకు పెద్ద దెబ్బ తగులుతుందన్న వాళ్లే.. ఇప్పుడు కరెంట్ కోతలు లేని తెలంగాణను చూసి ఆశ్చర్యపోతున్నారని అన్నారు. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16 ప్రధాన రాష్ట్రాల్లో సగానికి పైగా బీజేపీ పాలిత రాష్ట్రాలే ఉన్నాయన్నారు. తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్, ట్రాన్స్‌మిషన్ తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంట్ సమస్య లేదన్నారు.

ఉత్సవాలు సరే.. హామీల మాటేమిటి...?

(మొదటిపేజీ తరువాయి)

సీఎం కేసీఆర్‌ను తిడుతూ ఊకదంపుడు ఉపన్యాసం దంచారు తప్పితే... ఇతమిద్ధంగా తెలంగాణకు ఇప్పటి వరకూ ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారనే విషయాలను కనీసం ప్రస్తావించకపోవటం గమనార్హం. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్... విభజన హామీలు, రాష్ట్రానికి నిధులు, విధులు, అధికారాలు, ప్రత్యేక గ్రాంట్లు, ఆర్థిక సాయాల విషయంలో తీవ్ర అన్యాయం చేసింది. ఈ క్రమంలో వీటన్నింటినీ మరుగు పరుస్తూ బీజేపీ ఉత్సవాలను నిర్వహించిందే తప్ప... కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా తన బాధ్యతను సక్రమంగా నిర్వహించలేకపోయింది.

రాష్ట్ర విభజన హామీల్లో హైదరాబాద్‌కు ట్రిబుల్ ఐటీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ తదితరాలు ముఖ్యమైనవి. వీటి గురించి కిషన్‌రెడ్డి తన ప్రసంగంలో ఒక్క ముక్కా చెప్పలేదు. కేంద్రంలో బీజేపీ గద్దెనెక్కిన తర్వాత ఈ తొమ్మిదేండ్ల కాలంలో వీటిని ఎందుకు ఏర్పాటు చేయలేదో.. అసలు ముస్ముందు ఏర్పాటు చేస్తారా..? లేదా..? అనే విషయాన్ని కూడా బీజేపీ నేతలు స్పష్టం చేయలేదు. రాష్ట్రంలో ఆ పార్టీకి నలుగురు ఎంపీలున్నారు. వారు గత నాలుగేండ్ల నుంచి తెలంగాణకు ఎంత మేర నిధులు తెచ్చారు..? ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారనే దానిపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. తాను స్వయానా కేంద్ర మంత్రిగా ఉన్న నేపథ్యంలో తెలంగాణకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులను ఆయన తెప్పించలేకపోయారు. ఈ విషయాన్ని కూడా మంత్రి ఒప్పుకోలేదు.

జనాభా ప్రాతిపదికన ఎంపీ సీట్ల సంఖ్య పెంపునకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు ఆందోళన మొదలైంది. దీనిపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఇప్పటికే స్పందించారు. కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కొన్నేండ్ల నుంచి కుటుంబ నియంత్రణను పాటిస్తూ జనాభాను నియంత్రించిన దక్షిణాదికి ఇప్పుడు కేంద్రం తీసుకొచ్చిన కొత్త రూల్స్ తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాంతం నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి... ఆ అంశం గురించి మాట మాత్రం కూడా ప్రస్తావించకపోవటం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు.

మరోవైపు సామాన్యుడి బతుకులో కుంపట్లు రాజేస్తోన్న పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల తగ్గింపుపై కమలం పార్టీ పెద్దలు నోరు మెదరపలేదు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఊసెత్తలేదు. విదేశాల నుంచి నల్లధనం తెప్పించి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న మాటను మరిచారు. పెద్ద నోట్ల రద్దు పర్యవసానాలను వారు విస్మరించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పోటీగా ఉత్సవాలను నిర్వహించాలనే ఆతృత బీజేపీ నేతల్లో కనిపించింది తప్ప ఆ సభ వల్ల ఇటు రాష్ట్రానికి, అటు ప్రజలకు ఒరిగిందేమీ లేదని ప్రజలు, మేధావులు వాపోతున్నారు.

ఎన్ఈపీకి కర్నాటక చెల్లుచీటీ?

(మొదటిపేజీ తరువాయి)

అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. దీనిపై విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించానని, వారికి కూడా దాని సారాంశం బోధపడలేదని చెప్పారు. ఉన్నత విద్యలో ఎన్ఈపీని అమలు చేస్తామని దేశంలో తొలిసారిగా 2021లో కర్నాటక రాష్ట్రమే ప్రకటించింది. విద్యార్థుల ప్రయోజనాల కోసం బాగా ఆలోచించి ఈ విధానాన్ని కేంద్రం తీసుకొచ్చిందని అప్పటి బీజేపీ ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కాగా రాష్ట్ర నూతన విద్యా విధానంలో కర్నాటక సంస్కృతి గురించి, ప్రముఖుల గురించి పాఠాలు చేరుస్తామని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఎన్ఈపీని రద్దు చేయాలంటూ పలువురు మేధావులు, విద్యావేత్తలు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి విజ్ఞప్తి చేశారు. కన్నడ రచయితలు, మేధావుల సంఘం కూడా ఇదే విషయంపై ముఖ్యమంత్రికి లేఖ రాసింది. పాఠ్యపుస్తకాల సిలబస్‌లో బీజేపీ ప్రభుత్వం చేసిన మార్పులను పరిశీలించాలని, అవసరమైతే వాటిని తొలగించాలని డిమాండ్ చేసింది. కాగా ఎన్ఈపీ పేరిట విద్యా రంగాన్ని కలుషితం చేయడాన్ని తాము అనుమతించబోమని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా ఏం చేయాలన్న దానిపై సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

రాజద్రోహం కొనసాగాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించాలని ప్రస్తుత నిబంధనలు చెప్తున్నాయనీ, మూడేండ్ల శిక్షను ఏడేళ్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి 22వ లా కమిషన్ సిఫారసు చేసింది. భారత దేశ ఐక్యత, సార్వభౌమాధికారాలను పరిరక్షించడం కోసం ఇటువంటి చట్టం అవసరమని తెలిపింది. రాడికలైజేషన్‌ను ఎదుర్కొనడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. రాజద్రోహం అనేది వలస పాలకుల నుంచి వచ్చిన చట్టమని చెప్పడం దానిని రద్దు చేయడానికి తగిన కారణం కాదని పేర్కొంది. రాజద్రోహాన్ని నేరంగా పరిగణించే నిబంధనలు బ్రిటిష్ పాలనా కాలంలో వచ్చాయని, భారత దేశ స్వాతంత్ర్య సమర యోధులపై ఈ చట్టాన్ని ప్రయోగించారని చెప్తూ, దీనిని రద్దు చేయాలని కోరడం సరికాదని, దీనిని రద్దు చేయడానికి అవి సరైన కారణాలు కాదని అంది. ఆ మాటకు వస్తే మొత్తం భారతీయ న్యాయ వ్యవస్థకు వలస పాలన వారసత్వం ఉందని వివరించింది. సెక్షన్ 124ఏ దుర్వినియోగమవుతోందనే అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు కమిషన్ ఛైర్‌పర్సన్ జస్టిస్ రితు రాజ్ అవస్థి న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌కు రాసిన కవరింగ్ లెటర్‌లో తెలిపారు. రాజద్రోహం నిబంధన దుర్వినియోగం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఐపీసీ సెక్షన్ 124ఏ చాలా విస్తృతమైనదని, దీని పరిధిలోకి వచ్చే నేరాలు ఇతర చట్టాల పరిధిలోకి రావని తెలిపింది. ఉదాహరణకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ), జాతీయ భద్రతా చట్టం వంటి చట్టాల ద్వారా ఐపిసి సెక్షన్ 124ఏ క్రిందకు వచ్చే నేరాలపై విచారణ చేయడం సాధ్యం కాదని తెలిపింది. సుప్రీంకోర్టు ఐపీసీ సెక్షన్ 124ఏ చెల్లుబాటుపై నిర్ణయం తీసుకోవడానికి బదులు దాని అమలును నిలిపివేసింది. 2022 మే 11న అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ సెక్షన్ అమలును నిలిపేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఐపీసీ సెక్షన్ 124ఏను కొనసాగించాలా? వద్దా? అనే అంశాన్ని పున్ణపరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం అంతకుముందు సుప్రీంకోర్టుకు చెప్పింది. రాజద్రోహం చట్టాన్ని సమీక్షించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ఈ నివేదిక వచ్చింది.

ఒకే రోజు రూ.1, 180 కోట్లు రైతులకు చెల్లింపు

- మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు శుక్రవారం ఒకే రోజు రూ.1,180 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి నిధుల ఇబ్బంది లేదని తెలిపారు. 7,030 పైగా కేంద్రాల ద్వారా సేకరిస్తున్న ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

బిజినెస్

కోల్ ఇండియాలో వాటాల విక్రయం

- కేంద్ర ఖజానాకు రూ.4వేల కోట్లపైనే



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారు, నవరత్న కంపెనీ కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్)లో మోడీ ప్రభుత్వం మరోసారి వాటాలను విక్రయించింది. తాజాగా మూడు శాతం వాటాను మార్కెట్ శక్తులకు కట్టబెట్టింది. దీంతో రూ.4,000 కోట్ల పైనే కేంద్ర ప్రభుత్వ ఖజానాకు చేరింది. సిఐఎల్‌లో వాటాల అమ్మకంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పిఎస్‌యుల్లో తొలి వాటాల ఉపసంహరణ చేసినట్లయ్యింది. రెండు రోజుల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్)లో ప్రభుత్వం కోల్ ఇండియాలో తన 3 శాతం వాటాకు సమానమయ్యే 18.48 కోట్ల షేర్లను విక్రయించింది. ఒక్కో షేర్‌ను రూ.225కు అమ్మకానికి పెట్టింది. సంస్థాగత ఇన్వెస్టర్లు గురువారం 28.76 కోట్ల షేర్లకు బిడ్‌లు దాఖలు చేయగా, శుక్రవారం రిటైల్ కొనుగోలుదారులు 2.58 కోట్ల షేర్లకు, సంస్థాగత బిడ్డర్లు మరో 5.12 కోట్ల షేర్లకు బిడ్లు వేశారు. దీంతో కోల్ ఇండియాలో ప్రభుత్వ వాటా 66.13 శాతానికి పడిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పిఎస్‌యుల్లో రూ.51,000 కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటు శక్తులకు విక్రయించాలని మోడీ సర్కార్ బడ్జెట్‌లో లక్ష్యంగా పెట్టుకుంది. శుక్రవారం బిఎస్ఇలో కోల్ ఇండియా షేర్ 0.15 శాతం పెరిగి రూ.230.90 వద్ద ముగిసింది.

ఐస్ మేక్ లాభాల్లో 184% వృద్ధి

హైదరాబాద్ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ కంపెనీ లాభాలు 184.05 శాతం పెరిగి రూ.20.80 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది రూ.7.32 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.206.80 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 51.50 శాతం పెరిగి రూ.313.32 కోట్లకు చేరింది. 2023 మార్చి త్రైమాసికంలో 56.02 శాతం వృద్ధితో రూ.8.63 కోట్ల లాభాలు ఆర్జించింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.1.80 డివిడెండ్‌ను చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు.

రూ.5000 కోట్ల సమీకరణలో బిఒబి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) రూ.5,000 కోట్ల నిధులను సమీకరించనుంది. 2024 మార్చి 31 నాటికి కాపిటల్ ఇన్‌స్ట్రుమెంట్ అదనపు టైర్-1, టైర్-2 ద్వారా నిధులను పొందడానికి ఆ బ్యాంక్ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు శుక్రవారం ఆమోదం తెలిపారు. భారతదేశం, విదేశాలలో పరస్పర మార్పిడి ఆప్షన్‌తో కూడిన మూలధన సాధనాల ద్వారా విడతల వారిగా ఈ నిధుల సమీకరణ చేపట్టనున్నట్లు బిఒబి రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో బిఒబి నికర వడ్డీ ఆదాయం పెరగడంతో లాభాలు 168 శాతం వృద్ధితో రూ.4,775 కోట్లుగా నమోదయ్యాయి. 2022-23లో స్థూలంగా 94 శాతం పెరిగి రూ.14,110 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇంతక్రితం ఏడాది రూ.7,272 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2022-23కు గాను రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.5.5 డివిడెండ్‌ను సిఫారసు చేస్తూ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు.

లింక్డిన్ కంపెనీ జాబితాలో వియాట్రిస్

హైదరాబాద్ : లింక్డిన్ ప్రముఖ కంపెనీల జాబితా-2023లో స్థానం దక్కించుకుననట్లు వియాట్రిస్ ఇన్‌కా వెల్లడించింది. అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేసే తమ కంపెనీ ఈ జాబితాలో 9వ స్థానం పొందిందని పేర్కొంది. కెరీర్‌లో ఎదుగుదల, అభివృద్ధిలను ప్రోత్సహించే చురుకైన, మద్దతునిచ్చే తమ ఉద్యోగుల నిబద్ధత అంశాల్లో ప్రముఖ 25 కంపెనీలలో స్థానం పొందిందని ఆ కంపెనీ గ్లోబల్ ఆపరేషన్స్ హెచ్‌ఆర్ హెడ్ ఉద్భవ్ గంజూ పేర్కొన్నారు.

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

- వేదికను మార్చే ఆలోచనలో దక్షిణాఫ్రికా




కేప్‌టౌన్ : రాబోయే బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించాలని దక్షిణాఫ్రికా చైనాను కోరవచ్చు. ఎందుకంటే రష్యా అధ్యక్షుడైన పుతిన్ పైన అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంటును దక్షణాఫ్రికా పట్టించుకోకుండా ఉండాలంటే ఇలా చేయటమే ఉత్తమమని ఆ దేశ ప్రభుత్వాధికారులు భావిస్తున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాల చొరవతో ఏర్పాటైన బ్రిక్స్ దేశాల సమావేశం ఆగస్టు 22వ తేదీడు జరగనుంది. గత జనవరిలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఈ సమావేశానికి ఆహ్వానించారు.

అయితే మార్చినెలలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పిల్లలను బలవంతంగా వేరు చేశారనే యుద్ధ నేర ఆరోపణ మీద అరెస్టు వారెంటును జారీ చేసింది. అయితే ఉక్రెయిన్ పిరంగి దాడుల నుంచి రక్షించటానికే తాము ప్రజలను ఆ ప్రాంతం నుంచి తరలించామని రష్యా పేర్కొంది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టును రష్యా గుర్తించనప్పుడు అది జారీచేసిన అరెస్టు వారెంటుకు అర్థమే లేదు. అయితే దక్షిణాఫ్రికా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు చార్టర్ పైన సంతకం చేసినందువల్ల పుతిన్ ను అరెస్టు చేయటం అక్కడి ప్రభుత్వ కర్తవ్యం అవుతుంది.

అమెరికా అప్పు పరిమితి పెంచే

- బిల్లును ఆమోదించిన ప్రతినిధుల సభ



న్యూయార్క్ : అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభ అమెరికా అప్పు పరిమితిని పెంచటానికి ఉద్దేశించిన బిల్లును ఆమోదించింది. అమెరికా దివాళా తీయకుండా రక్షించటానికిగాను ఈ బిల్లును ఆమోదించటం అనివార్యమైంది. 149మంది రిపబ్లికన్లు, 165మంది డెమోక్రాట్లు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా 71మంది రిపబ్లికన్లు, 46మంది డెమోక్రాట్లు వ్యతిరేకంగా ఓటువేశారు. జూన్5వ తేదీనాటికల్లా అప్పు పరిమితిని పెంచకపోతే అమెరికా దివాళా తీస్తుందని అమెరికా ఆర్థిక కార్యదర్శి జానెట్ యెల్లెన్ గతవారంలో హెచ్చరించింది. ఈ బిల్లు చట్టం కావాలంటే ప్రతినిధుల సభతోపాటు సెనెట్ కూడా ఆమోదించాలి. అందుకోసం సోమవారం దాకా సమయం ఉంది. 2025 జనవరి1 దాకా అప్పు పరిమితిని ఈ బిల్లు సడలించింది. ఈ బిల్లులో సైనికేతర వ్యయాన్ని పరిమితం చేసేందుకు అనేక చర్యలను సూచిస్తోంది.అప్పు పరిమితిని సడలించే బిల్లును ఆమోదించినందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రతినిధుల సభ సభ్యులకు తన కృతజ్ఞతలు తెలిపారు. గత శనివారం బైడెన్ ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీతో చర్చలు జరిపి అమెరికా పాలక పార్టీల మధ్య ఒక రాజీ పార్ములాను రూపొందించటం జరిగింది. దాని పర్యవసానంగానే ఈ బిల్లును ప్రతినిధుల సభ ఆమోదించింది.

సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు త్వరలో నోటిఫికేషన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్స్‌లో 2023-24 సంవత్సరం కోసం సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్ కోసం త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్టు స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోనిరాష్ట్ర స్టడీ సర్కిల్‌లో కోచింగ్ కోసం వంద మందిని రాతపరీక్ష ద్వారా ఎంపిక చేస్తామన్నారు. వారికి ఉచిత భోజనం, వసతితో పది నెలలు శిక్షణ ఇస్తామన్నారు. ప్రిలిమినరీ, మెయిన్స్ సబ్జెక్టుల (పాలిటి, ఎకానమీ, హిస్టరీ, జాగ్రఫీ, కల్చర్, సైన్స్ అండ్ టెక్నాలజీ, సోషల్ ఇష్యూస్, కరెంట్ అఫైర్స్)లో దాదాపు వెయ్యి గంటలకు పైగా, ఆప్షనల్ సబ్జెక్టులపై ఒక్కోదానికై నూటయాభై నుంచి రెండు వందల గంటలకు పైగా శిక్షణ ఉంటుందన్నారు.

జూన్ 9 గడువు

- అప్పటిలోగా బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి
- లేకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం
- రైతు నేతల హెచ్చరిక
- రెజ్లర్లకు 1983 క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన జట్టు మద్దతు

న్యూఢిల్లీ : డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసేందుకు జూన్ 9 వరకు రైతు నేతలు గడువు విధించారు. లేకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. హర్యానా, పంజాబ్, రాజస్థాన్, యూపీ సహా వివిధ ప్రాంతాల నుంచి పలువురు రైతులు, రైతుల సంఘాల ప్రతినిధులు హర్యానాలోని కురుక్షేత్రలో జాట్ ధర్మశాలలో సమావేశమయ్యారు. బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులపై పోరాడుతున్న రెజ్లర్‌లకు సంఘీభావం తెలుపుతూ.. రైతు సంఘాలు యూపీ, పంజాబ్, హర్యానాలలోనూ వరుసగా నిరసనలు చేశాయి.

రైతు నేత రాకేశ్ టికాయిత్ మాట్లాడుతూ.. "ఈ అంశంపై చర్చను ప్రారంభించడానికి మేము ప్రభుత్వానికి జూన్ 9 వరకు సమయం ఇస్తున్నాము. జూన్ 9 తర్వాత ఈ కుమార్తెలకు (మహిళా రెజ్లర్లు) మద్దతుగా దేశవ్యాప్తంగా ప్రదర్శనలు, పంచాయితీలు నిర్వహిస్తాం" అని అన్నారు. "వారి (మల్లయోధుల) కుటుంబాలకు బెదిరింపులు వస్తున్నాయి. కాబట్టి వారికి భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలనీ, లేదంటే నిరసనలు ఎదుర్కోవాలని కేంద్రాన్ని హెచ్చరించారు.1983లో క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టు.. నిరసనకారులకు మద్దతు ఇస్తుందనీ, వారి మనోవేదనలను తప్పనిసరిగా పరిష్కరించాలని పేర్కొన్నది. నిరసన తెలిపిన మల్లయోధులపై ప్రభుత్వ చర్య హృదయ విదారకమైనది, భయంకరమైనదని వివరించింది. మాజీ భారత క్రికెటర్ కీర్తి ఆజాద్ సైతం రెజ్లర్లకు మద్దతుగా నిలిచారు. రెజ్లర్లకు వీలైనంత త్వరగా న్యాయం చేయాలని తెలిపారు.

వెనక్కు తగ్గిన బ్రిజ్ భూషణ్

లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సోమవారం అయోధ్యలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీ వాయిదా పడింది. తనకున్న మద్దతును చూపించుకునేందుకు ఆయన ఈ ర్యాలీని నిర్వహించాలనుకున్నారు. కాగా, వాయిదా విషయాన్ని బ్రిజ్ భూషణ్ ఫేస్‌బుక్ ప్రకటన ద్వారా వెల్లడించారు. " జూన్ 5న సాధువుల ఆశీస్సులతో 'జన చేతన్ మహార్యాలీ'ని నిర్వహించాలనుకున్నాను. అయితే ప్రస్తుతం నాపై నమోదైన కేసును దర్యాప్తు చేస్తున్నారు. అలాగే సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవిస్తూ కొన్ని రోజుల పాటు దీనిని వాయిదా వేస్తున్నాను" అని బ్రిజ్ భూషణ్ వివరించారు. అయితే ఆయన ర్యాలీకి యూపీ సర్కారు అనుమతివ్వలేదని సమాచారం.

ఉలుకూ.. పలుకూ లేదు

- ప్రధాని మౌనం దేనికి సంకేతం?

న్యూఢిల్లీ : లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోని పక్షంలో తమ పతకాలను గంగానదిలో విసిరేస్తామని మహిళా మల్లయోధులు హెచ్చరించినా, పోలీసుల దాష్టీకాన్ని నిరసిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని అల్టిమేటం ఇచ్చినా ప్రధాని మోడీ మాత్రం ఉలకడం లేదు...పలకడం లేదు. కేంద్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతి ఇరానీ కూడా పెదవి విప్పడం లేదు. ప్రభుత్వం తరఫున ఇప్పటి వరకూ ఎవరూ వారితో సంప్రదింపులు జరిపిన దాఖలాలు సైతం లేవు. పైగా జంతర్‌మంతర్ వద్ద ఇకపై ప్రదర్శనలు జరపవద్దని, వేరే వేదికను చూసుకోవాలని పోలీసులు హుకుం జారీ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాతే వారు బ్రిజ్ భూషణ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు రెజ్లర్ల నిరసనపై పోలీసుల జులుంను అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం తీవ్రంగా ఖండించింది.

ప్రజాస్వామ్యం, మహిళా హక్కుల గురించి సుద్దులు చెప్పే ప్రధాని దేశానికి ఖ్యాతిని ఆర్జించి పెట్టిన మహిళా రెజ్లర్లపై తన పార్టీ ఎంపీ లైంగిక వేధింపులకు పాల్పడినా, పోలీసులు అమానుషంగా ప్రవర్తించినా కనీసం స్పందించకపోవడం దారుణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మోడీ భయపడిన ప్రతిసారీ పోలీసులను మోహరిస్తారని వారు ఎద్దేవా చేస్తున్నారు. మహిళల భద్రత, గౌరవం గురించి ప్రవచనాలు చెప్పడం మోడీకి కొత్తేమీ కాదు. అయితే ఆయన మాటలకు, చేతలకు పొంతనే ఉండదు. గత సంవత్సరం స్వాతంత్ర్యదినోత్సవం రోజున ఎర్రకోట నుండి జాతినుద్దేశించి ప్రసంగిస్తూ మహిళలను అవమానించబోమని ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. కానీ అదే రోజు గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం ఓ ఘనకార్యం చేసింది. బిల్కిస్ బానో, ఆమె కుటుంబసభ్యులపై అమానుష చర్యలకు పాల్పడిన నేరంపై జీవితఖైదు విధించబడిన 11 మందిని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. జైలు నుండి విడుదలైన వారిని హీరోలుగా కీర్తిస్తూ ఘనస్వాగతం పలికి, మిఠాయిలు పంచారు. ఇంత దారుణం జరుగుతున్నా ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పైగా కొందరు బీజేపీ నేతలు ఈ చర్యను నిస్సిగ్గుగా సమర్థించుకున్నారు. ఇప్పుడు ఈ వ్యవహారం సుప్రీంకోర్టు పరిశీలనలో ఉంది. బేటీ బచావ్ బేటీ పఢావ్ అని నినదించే మోడీ ప్రభుత్వం మహిళలకు ఏ మాత్రం భద్రత, రక్షణ కల్పిస్తున్నదో రెజ్లర్ల ఆందోళన తేటతెల్లం చేస్తోంది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, మహిళా రెజ్లర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ సెలవిచ్చారు. న్యాయం లభించే వరకూ సహనంతో వేచి ఉండాలంటూ ఉచిత సలహా కూడా ఇచ్చారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ మాత్రం పోస్కో చట్టం దుర్వినియోగం అవుతోందని గగ్గోలు పెట్టారు. దానిని సవరించాలని సూచించారు. నేరస్తులకు బెయిల్ నిరాకరించే చట్ట నిబంధనను తొలగించాలని ఆయన కోరుతున్నారు. నిందితులకు బెయిల్ ఇస్తే లైంగిక వేధింపులకు గురైన బాధితులకు ఏ విధంగా రక్షణ లభిస్తుంది? పైగా నిందితులు దానిని దుర్వినియోగం చేసి పదేపదే నేరాలకు పాల్పడే ప్రమాదం కూడా ఉంటుంది. మోడీ మౌనం, చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఠాకూర్ చెబుతున్న మాటలు, పోస్కో చట్టాన్ని సవరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని బ్రిజ్ భూషణ్ చేసిన ప్రకటనను గమనిస్తే మహిళా రెజ్లర్ల ఆందోళన విషయంలో మోడీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని అర్థమవుతోంది.

అయితే రెజ్లర్లకు అనూహ్యంగా కొందరు బీజేపీ నేతల నుంచి మద్దతు లభిస్తోంది. రెజ్లర్ల ఆరోపణలను పార్టీ తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలని ఎంపీ ప్రీతమ్ ముండే కోరారు. హర్యానాకు చెందిన బీజేపీ నేతలు కూడా కేంద్ర ప్రభుత్వ మౌనాన్ని ప్రశ్నిస్తున్నారు. కాగా అయోధ్యలో తనకు మద్దతుగా ఈ నెల ఐదున భారీ ర్యాలీ నిర్వహించాలని బ్రిజ్ భూషణ్ యోచిస్తుండగా అందుకు అధికారులు అనుమతి నిరాకరించారు.

ఆర్డినెన్స్ అప్రజాస్వామికం

- సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం
- వెబినార్‌లో కర్నాటక హైకోర్టు రిటైర్డ్ జడ్జి నాగమోహన్‌దాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ అప్రజాస్వామికమని కర్నాటక హైకోర్టు రిటైర్డ్ జడ్జి నాగమోహన్‌దాస్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ అధ్యక్షతన 'ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై కేంద్రం ఆర్డినెన్స్ -పర్యావసానం' అంశంపై శుక్రవారం నిర్వహించిన వెబినార్‌లో నాగమోహన్‌దాస్ మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలను కేటాయించారని తెలిపారు. పోలీసు వ్యవస్థ, ల్యాండ్ రెవెన్యూపై పూర్తిగా కేంద్రానికి అధికారాలు ఉన్నాయని అన్నారు. మిగిలిన పరిపాలన పరమైన అంశాల్లో ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయని చెప్పారు. కానీ ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని అస్థిరపర్చడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లెఫ్టినెంట్ గవర్నర్‌కు అధికారాలను కట్టబెడుతూ ఆర్డినెన్స్ తీసుకోవడం రాజ్యాంగానికి విరుద్ధమని, సమాఖ్య వ్యవస్థ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నారు. ఉద్యోగుల నియామకం, బదిలీలు, ప్రమోషన్స్, డీమోషన్స్, సస్పెండ్ ఇతర అన్ని విషయాల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి కాకుండా లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలు ఇవ్వడం దేశానికి ప్రమాదకరమని అన్నారు. ఈ రోజు ఢిల్లీ ప్రభుత్వానికి జరిగిందని, రేపు మరో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసే అవకాశములేక పోలేదని వివరించారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో గవర్నర్ల తీరు రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. ప్రజలు ఎన్నుకున్న మెజార్టీ ప్రభుత్వాలను కూల్చేసి మైనార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా, రాజకీయంగా, అభివృద్ధిపరంగా ఇబ్బందులకు గురిచేస్తూ అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఉపరాష్ట్రపతి, కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి న్యాయవ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అగౌరపరిచేవిధంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యాంగ విలువలను ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ఆరునెలలు మాత్రమే చెల్లుబాటు అవుతుందని, దీన్ని పార్లమెంట్ బిల్లు పెట్టేందుకు లోక్‌సభలో బీజేపీకి మెజార్టీ ఉందని, రాజ్యసభలో మాత్రంలో మెజార్టీ లేదని, దీన్ని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చొరవతీసుకుని తిప్పికొట్టాలని సూచించారు. కేశవనంద భారతి కేసులో రాజ్యాంగంలోని మౌలిక అంశాలను ముట్టుకోరాదని, ఎలాంటి సవరణలు చేయరాదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, కానీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, దీన్ని తిప్పికొట్టేందుకు అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని అన్నారు.

మన తెలంగాణ...2 కోట్ల ఎకరాల మాగాణ

- ఏడేండ్లలో కోటి ఎకరాలకు పెరిగిన సాగు...
- రూ.లక్ష కోట్లకు వ్యవసాయ సంపద
- రైతుబంధు నుంచి రైతు బీమా దాకా పలు రైతు పథకాలు
- మద్దతు ధర నుంచి కొనుగోళ్ల దాకా వెన్నుదన్ను
- స్వరాష్ట్రంలో సగర్వంగా రైతాంగం
- పదేండ్ల పొద్దులో పచ్చని పరిమళాలు
- సమాచార, పౌరసంబంధాల శాఖ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నది. నాణ్యమైన ఉచిత విద్యుత్తును 24 గంటల పాటు వ్యవసాయానికి అందిస్తున్నది. ప్రభుత్వం కల్పించిన సాగునీటి వసతితో బీడు బారిన వ్యవసాయ భూమి సస్యశ్యామలంగా మారింది. వ్యవసాయ రంగంపై ఆదారపడి బ్రతికే రైతుకు ఆర్థిక వెసులుబాటు కోసం పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందిస్తున్నది. అనేక నూతన వ్యవసాయ పద్ధతులు, విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి వ్యవసాయంలో అధిక దిగుబడికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సమాచార, పౌరసంబంధాల శాఖ శుక్రవారం తెలిపింది. ఈమేరకు ఆ శాఖ కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉద్యమ సమయంలో ఊరు, వాడ, పల్లె, పట్నంతోపాటు జిల్లాలో విస్తతంగా తిరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సమస్యలు స్వయంగా చూశారు. రైతుల బాదలు ఆకళింపు చేసుకున్నారు.2014 జూన్‌లో ఏర్పడిన ప్రభుత్వ సారధిగా అభివద్ధి, సంక్షేమంపై ఉన్న అవగాహనతో సమగ్ర ప్రణాళికలను రూపొందించి దశల వారిగా ఒక్కొక్క సమస్యను పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే రైతులు, వ్యవసాయరంగం సమస్యలపై దష్టిసారించారు. దేశానికే వెన్నెముక అయిన రైతన్నకు అండగా నిలువాలని ముందుగానే వ్యూహాన్ని రూపొందించారు.. వ్యవసాయాన్ని అభివద్ధి చేసి రాష్ట్రాన్ని అన్నపూర్ణ తీర్చిదిద్దాలని భావించారని ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. కోటి ఎకరాలకు పైగా సాగునీరిచ్చింది. సాగు విస్తీర్ణాన్ని 2 కోట్ల 16 లక్షల ఎకరాలకు పెంచింది. ఆధునిక సేద్య పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులను అందుబాటులో ఉంచడం వల్ల పంట ఉత్పత్తి, ఉత్పాదకతను అనేక రెట్లు పెంచింది. రైతు సంక్షేమంలో భాగంగా 27 లక్షల వ్యవసాయ మోటార్లకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నది.

ఇందులోను సంవత్సరానికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం 36,179 కోట్లను ఖర్చు చేసింది. దేశంలో వినూత్న ఒరవడితో రైతుబందు పథకం ప్రవేశపెట్టి రైతుకు పంట పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నది. రైతులకు సాలీన ఎకరానికి సంవత్సరానికి పదివేల రూపాయలను పంట పెట్టుబడి సాయంగా అందచేస్తున్నది. వీటితోపాటు రైతుబంధు, దేశంలో ఏ ప్రభుత్వమూ రైతులు చర్చించుకోవడానికి ఒక వేదిక అవసరమని రైతు వేదికలను ఏర్పాటు చేసింది. ఏడువేల ధాన్యం కొనుగోలు కేంద్రాలతో ప్రభుత్వమే రైతు ముంగిటికీ వెళ్ళి మద్దతు ధరతో ధాన్యం సేకరిస్తున్నది. నూతన వ్యవసాయ పద్ధతులతో పాటు రైతు సంక్షేమ పథకాలతో వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చింది. నాణ్యమైన ఉచిత విద్యుత్, సాగునీరు, సకాలంలో ఎరువులు అందించి వ్యవసాయ రంగం పురోగతికి నిరంతరం కషి చేస్తున్నది.

కేంద్రం రూ.4 లక్షల కోట్లు ఇచ్చింది

- అభివృద్ధిపై చర్చకు రమ్మంటే కేసీఆర్ పారిపోతున్నడు
- రాష్ట్ర ఆవిర్భావోత్సవ వేడుకల్లో బండి సంజయ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నాలుగు లక్షల కోట్ల రూపాయలిచ్చిందనీ, అభివృద్ధిపై చర్చకు రమ్మంటే రాకుండా కేసీఆర్ పారిపోతున్నాడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. కేసీఆర్ మూర్ఖత్వ పాలనలో రాష్ట్రం తిరోగమనం వైపు వెళ్తున్నదన్నారు. తెలంగాణ బంగారుమయమైతే ఎవర్ని కదిలించినా కన్నీళ్లే ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు.

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ నలుగురి చెరలో బంధీగా మారిందని విమర్శించారు. సొంత ప్రచారం కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారా? అని ప్రశ్నించారు. డిపాజిట్లు కూడా రాని కాంగ్రెస్ పార్టీని జాకీలు పెట్టి లేపి బీజేపీని దెబ్బతీసేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఉద్యమకారులంతా అప్రమత్తమై తెలంగాణ ఉద్యమ స్మృతులను గుర్తుచేసుకుని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే పోరాటంలో కలిసి రావాలని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే పేదలపై ఫీజుల భారం పడకుండా ఉచితంగా విద్య, వైద్యాన్ని అందిస్తామని మరోమారు చెప్పారు. పేదలందరికీ ఇండ్లు కట్టిస్తామనీ, రైతులకు ఫసల్ బీమా అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో 25వేలటీచర్ పోస్టులను భర్తీచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి, జి.వివేక్, తమిళనాడు సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీలు బూర నర్సయ్యగౌడ్, రవీంద్రనాయక్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, అధికార ప్రతినిధులు సీహెచ్.విఠల్, ఎన్వీ సుభాష్, రాణిరుద్రమదేవి, జె.సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో కర్ఫ్యూ వెనక్కి

- మరికొన్ని ప్రాంతాల్లో ఆంక్షలు సడలింపు

ఇంఫాల్ : నిరసనలు, హింసాత్మక ఘటనలతో అట్టుడికిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో పరిస్థితులు కాస్త కుదుట పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో పరిస్థితితి సాధారణ స్థితికి చేరుకున్నదని అక్కడి పోలీసులు తెలిపారు. దీని కారణంగా కర్ఫ్యూ సమయాలను సడలించటం, తొలగించటం చేసినట్టు వెల్లడించారు. తమెంగ్‌లాంగ్, నోనీ, సేనాపతి, ఉఖ్రుల్, కమ్‌జోంగ్‌లలో కర్ఫ్యూ లేదని చెప్పారు. మిగతా ప్రాంతాల్లో అక్కడి పరిస్థితులను బట్టి 5 నుంచి 12 గంటల పాటు కర్ఫ్యూను విధించినట్టు తెలిపారు. రాష్ట్రంలో నెలక్రితం హింసాత్మక ఘర్షనలు నెలకొని ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిన విషయం విదితమే. గత 15 రోజుల్లో రాష్ట్రంలో హింసాత్మక పరిస్థితులు కాస్త చల్లబడ్డాయి. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించే ప్రయత్నంలో మే 3 నుంచి జరిగిన ఘర్షణల్లో కనీసం 80 మంది మరణించారు. హింసాత్మక పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మణిపూర్‌కు వచ్చి గురువారం తన నాలుగురోజుల పర్యటనను ముగించుకున్నారు.

మండలిలో గుత్తా...శాసనసభలో పోచారం

- జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి ప్రాంగణంలో జాతీయ జెండాను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. శాసనసభ ఆవరణలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బోగారపు దయనంద్, దండే విఠల్, నవీన్ కుమార్, రఘోత్తమ్ రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహ చార్యులు, బీఆర్ఎస్ఎల్పీ కార్యదర్శి రమేష్‌రెడ్డి, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి, అధికారులు, శాసనసభ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృత్యు గంటలు

భువనేశ్వర్ : రైల్వే భద్రతకు నిధుల కోత. రైల్వేల ప్రయివేటీకరణ చర్యలు ఇప్పుడు ఏకంగా ప్రయాణికుల ప్రాణాలను తోడేస్తున్నాయి. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా సమీపంలోని బహనగ స్టేషన్ వద్ద సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యంతో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలు తప్పాయి. తొలుత బహనగ స్టేషన్‌లో ఆగివున్న గూడ్సు బండిని కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని పట్టాలు తప్పి పల్టీలు కొట్టింది. 13 బోగీలు పక్కనే ఉన్న ట్రాక్‌పై పడ్డాయి. అదే సమయంలో యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు దూసుకొచ్చి కోరమండల్ బోగీలను ఢీకొనింది. దీంతో పలు బోగీలు పల్టీ కొట్టాయి. శుక్రవారం రాత్రి 7.08 గంటల ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఘోర జంట ప్రమాదాల్లో 50 మంది బతుకులు చితికిపోయాయి. మరో 350 మంది పైగా ప్రయాణికులు గాయాలతో నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రమాదస్థలిలో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు అర్ధరాత్రి వరకూ కొనసాగాయి. కారుచీకట్లలో ప్రయాణికుల హాహాకారాలు మిన్నంటాయి. మృతదేహాలను ఒక్కటొక్కటిగా బయటకు తీశారు. రక్తమోడుతున్న క్షతగాత్రులను అంబులెన్సులలో వివిధ ఆస్పత్రులకు తరలించారు. ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ ప్రమాదంపై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని, త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఘోర ప్రమాదం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కర్, ప్రధాని మోడీ, సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నిధుల కొరత కారణంగా సిగ్నలింగ్ వ్యవస్థ నిర్వహణాలోపమే ఇంతటి ఘోర విషాదానికి కారణమని రైల్వే రంగ నిపుణులు తెలిపారు.కోచ్‌ల మధ్య పలువురు ప్రయాణికులు చిక్కుకుపోగా వారిని రక్షించేందుకు స్థానికులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్ బలగాలు, వైద్యులు పెద్ద సంఖ్యలో ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అర్ధరాత్రి వరకూ సహాయక చర్యలు కొనసాగాయి. దాదాపు 60 అంబులెన్సులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను తరలించారు. భువనేశ్వర్ తదితర ప్రాంతాల నుంచి వైద్యులను తరలించి బాధితులకు చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో రైలులో సుమారు 1800 ప్రయాణికులు ఉన్నారని, ప్రమాద తీవ్రత ఎక్కువగానే ఉందని అధికారులు ప్రకటించారు. సిగ్నల్ లోపం కారణంగా రెండు రైళ్లు ఒకే ట్రాక్ పైకి వచ్చి ఢీకొన్నాయని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు భారీగా ధ్వంసమైంది.

హెల్ప్‌లైన్లు ఏర్పాటు

ప్రయాణికుల వివరాల కోసం హెల్ప్ లైన్ నెంబర్లను రైల్వే శాఖ ప్రకటించింది విశాఖపట్నం వారు 0891-2746330, 0891-2744619, విజయనగరం వారు 08922-221202, 08922-221206, హౌరా వారు 033-26382217, ఖరగపూర్ వారు 8972073925, 9332392339, బాలాసోర్ వారు 8249591559, 7989418322, షాలిమర్ వారు 9903370746 నెంబర్లను సంప్రదించాలని అధికారులు కోరారు.

రూ.10 లక్షల చొప్పున పరిహారం

ఈ ఘోర ప్రమాదంలో మరణించిన ప్రయాణికులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి రూ.2 లక్షల చొప్పున, స్వల్పంగా గాయపడినవారికి రూ.50 వేలు చొప్పున పరిహారం అందజేస్తామని తెలిపారు.

దురదృష్టకరం : కేసీఆర్

ప్రమాదఘటనపై సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇది అత్యంత దురదృష్టకర సంఘటన అని ఆయన పేర్కొన్నారు.మరణించిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఒడిశా,కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ కార్మికులకు ఏం చేశారు?

- ప్రభుత్వానికి టీఎమ్‌యూ జనరల్ సెక్రటరీ థామస్‌రెడ్డి ప్రశ్న

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

స్వరాష్ట్ర సాధనలో అనేక త్యాగాలు, నిర్బంధాలు ఎదుర్కొని సకల జనుల సమ్మెలో పాల్గొని ఉద్యమ దిశదశను మార్చిన ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వాలు ఏం చేశాయని తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎమ్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారంనాడాయన ఒక వీడియో సందేశం ఇచ్చారు. దానిలో గడచిన దశాబ్ద కాలంలో ఆర్టీసీ కార్మికులకు దక్కిందేమిటి? అని అడిగారు. ఉద్యమ సమయంలో ఇప్పటి పాలకులు అనేక ఆర్టీసీ కార్మికులకు అనేక వాగ్దానాలు చేశారనీ, వాటిలో ఏ ఒక్కటీ ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. తెలంగాణ కోసం పోరాడడం తాము చేసిన పాపమా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు వేతన సవరణ చేసి, ఆర్టీసీ కార్మికులను ఇప్పటికీ విస్మరించారని చెప్పారు. పాలకులు ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులకు అండగా నిలవాలనీ, వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

విద్యుత్ వెలుగులు సాధించాం...

- టీఎస్ఎస్పీడీసీఎల్‌లో దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సంస్థ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవరం రఘుమా రెడ్డి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తుచేసుకున్నారు. గడచిన తొమ్మిది ఏండ్లలో విద్యుత్‌రంగంలో సంస్థ సాధించిన విజయాలను వివరించారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవల్ని అందిస్తున్నామన్నారు.

ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థల్ని బలోపేతం చేసుకున్నామన్నారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవల్ని అందిస్తూ ఉద్యోగులు తెలంగాణ స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి శ్రీనివాస్, జె శ్రీనివాస్‌రెడ్డి, కె రాములు, జి పర్వతం, సీహెచ్ మదన్ మోహన్‌రావు, ఎస్ స్వామిరెడ్డి, పి నరసింహరావు, జి గోపాల్ తదితరులు పాల్గొని, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

డబ్బులు ఇవ్వట్లే..!



- ధాన్యం నగదు కోసం రైతుల అష్టకష్టాలు
- ఖరీఫ్ విత్తనాలకూ లేవని ఆవేదన
- రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల మెట్రిక్ క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు
- ఖమ్మం జిల్లాలోనే 80 శాతం చెల్లింపులు పెండింగ్
- వెంటనే చెల్లిస్తున్నామంటున్న పౌరసరఫరాల మంత్రి

ధాన్యం రైతుల తిప్పలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఓవైపు అకాలవర్షాలు.. మరోవైపు కొనుగోళ్లలో జాప్యం.. తరుగు పేరుతో మిల్లర్ల దగా.. ఇవి చాలవన్నట్టు నెలల తరబడి చెల్లింపులు లేక పోవడంతో అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు విక్రయించిన వారం రోజుల్లో డబ్బులు జమ చేస్తామన్న అధికారులు 40 రోజులైనా డబ్బులు ఇవ్వకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పెట్టుబడుల కోసం డబ్బులు లేవని.. త్వరగా ఇచ్చేలా చూడాలని కోరుతున్నారు.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో రైతులు సొసైటీ కార్యాలయం నుంచి సీఈవో, సిబ్బందిని బయటకు పంపించి ధర్నా చేశారు. ధాన్యం డబ్బులు చెల్లించాకే పచ్చిరొట్ట విత్తనాలు విక్రయించాలని అడ్డుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అధికారులు, మిల్లుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొనుగోలు పూర్తయిన వెంటనే రైతుల అకౌంట్లో ఆన్‌లైన్ ద్వారా నేరుగా డబ్బులు జమ చేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. కానీ ఇంకా 60 శాతం పైగా రైతులకు ధాన్యం డబ్బులు అందలేదు.

డబ్బుల సంగతేంటి..?

దేశంలోనే రికార్డు స్థాయిలో ఇప్పటి వరకు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ చెబుతున్నారు. 8 లక్షల మంది రైతుల నుంచి రూ.10,200 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని సేకరించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడువేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇప్పటికే 1,400 కేంద్రాల్లో వడ్ల సేకరణ పూర్తవడంతో వాటిని మూసివేసినట్టు చెబుతున్నారు. దీనిలో ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో సగానికి పైగా కేంద్రాలను మూసివేసినట్టు మంత్రి వెల్లడించారు. కానీ పలుకేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి నెలరోజులైనా డబ్బులు అకౌంట్లలో పడలేదని తెలుస్తోంది. రూ.10,200 కోట్లలో ఇంకా సగం మంది రైతులకు డబ్బులు చెల్లించాల్సి ఉందని అధికారిక వర్గాల సమాచారం.

ఖమ్మం జిల్లాలో 80 శాతం రైతుల ఎదురుచూపు

ఖమ్మం జిల్లాలో 80 శాతం మంది రైతులు వడ్ల నగదు కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతం 198 కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నారు. కొనుగోళ్ల పూర్తవడంతో 38 కేంద్రాలను మూసివేశారు. ఏప్రిల్ రెండోవారంలో తెరుచుకున్న ఈ కేంద్రాల్లో ఇప్పటి వరకు 15,298 మంది రైతులు 1.23 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 90కి పైగా రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయించారు. ఖమ్మంలో 50కి పైగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 35కు పైగా మిల్లుల్లో ధాన్యం తీసుకుంటున్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతులకు రూ.253 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు 2,247 మంది రైతులకు రూ.31 కోట్లకు పైగా డబ్బులు మాత్రమే అకౌంట్లలో జమ చేశారు. తిరుమలాయపాలెం, తల్లాడ, కూసుమంచి, నేలకొండపల్లి, కామేపల్లి మండలాల్లోని పలుకేంద్రాల పరిధిలోని రైతులు వడ్లు విక్రయించి 40 రోజులవుతున్నా నేటికీ రూపాయి అందలేదని వాపోతున్నారు.

48 రోజులైనా డబ్బులు జమకాలేదు..



945 టిక్కీల ధాన్యం కాంటా వేసి బుధవారం నాటికి సరిగ్గా 48 రోజులైంది. వరి కోత మిషినోళ్లు, కాంటాలు వేసినోళ్లు, పురుగుమందుల కొట్టోళ్లు.. అందరూ ఇంటి చుట్టూ డబ్బుల కోసం తిరుగుతున్నారు. రేపు, ఎల్లుండి అని చెప్పుకుంటా వస్తున్నా. కాంటాలు పెట్టిన వారంలోపు ఇస్తామన్న డబ్బులు సుమారు.. నెలన్నర అయినా ఇవ్వకపోతే మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి. వర్షాలు పడుతున్నాయి. మళ్లీ విత్తనాలు, ఎరువుల కోసం డబ్బులు ఎవరిని అడగాలి. అందుకే ఆందోళన చేశాం.

- బొగ్గుల పుల్లారెడ్డి, కృష్ణాపురం, తల్లాడ

సకాలంలో కొనట్లేదు.. కొన్నా డబ్బులు ఇవ్వట్లేదు..



ప్రతి గింజా కొంటామన్న ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. ఏర్పాటు చేసినా వివిధ కారణాలతో కాంటాలు సకాలంలో వేయలేదు. వేసినా.. ధాన్యం డబ్బులు వారంలో ఇస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఇవ్వట్లేదు. ఎన్నోసార్లు ఆందోళన చేస్తే కలకోటలో ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కుర్నవల్లిలో ఇంకా కాంటాలు కాలేదు. ఓవైపు వర్షాలు వస్తున్నాయి. విత్తనాలు, ఎరువుల కోసం పెట్టుబడులకు డబ్బులు కావాలి. కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదు.

- తాతా భాస్కర్‌రావు, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు

మృగశిర ముంచుకొస్తున్నా పూర్తికాని ధాన్యం సేకరణ

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 11లక్షల ఎకరాల్లో వరి సాగవ్వగా.. సుమారు 20లక్షల మేరకు ధాన్యం దిగుబడి వస్తుందని తొలుత అధికారులు అంచనా వేశారు. తీరా పంట కోత సమయానికి కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానతో ధాన్యమంతా నేలపాలైంది. అందులో మిగిలిన ధాన్యం, కోసిన పంటను అంచనా గట్టి సుమారు 11.81లక్షల మెట్రిక్ ధాన్యం సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు మళ్లీ లక్ష్యాలు నిర్దేశించింది. అందులో ఇప్పటి వరకు 80శాతం మాత్రమే కొనుగోలు చేశారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే.. కరీంనగర్ జిల్లాలో 2.23లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికిగాను 2.41లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారు. జగిత్యాల జిల్లాలో 4.55లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికిగాను, 3లక్షల మెట్రిక్ టన్నులే సేకరించారు. పెద్దపల్లి జిల్లాలో 3.4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికిగాను 2.30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు.

రాజన్నసిరిసిల్ల జిల్లాలో 1.88లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యానికిగాను 1.71లక్షల ధాన్యం సేకరించారు. మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1.40లక్షల మంది రైతుల నుంచి 9.58లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించారు. ఇంకా 2.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది.

అసలే అకాల వర్షాలకు రావాల్సిన దిగుబడిలో సగమే చేతికి వచ్చినా.. ప్రభుత్వం మాత్రం మృగశిర కార్తె ముంచుకొస్తున్నా.. ఇంకా పూర్తి చేయకపోవడం గమనార్హం.

నిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

- వాస్క్యులర్ సర్జరీ ద్వారా కడుపులో పెద్ద రక్తనాళంకు సర్జరీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అరుదైన వ్యాధికి నిమ్స్ వైద్యులు ఆధునిక వైద్య చికిత్స అందించారు. అత్యంత ప్రమాదకరమైన అయోర్టా (కడుపులో పెద్ద రక్త నాళం ఉబ్బటం) వ్యాధికి సంబంధించి వాస్క్యులర్ శస్త్ర చికిత్సను నిమ్స్ వైద్యులు విజయవంతంగా పూర్తి చేసి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడారు. వివరాల్లోకెళ్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన చింతగుంట్ల గమానియేలు 20 ఏండ్లుగా హైదరాబాద్‌లో చెప్పుల షాపు పెట్టుకుని జీవిస్తున్నాడు. అతనికి గతేడాది డిసెంబర్‌లో జ్వరం రాగా స్వగ్రామం రేపల్లె వెళ్లి పలు ఆస్పత్రుల్లో చూపించుకున్నాడు. ఎక్కడా జ్వరం తగ్గకపోవడంతో మంగళగిరి ఎన్ఆర్ఐకు వెళ్లాడు. అక్కడి వైద్యులు అన్ని పరీక్షలు చేసి కడుపులో నరం ఇన్‌ఫెక్షన్‌కు గురైందని, వెంటనే హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్‌కు వెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లోని ఒక కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులు ఆపరేషన్‌కు రూ.10 లక్షలు ఖర్చవుతుందని చెప్పారు. దాంతో అతను పలువురు విలేకరుల చొరవతో నిమ్స్ హాస్పిటల్‌కు వెళ్లారు. అక్కడ డాక్టర్ రమేష్, డాక్టర్ సంకీర్తన అన్ని పరీక్షలు చేయించి వాస్క్యులర్ సర్జరీకి రిఫర్ చేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వాస్క్యులర్ సర్జరీ హెడ్ డాక్టర్ సందీప్ మహాపాత్ర, వైద్యులు, డాక్టర్ అనూష, డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ పవన్, డాక్టర్ వెంకట్ వైద్య బృందం 13 గంటలపాటు శ్రమించి రోగి కడుపులో ఇన్‌ఫెక్షన్లకు గురై ఉబ్బిపోయిన పెద్ద రక్తనాళంను శుభ్రం చేసి బైపాస్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. కేవలం రూ. 2 లక్షల ఖర్చుతో సర్జరీని నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ కింద చేసినట్టు డాక్టర్ సందీప్ మహాపాత్ర శుక్రవారం తెలిపారు. ఈ మేరకు రోగి బంధువులు నిమ్స్ వైద్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీతోనే తెలంగాణ ఆవిర్భావం

- అవతరణ దినోత్సవంలో కాసాని



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఆవి ర్భావం ఒక చరిత్ర అనీ, టీడీపీ నిర్ణయమే తెలంగాణ సాకారం కావడంలో కీలకమని ఆపార్టీ అధ్య క్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించు కున్నప్పటికీ విద్యార్థులు, యువత, అమరవీరులు కలలుగన్న సమ సమాజం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగి ఆవిర్భావ దినో త్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాసాని జ్ఞానేశ్వర్, జాతీయ జెండాను ఆవిష్క రించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ జెండాను ఎగురవేశారు. టీడీపీ పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. 1969 తెలంగాణ ఉద్యమ సందర్భంలో మేము యువకులుగా ఉన్నాం. ఆనాడు యువత, విద్యార్థులు తుపాకులకు ఎదురొడ్డి పోరాటం చేసి అమరులయ్యారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం రావడం లేదంటూ అదే యువత, విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. పోలీస్ కిష్టయ్య, శ్రీకాంతాచారి తదితరులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జక్కలి ఐలయ్య యాదవ్, అజ్మీరా రాజునాయక్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు నెల్లూరి దుర్గాప్రసాద్, సూర్యదేవర లత, మీడియా వ్యవహారాల కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, కార్యనిర్వాహక కార్యదర్శులు సాయి తులసి, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు షకీలారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు పొగాకు జయరామచందర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో ఆర్టీసీది కీలక పాత్ర

- సకల జనుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగులు ప్రధాన భూమిక పోషించారు
- దశాబ్ది ఉత్సవాల్లో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీది కీలక పాత్రని, సకల జనుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగులు ప్రధాన భూమిక పోషించారని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఎమ్‌డీ వీసీ సజ్జనార్ అన్నారు. తమ జీవితాలను, ఉద్యోగాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ కోసం ఆర్టీసీ ఉద్యోగులు పోరాడారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దీనికాయన ముఖ్య అతిథి హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరులకు నివాళు లర్పించారు. ప్రజల సహకారం, ఉద్యోగుల కృషితో టీఎస్ఆర్టీసీకి ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, సీఎంఈ రఘునాథరావు, చీఫ్ మేనేజర్ ప్రాజెక్ట్స్ విజయ్ కుమార్, సీటీఎం జీవనప్రసాద్, సీఈఐటీ రాజశేఖర్, సీఎఫ్ఎం విజయపుష్ప, బిజినెస్ హెడ్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ తీగల వంతెన ప్రారంభోత్సవానికి మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కరీంనగర్ పట్టణంలోని మానేరు వాగుపై నిర్మించిన తీగల వంతెన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కే తారకరామారావును మంత్రి గంగుల కమలాకర్ ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సిరిసిల్లలో ఆయన మంత్రి కేటీఆర్‌ను కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణి అద్భుత ప్రగతి

లాభాల్లో 421 శాతం వృద్ధి : దశాబ్ది ఉత్సవాల్లో సీఎమ్‌డీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

స్వరాష్ట్ర సాధన తర్వాత సింగరేణి కాలరీస్ సంస్థ అద్భుత ప్రగతిని సాధించిందని ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంతో పోల్చినప్పుడు సంస్థ లాభాల్లో 421 శాతం వృద్ధిని సాధించామన్నారు. అమ్మకాల్లో 176 శాతం, ఉత్పత్తిలో 33 శాతం, రవాణాలో 39 శాతం అభివృద్ధిని కొనసాగించామని వివరించారు. మహారత్న కంపెనీలతో పోలిస్తే టర్నోవర్‌లో సింగరేణి రెండవ స్థానంలో ఉన్నదనీ, స్వరాష్ట్రంలో ఇప్పటి వరకు 19 వేలకు పైగా కొత్త నియామకాలు చేపట్టామన్నారు. ప్రస్తుత సింగరేణి ఉద్యోగుల్లో 45 శాతం యువకులే ఉన్నారని చెప్పారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఈ అండ్ ఎమ్ డీ సత్యనారాయణ రావు, అడ్వైజర్ మైనింగ్ డి.ఎన్.ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం. సురేష్, అడ్వైజర్ లా లక్ష్మణరావు, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎన్.వి. రాజశేఖర్ రావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా పోరాటానికి సిద్ధంకండి

- కార్మికులకు ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య పిలుపు
- నవంబర్‌లో చలో పార్లమెంట్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రవాణారంగ కార్మికులు సుదీర్ఘంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మరో సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని డీసీఎమ్ ట్రాలీ యూనియన్ అడ్డాలో శుక్రవారంనాడాయన ఏఐఆర్‌టీ డబ్ల్యూఎఫ్ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులు హరిస్తూ, అన్ని రంగాల్ని విచ్ఛిన్నం చేస్తున్నదని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకుండా రవాణా నిర్వహణపై పెను ఆర్థికభారాన్ని మోపుతున్నదని విమర్శించారు. ఊబర్, ఓలా పేరుతో అంతర్జాతీయ సంస్థలు దేశంలోని రవాణారంగ కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని చెప్పారు. ఆ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా కేరళ ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక రవాణారంగ యాప్‌ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ యాప్ తయారీ కోసం ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ తీవ్రంగా కృషి చేస్తున్నదనీ, ఈ ఏడాది జులైలో జరిగే సమావేశాల్లో దీనిపై అందరి అభిప్రాయాలు స్వీకరించి, కేంద్ర ప్రభుత్వానికి ఆ ప్రతిపాదనలు సమర్పిస్తామన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు ప్రచారం నిర్వహిస్తామన్నారు. ప్రత్యామ్నాయ యాప్ అమలు, ఇతర రవాణారంగ సమస్యల పరిష్కారం కోసం కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు నవంబర్‌లో చలో పార్లమెంట్ ఆందోళనా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో రవాణారంగ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ఫెడరేషన్ నగర కార్యదర్శి అజయ్‌బాబు అధ్యక్షత వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు రమేష్, రాములు, ఎమ్‌డీ ఫాజిల్, మొయిద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఈఆర్సీలో దశాబ్ది వేడుకలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ)లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చైర్మెన్ టీ శ్రీరంగారావు సభ్యులు ఎమ్‌డీ మనోహరరాజు, బండారు కృష్ణయ్యతో కలిసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఈఆర్సీ ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు.

రాజకీయాల నుంచి తప్పుకోవాలనుకుంటున్నా

- ఇష్టాగోష్టిలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గత ఎన్నికల నుంచి రాజకీయాలు చాలా కమర్షియల్‌గా మారాయని ఎంపీ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాజకీయాల నుంచి తప్పుకుంటే గౌరవంగా ఉంటుందని అనుకుంటున్నట్టు వెల్లడించారు. 30 ఏండ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నాను కాబట్టి అక్టోబర్‌లోనో, నవంబర్‌లోనో రాజకీయాల్లో నుంచి తప్పుకుంటే బాగుంటుందని అనుకుంటున్నట్టు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తనను కలిసి విలేకర్లతో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి వస్తుందో, లేదో తనకు తెలియదన్నారు. కాంగ్రెస్ నుంచి ఎవరో పెద్ద నాయకులు షర్మిలతో మాట్లాడినట్టు అనిపిస్తున్నదని వివరించారు. బీజేపీ ఊపు తగ్గుతున్నదని చెప్పారు. బీజేపీలో ఎవరు మాట్లాడినా సీరియస్‌గా ఆ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని తెలిపారు. బీజేపీలో ఇన్ సైడర్స్ వర్సెస్ అవుట్ సైడర్స్ నడుస్తున్నదని చెప్పారు.తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోడీ అపహాస్యం చేశారని విమర్శించారు. పార్లమెంట్ తలుపులు మూసేసి తెలంగాణ ఇచ్చారనీ పార్లమెంట్‌లో మోడీ ఆరోపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటుపై ఆనాడు హోంమంత్రితో రెండు సార్లు చర్చించానని తెలిపారు. అప్పటి లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ ఎంతో ధైర్యంతో తెలంగాణ బిల్లును పాస్ చేశారని పేర్కొన్నారు. మీరాకుమార్ ధైర్యం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఇప్పుడు ఏలుతున్న వారు తపస్సు చేసినా తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఉద్యోగాలకు సంబంధించి తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదన్నారు. 1200 మంది బలిదానాలు చేశారని గుర్తుచేశారు.

కేజీబీవీ బదిలీలకూ పైరవీల బెడద

పలువురు రాజకీయ నాయకుల జోక్యం

- లోపించిన పారదర్శకత
- ఖాళీలను దాచిన ఎస్పీడీ కార్యాలయం
- ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయ బదిలీలు పైరవీలతో దొడ్డిదారిన జరుగుతాయి. కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు, కొన్ని ఉపాధ్యాయ సంఘాలు పైరవీ చేసి ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాలతో అధికారులు చేపడతారు. అయితే కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేసే ఉపాధ్యాయుల బదిలీలకూ పైరవీ బెడద తప్పడం లేదు. సుదూరంగా చాలీచాలని వేతనంతో దశాబ్దాలుగా ఒకే చోట పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు పదే పదే ప్రభుత్వాన్ని కోరిన మేరకు ఎట్టకేలకు బదిలీలకు అనుమతించింది. బదిలీల పారదర్శకతకు ప్రభుత్వం పాతరేసినట్టుగా విమర్శలు వస్తున్నాయి. అస్మదీయులకు అర్హత లేకున్నా, దరఖాస్తు చేయకున్నా, అనుకూలమైన స్థానాలను కట్టబెట్టేందుకు కొందరు పైరవీలకు తెరలేపినట్టు తెలుస్తున్నది. ఆన్‌లైన్ బదిలీలను కూడా ఎలా దుర్వినియోగం చేయొచ్చో విద్యాశాఖను చూసి నేర్చుకోవాల్సిందేనని ఉపాధ్యాయులు విమర్శిస్తున్నారు. వ్యక్తిగత అవసరాలు, భార్యాభర్తలు ఉద్యోగులు, అనారోగ్యం తదితర కారణాలతో అనుకూలమైన ఖాళీకి బదిలీ కోరుకుందామని దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులకు ఆప్షన్లు ఇచ్చుకునే సమయానికి వారు కోరుకున్న స్థానం కనపడకపోయేసరికి ఆందోళన చెందుతున్నారు. ఎప్పటినుంచో ఖాళీగా ఉండి బదిలీలకు ముందు డీఈవో కార్యాలయం ప్రకటించిన ఖాళీల జాబితాలో ఆప్షన్లు ఇచ్చుకునే సమయానికి అవి మాయమైపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొందరు ఉద్యోగులు ఆ ఖాళీలను ఎందుకు చూపడం లేదంటూ ఎస్పీడీని సంప్రదిస్తే, అవునా... అలాగా...ఉన్నవాటిల్లో ఆప్షన్ ఇవ్వండి అని హేళనగా మాట్లాడినట్టు కేజీ బీవీ ఉపాధ్యాయులు వాపోతున్నారు. సంఘ నాయ కులు అడిగినప్పుడు ఉపాధ్యాయ సంఘాల ప్రతి నిధులు గట్టిగా నిలదీస్తే పైవారి ఆదేశాలమేరకే కొన్ని ఖాళీలను బ్లాక్ చేశామంటూ అధికారులు సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు. అయితే ఆన్‌లైన్‌లో వారు కోరుకున్న స్థానాలు దక్కవనుకున్న కొందరు ఉద్యోగులు రాజకీయ పలుకుబడిని ఉప యోగించి ఖాళీలను బ్లాక్ చేయించుకున్నారని, ఇదే అదనుగా రాష్ట్ర కార్యాలయం స్థాయిలో మరికొన్ని ఖాళీలను బ్లాక్ చేశారన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఈ ప్రహసనంలో పెద్ద ఎత్తున నగదు కూడా చేతులు మారినట్టు విమర్శలొస్తున్నాయి.

పారదర్శకంగా బదిలీలు నిర్వహించాలి : టీఎస్‌యూటీఎఫ్

కేజీబీవీ బదిలీలకు సంబంధించి బ్లాక్ చేసిన ఖాళీలన్నింటినీ ఓపెన్ చేయాలని. పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో అక్రమ బదిలీలు ఒక ఆనవాయితీగా వస్తున్నదని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేజీబీవీ బదిలీల్లో అక్రమాలను అరికట్టకుంటే వాటిలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుంచి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

కేజీబీవీల్లో ఖాళీ ఉన్నా చూపించని పలు పోస్టులు

- ఉదా: వరంగల్ జిల్లాలోని పర్వతగిరి లో పనిచేసే ఎస్‌వో మాధవి అక్కడ నుంచి బదిలీ కాకుండానే ఆ పోస్ట్ ఖాళీగా చూపిస్తున్నారు. హన్మకొండ జిల్లాలో ఖాళీగా ఉన్న ధర్మసాగర్ ఎస్‌వో పోస్టును బ్లాక్ చేశారు. ధర్మసాగర్ స్థానానికి బదిలీ కావాలనుకున్న పలువురు ఎస్‌వోలు అది ఖాళీ కనిపించక ఆందోళన చెందుతున్నారు.
- రంగారెడ్డి జిల్లా కొత్తూరు కేజీబీవీలో పీజీసీఆర్టీ సివిక్స్ పోస్ట్ ఖాళీగా ఉన్నది. కానీ ఆప్షన్ ఇచ్చేటపుడు ఆ పోస్టు ఖాళీగా చూపించడం లేదు.
- మంచాల మండలం పీజీసీఆర్టీ ఎకనామిక్స్ ఖాళీ ఉన్నా కనిపించడం లేదు.
- వరంగల్ జిల్లా పర్వతగిరిలో ఉన్న సీఆర్టీ తెలుగు నల్లబెల్లికి అలాట్ కావడం జరిగింది. కానీ అది ఖాళీగా చూపించడం లేదు.
- మహబూబ్‌నగర్ జిల్లాలోని కేజీబీవీ గండ్వీడ్‌లో పీజీసీఆర్టీ (నర్సింగ్) పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ దాన్ని చూపించడం లేదు.
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట కేజీబీవీలో పీజీసీఆర్టీ బాటనీ పోస్టును ఖాళీ చూపించడం లేదు.
- రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో సీఆర్టీ సోషల్ పోస్టు ఖాళీ అయినా అరైసింగ్ వేకెన్సీగా చూపించడం లేదు.
- నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు కేజీబీవీ ఎస్‌వో ఖాళీగా ఉన్నా చూపించడం లేదు.

ఇవే కాకుండా ఇంకా పలు ఖాళీలను అధికారులు బ్లాక్ చేసినట్టుగా తెలుస్తున్నది.

ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఉద్యమిద్దాం.. : ప్రొఫెసర్ కోదండరామ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదనీ, తమ సమస్యలపై గొంతెత్తితే..అణచి వేస్తున్నారనీ, దోపిడీ, దౌర్జన్యాలకు నిలయంగా తెలంగాణ మారిందనీ, అందుకే ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ అవిర్భావ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. నగర కార్యదర్శి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సభలో కోదండరామ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల పోరాటం ఫలితంగా తెలంగాణ ఏర్పడిందని చెప్పారు. అమరుల త్యాగాల పునాదులమీద రాష్ట్రం అవిర్భవించిందన్నారు. కొందరు తామొక్కరమే..ఈ తెలంగాణ తెచ్చినట్టు చెప్పుకోవటం శోచనీయమని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు తమ అస్తిత్వం కోసం జరిగిన పోరాటమని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో నాయకులు పై నుండి ఊడిపడలేదనీ, వారు ప్రజల నుంచే వచ్చారని చెప్పారు. పాట ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. ఆనాటి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారందరినీ పక్కకు నెట్టి.. రాష్ట్రాన్ని ఒక కుటుంబం తమ చేతిలో బందీగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌కు స్వార్థ ప్రయోజనాలు తప్ప..ప్రజల ప్రయోజనాలు ఏ మాత్రం లేవని విమర్శించారు. ఆధిపత్యం, దోపిడి, నియంతృత్వం లేని తెలంగాణ కోసం తిరిగి కొట్లాడుదామని పిలుపిచ్చారు. మన తోవ అయిపోలేదని భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి నరేశ్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినంక కూడా పోరాటం చేయాల్సి వస్తదని ఆనాడే ప్రొఫెసర్ జయశంకర్ చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నలుగురు హెడ్ కానిస్టేబుల్స్‌కు ఏఎస్ఐలుగా ప్రమోషన్



నవతెలంగాణ -వనస్థలిపురం

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్స్‌గా పని చేస్తున్న పి.శ్రీనివాస్, యం.వేణుగోపాల్, వి.సురేందర్ రెడ్డి, ఎ.యం.ప్రసాద్‌లకు ఏఎస్ఐలుగా ప్రమోషన్ వచ్చింది. ఈ మేరకు ఆ నలుగురిని శుక్రవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ జలంధర్ రెడ్డి, డీఐ వెంకట్, ఎస్ఐలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యత యుక్తంగా తమ విధులు నిర్వహిస్తే ఉన్నత శిఖరాల అధిరోహించడం ఎంతో తేలిక అన్నారు. హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నలుగురికి ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

'ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి'



నవతెలంగాణ -సంతోష్‌నగర్

ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అన్నారు. శుక్రవారం మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని అధ్యక్షులు ఆధ్వర్యంలో జనరల్ సెక్రెటరీ ఫైసల్, హస్సన్, ఫేక్ అహ్మద్, జావేద్, ఆర్షడ్, అహ్మద్ తో కలిసి అబ్దుల్ అజీజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

' రైతు ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ '

● **ఆంగోత్ అనిత నాయక్**

నవతెలంగాణ- సంతోష్‌నగర్



రైతుల ఆదాయాన్ని పెంచి, వారి జీవితాలలో సౌభాగ్యం నింపడానికి గడిచిన తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ చేపట్టిన అన్నదాతల సంక్షేమ పథకాల వలన రాష్ట్రంలో వ్యవసాయ రంగం ముఖ చిత్రమే మారిపోయిందని హైదరాబాద్ జిల్లా తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఆంగోత్ అనిత నాయక్ అన్నారు. ఈ మేరకు నవతెలంగాణతో ప్రత్యేకంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, హెూం మంత్రి మహమ్మద్ అలీ, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, మలక్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, మలక్ పేట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మహమ్మద్ అజాం అలీ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ఎంతోజరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దిగుబడులు, కొనుగోళ్లలో కనీవిని ఎరుగని ప్రగతిని సాధించినట్లు వివరించారు.

నాయకులు సాధారణంగా ప్రవృత్తి రీత్యా రాజకీయాల్లోకి వస్తారు. కష్టపడో, అవకాశాలు, అదృష్టం కలసివచ్చో, యాదృచ్ఛికంగానో పదవులు పొందుతారు. కానీ ఒక నిర్దిష్ట లక్ష్యంతో సుదీర్ఘ కాలంపాటు రాజకీయాలు చేసి, అనుకున్నది సాధించి చూపే వారు ప్రపంచ చరిత్రలో ఎంతో అరుదు. అలాంటి అరుదైన నాయకుడు కేసీఆర్. 1978లో యువజన నాయకుడిగా రంగప్రవేశం చేసిన ఆయన.. 2001 దాకా సాధారణ రాజకీయాల్లో కొనసాగినప్పటికీ ఆయన మనసు తెలంగాణ కోసం పరితపిస్తూనే ఉండేదన్న సంగతి ఆయనతో సన్నిహితంగా ఉన్న అనేకమందికి తెలుసు. ఇక 2001 నుంచి అయితే ఆయన కేవలం 'తెలంగాణ' కోసమే తన జీవితాన్ని అంకితం చేశారు. 2001 నుంచి 2014 దాకా 13 ఏండ్ల పాటు తెలంగాణ సాధన కోసం ఉద్యమం నడిపిన ఆయన..తాను సాధించుకొచ్చిన తెలంగాణలో 2014 నుంచి నేటి దాకా అభివృద్ధి ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఇంత తదేక దీక్షతో, అకుంఠిత సంకల్పంతో ఒకే అంశానికి కట్టుబడి ఉండడం, చివరికి ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడడం అరుదు. నిర్దిష్ట లక్ష్య (ప్రత్యేక రాష్ట్రం) సాధన కోసం పార్టీ పెట్టి, దాన్ని సాధించి, సాధించిన దాన్ని అభివృద్ధి కూడా చేసుకొనే అవకాశం కొందరికే దక్కుతుంది. అలా దక్కిన అరుదైన నాయకుడు కేసీఆర్...ఈ విషయంలో కేసీఆర్‌కు సాటి వచ్చేవారు తెలుగు నాయకుల్లో ఎవరూ లేరు. కేసీఆర్ 9 ఏండ్లలోనే ఇవన్నీ సాధించడం వలన ప్రపంచమే ఆశ్చర్యపోతున్నది. లెక్కకు 9 ఏండ్లే అయినా నిజానికి కేసీఆర్‌కు దొరికింది ఆరేండ్ల సమయమే.. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కొత్త రాష్ట్రం, కొత్త పరిపాలన. దిక్కు లేదు, మొక్కు లేదు. ఎటుపోవాలో, ఏం చేయాలో, ఎక్కడి నుంచి మొదలుపెట్టాలో తెల్వని పరిస్థితి. అటూ ఇటూ నదురుకునే సరికే ఆర్నెల్లు గడిచిపోయాయి. కొంచం కుదురుకుని ప్లానింగ్ చేసుకుందాం అనుకునే సమయంలో కూల్చివేత కుట్రలు. ఎలాగూ విడిపోయాం. మన ప్రాంతానికి వెళ్లి పరిపాలన చేసుకుందాం అనుకోకుండా 'పదేండ్లు మా హక్కు' అంటూ హైదరాబాద్‌లోనే ఉండి, సచివాలయానికి రిపేర్లు చేయిం చుకుని మరీ తిష్టవేసే ప్రయత్నం చేశారు. ఎలాగోలా దాన్నుంచీ తెలంగాణను కేసీఆర్ బయటపడేశారు. అటు కేంద్రం సహాయ నిరాకరణ, తెలంగాణ భూభాగం ఆంధ్రకు అప్పగింత, చివరికి హైకోర్టును ఇమ్మన్నా ఇవ్వనంత కక్ష. పులిమీద పుట్రలా నోట్ల రద్దు విపత్తు. దానివల్ల ఏర్పడిన ఆర్థిక సంక్షోభం. వీటన్నింటినీ ఎదుర్కొ ంటూనే విపక్షాల కుట్రలను చిత్తు చేయడానికి తొలి దఫా ఆర్నెల్లు ముందే ఎన్నికలకు వెళ్లాల్సి వచ్చింది. రెండో దఫా అధికారంలోకి వచ్చాక రెండేండ్లు ఇక కరోనా మహ మ్మారిని, దాని పర్యవసానాలను ఎదుర్కొనడానికే సరిపో యింది. ఇలా మూడేండ్లు తీస్తే ఇక మిగిలింది కేవలం ఆరేండ్లు. అంటే ఇప్పుడు మనం చూస్తున్న అద్భుతమైన తెలంగాణ కేవలం ప్రజల అభివృద్ధి కోసమే గతంలో ఎన్నడు ఎక్కడ జరగనా ప్రయత్నం సీఎం కేసీఆర్ నాయ కత్వంలో జరిగిందన్నారు. ఎరువులు, విత్త నాల కోసం రైతు బంధు పథకం ద్వారా ప్రతి పంటకు రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తున్నారన్నారు.

సమస్యల్లో ప్రజలు.. సంబురాల్లో బీఆర్ఎస్ నేతలు

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్





నవతెలంగాణ - బోడుప్పల్

ఓ వైపు నగర ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతుంటే బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాత్రం సంబరాల్లో మునిగితేలుతున్నారని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు ఏమి సాధించారని జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలని, విజయవంతం చేయాలని కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారని, పదేళ్లలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు అబద్దాలు చెబుతూ ఆర్భాటాలు చేస్తున్నారే తప్ప.. ఆచరణలో పెట్టడంలేదన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గానీ, మంత్రి మల్లారెడ్డి గానీ ఎన్ని నిధులు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బోడుప్పల్ పాలకవర్గం ఏర్పడి మూడేండ్లు గడిచినా ఒక్క రోడ్డు వేసిన పాపాన పోలేదని ఆరోపించారు. కార్పొరేషన్‌లో కమిషనర్, టీపీఓ, అధికారులు మొత్తం ఇంచార్జిలతోనే నడుస్తున్న దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ప్రధాన రోడ్డు యైన మల్లాపూర్ నుండి బోడుప్పల్, చిలుకనగర్ నుండి అంబేద్కర్ విగ్రహం, ఉప్పల్ డిపో నుండి చౌరస్తా వరకు గల రోడ్డులో ప్రతినిత్యం మేయర్, ప్రజాప్రతినిధులు తిరుగుతునే ఉన్నా రోడ్ల దుస్థితి కానరాకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా సంబరాలు, స్వార్థం వదిలి బోడుప్పల్ అభివృద్ధిలో ముందుంటే మేము మీ వెంట ఉంటామని అన్నారు.

పలు చోట్ల ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శ్రీ కృష్ణ దేవరాయ నగర్ చౌరస్తా (ఎస్ కేడి నగర్)లో శుక్రవారం తెలంగాణ ఉద్యమ కారుడు నిమ్మల గిరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరై జాతీయ, బీఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు నక్క వెంకటస్వామి యాదవ్, సరస్వతి, మహబూబ్ అలీ, చిలుమర్తి శేఖర్, పారంద స్వామి, ప్రశాంత్ గౌడ్, కృష్ణ, బాబన్నా, సాయికుమార్, కాశీ, వినయ్ రెడ్డి, రమణ, స్వప్న, రవి, శరత్, శ్రవణ్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవా లలో సందర్భంగా వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి శుక్రవారం పోలీస్ స్టేషన్ పైన ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ సీఐ వెంకటయ్య, ఎస్ఐ లు, స్వామి, జగన్, పరమేష్, రవి, మాధవ రెడ్డి, నర్సింగ్ రాథోడ్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ :



తెలంగాణ రాష్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దిల్ సుఖ్ నగర్ లో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మల్ రెడ్డి రాం రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తర్వాత ఎల్బీనగర్ లోని ప్రతి డివిజన్ పరిధిలో జెండా ఎగురవేసి, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, సురేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఎల్బీనగర్ :

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జీహెచ్‌ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను



జోనల్ కమిషనర్ పంకజం ఎగురవేశారు. తర్వాత ఉతమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు.

చైతన్యపురి :



మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్‌లో చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణాపురం చౌరాస్తాలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోనియమ్మకు పాలాభిషేకం చేసి, జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్,గట్ల రవీంద్ర, దుర్గప్రసాద్, శివ బొడ్డు పల్లి మహేందర్, సంపత్ శ్రీకాంత్ రెడ్డి, సైదులు, సాయి, జగన్నాథం, రామకృష్ణ, నగేష్, జెల్ల నగేష్, శ్రీకాంత్ రెడ్డి, కళ్యాణ్, అచ్చయ్య, మల్లేష్, రాజునాయక్, ప్రేమ్ నాయక్, శ్రవణ్, బర్మా శ్రీధర్, సలీమ్, సంతోష్, హరి, యుగేందర్, అనుదీప్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ :



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్‌లోని చౌరస్తాలో శుక్రవారం టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి సోనియా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ మైనారిటీ చైర్మన్ అహ్మద్ బామ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, నున్యా నాయక్, నగేష్, సాయి గౌడ్, సల్మాన్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సంతోష్ నగర్ :



మలక్ పేట్ నియోజకవర్గం ఆర్టీవో కార్యాలయంలో శుక్రవారం ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. దీనికి ఆర్టీవో సుభాష్ చంద్ర రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, బి.ఉమా, విజయ్ కుమార్, ఏవో ప్రవీణ్, ఏవో మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ముందు శుక్రవారం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ నాగేశ్వర్, ఫ్లోర్ లీడర్లు, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘట్కేసర్ :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోచారం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ బొయపల్లి కొండల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమిషనర్ సురేష్, సీఐ అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పంగ అయోధ్య మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లెలగూడలోని లార్డ్స్ హై స్కూల్లో శుక్రవారం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్దాల



శ్రీలత అనూరాధ, ప్రిన్సిపల్ సతీష్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కయాంజల్ :



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా తుర్కయాంజల్ రైతుసేవా సహకార బ్యాంకులో శుక్రవారం జాతీయ జెండాను డీసీసీబీ వైస్ చైర్మన్, తుర్కయాంజల్ సహకార సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, సంఘ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంఘ సెక్రటరీ వై.రాందాస్, ప్రమీల రాణి, సంఘ సభ్యులు కందాడ లక్ష్మారెడ్డి, బలదేవరెడ్డి పాల్గొన్నారు.

నాగోల్ :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి నాగోల్ లోని ప్రధాన కూడలిలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి, టీఆర్ఎస్ నాయకులు పస్పరి ఈశ్వర్, శ్యామ సుందర్ రెడ్డి, రంగేశ్వరి, శిల్పారెడ్డి, కవిత, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హస్తినాపురం :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ



చిత్రపటానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిరాం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు బలరాం, లతా గౌడ్, షాకీర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు జాతీయ, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మన్సూరాబాద్ లోని మలి దశ ఉద్యమ కారుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, జక్కిడి రఘువీరారెడ్డి, జగదీష్, నగేష్, హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, భాస్కర్, కృష్ణారెడ్డి, మహిళా నేతలు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో హెడ్ స్మార్ట్ స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ - సిటీ బ్యూరో

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో హెడ్ స్టార్ట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి ఎంతోమంది ప్రాణ త్యాగాలు, ఉద్యమాలు చేయడం వలన ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందన్నారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిదేండ్లు కంప్లీట్, పదో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో సాంస్కృతిక కళా ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, డీఈఓ హాజరైనట్లు తెలిపారు. విద్యార్థులు సాంస్కృతిక కళా ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారని చెప్పారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారాని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నట్లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించిన ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

నవతెలంగాణ - హైదరాబాద్

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఫిక్స్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. సాధారణ వినియోగదారులకు 12 నెలలకు 8.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.75శాతం అందిస్తుంది. ఈసందర్భంగా ఉజ్జీవన్ ఎస్ఎఫ్బీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇటైరా డేవిస్ మాట్లాడుతూ... సాధారణ వినియోగదారులకు అత్యధిక వడ్డీ రేటు, ఎస్ఆర్ఆ 12 నెలలు, 80 వారాలు (560 రోజులు) 8.25శాతం ఉంటుందన్నారు. సీనియర్ సిటిజన్లకు అత్యధిక వడ్డీ రేటు 12 నెలలు, 80 వారాలు (560 రోజులు) 8.75శాతం ఉంటుందన్నారు. ప్లాటినా ఎఫ్ 0.20శాతం అదనపు వడ్డీ రేటును పొందుతుందన్నారు. రూ.15 లక్షలకు పైన, రూ.2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. 12 నెలల కాలపరిమితికి ఫిక్స్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించడానికి సంతోషంగా ఉందన్నారు. అధిక రేటు పొడిగింపు స్వల్పకాలిక డిపాజిట్ అవసరాలతో ఉన్న తమ ఖాతాదారులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. రిటైల్ మాస్ మార్కెట్ బ్యాంకుగా తమ గ్రాన్యులర్ డిపాజిట్ బేస్ ను నిర్మించే తమ మొత్తం వ్యూహాన్ని ఇది పూర్తి చేస్తుందన్నారు.

6వేలకు పైగా బ్రాండ్లలో లక్షల స్టైల్స్‌తో అందుబాటులోకి వచ్చిన మింత్ర

నవతెలంగాణ - హైదరాబాద్

మింత్ర ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ -18 (ఈ ఓఆర్ఎస్-18) 6వేలకు పై బ్రాండ్లలో లక్షల స్టైల్స్‌తో అందుబాటులోకి వచ్చింది. గరిష్టంగా 9లక్షల మంది వినియోగదారులను ఏకకాలంలో హ్యాండిల్ చేసేందుకు కంపెనీ సిద్ధంగా ఉంది. మింత్రా 17,000 పైగా మెన్నా నెట్వర్క్ కిరాణా భాగస్వాములు దేశవ్యాప్తంగా ఆర్డర్లను ఎప్పటికప్పుడు డెలివరీ చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ఈసందర్భంగా మింత్రా సీఈఓ నందితా సిన్హా మాట్లాడుతూ... జెనీ లేదా మిలీనియల్స్ కావచ్చు, లేదా టీ2 అండ్ 3నగరాలకు చెందిన తమ వినియోగదారులు కావచ్చు లేదా సౌందర్య ప్రియులు సాటిలేని ఆఫర్లతో ఆకర్షితులవుతారన్నారు.

మింత్రాలో అగ్రగామి టెక్ ఎన్యన్స్మంట్లు, ఫీచర్లతో చక్కని షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు తాము నిరంతరం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తమ ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ కు షారూఖ్ వంటి సూపర్ స్టార్లు తీసిన ప్రచార చిత్రాలతో ఈ షాపింగ్ కోలాహలం వయోవర్గాలు, భౌగోళిక ప్రాంతాలలో ప్రతిధ్వనిని మరింతగా పెంచుతుందని ఆమె పేర్కొన్నారు.

వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి
అష్టమ వార్షికోత్సవం

నవతెలంగాణ - వనస్థలిపురం



వాసవీ మాత ఆలయంలో శుక్రవారం విజయ గణపతి పంచ ముఖీ ఆంజనేయ స్వామి వారి సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి అష్టమ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జయ రాములు, ఫౌండర్ చింతల రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎ. లక్ష్మీ నారాయణ, కోశాధికారి జి. వెంకట స్వామి వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాండురంగ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ 21వ డివిజన్ పరిధిలోని నార్త్ బాలాజీ హిల్స్ కాలనీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండురంగ జన్మదిన వేడుకలను శుక్రవారం బోడుప్పల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తర్వాత పాండురంగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు, నాయకులు తాల్క శత్రుఘ్న, మోతే రాజు తదితరులు పాల్గొన్నారు.

'రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి'



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా రైతు బంధు చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. రైతు బంధు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి, మండల రైతుబంధు కో ఆర్డినేటర్ కందాల బలదేవ్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై సీఎం కేసీఆర్ అన్నదాతల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తారని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పూజారి చక్రవర్తి గౌడ్, ఉపాధ్యక్షులు రాజారామ్, అధికార ప్రతినిధి చెరుకు భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాబు, మైలారం మహేందర్, పాండి నరసింహ పాల్గొన్నారు.

మహంకాళి విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ మేయర్ రామ్మోహన్



నవతెలంగాణ - ఉప్పల్

రామాంతపూర్ డివిజన్‌లోని శ్రీరామ కాలనీలో శుక్రవారం నిర్వహించిన మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతిరి కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇటికల విష్ణు మూర్తి, కోశాధికారి చంద్రయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, శైలేందర్ లు పాల్గొన్నారు.

తెలంగాణలో వడ్డెరులకు అందని సంక్షేమ పథకాలు

నవతెలంగాణ - సంతోష్ నగర్



తెలంగాణ వచ్చి 10 ఏండ్లు అయినా వడ్డెరులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని వీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది గుంజి సంతోష్ కుమార్ వడ్డే రాజ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా వీఆర్పీఎస్ నాయకులు శుక్రవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఇతర కులాలకు అభివృద్ధి ఫలాలు దక్కాయన్నారు. కానీ వెనుకబడిన వడ్డెర కులం మాత్రం అభివృద్ధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి చేయుత లేకపోగా.. ఉన్న పథకాలను కూడా తీసివేయడం చాలా బాధాకరం అన్నారు. రిజర్వేషన్ పరంగా కూడా ఎంబీసీల నుండి తొలగించడం, కాంట్రాక్ట్ పర్సెంటెజీ తగ్గింపు, లేబర్ కార్డుల జారీలో జాప్యం వలన వడ్డెర్ల సమాజంలో అట్టడుగుకి నెట్టబడిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-మల్కాజిగిరి

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి సత్య సాయి సేవా సమితి మల్కాజిగిరి ఏ.వి.స్వామి కుటుంబ సభ్యులు 20 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా రంగా విజయ్ కుమార్ విచ్చేయగా ఏ.వి.స్వామి, దుర్గ ప్రసాద్, కనక దుర్గ, ప్రసన్న, వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్, మహిళ అధ్యక్షురాలు ఎన్.శాంతా బాయి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జి.ఎచ్.ఎం.సి కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. పుట్ట పర్తి సత్య సాయి సేవా సమితి వారు ఇలా దివ్యాంగుల కోసం అనేక కార్యక్రమాలు చేస్తుంటారని. వారికి హదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-జవహర్ నగర్

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్‌లోని కౌకూర్ దర్గా సమీపంలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కౌకూర్ దర్గా సమీపంలో గుర్తు తెలియని మగ వ్యక్తిపడి ఉన్నట్టు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా వ్యక్తి అప్పటికే మృతి చెంది ఉన్నాడు. సుమారు అతని వయస్సు 45-50లోపు ఉంటుందని, నలుపు రంగు, తెల్లని గడ్డం, బట్టతల, ఛాతి ఎడమభాగంపై పుట్టమచ్చ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. సమాచారం తెలిసిన వారు 8712662097, 8712662099, 8712662188 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

జిల్లాలో ఘనంగా ప్రారంభమైన దశాబ్ది ఉత్సవాలు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్రావతరణ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి
- పతాకావిష్కరణ, అవార్డుల ప్రదానోత్సవం
- అమరవీరులకు మంత్రి, కలెక్టర్ నివాళ్లు
- పతాకావిష్కరణ, అవార్డుల ప్రదానోత్సవం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, శాఖ మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, , జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, పోలీస్ అధికారులు జిల్లా స్థాయి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి శామీర్‌పేటలోని సమీకత జిల్లా అధికారుల కార్యాలయ ప్రాంగణం (కలెక్టరేట్) ఆవరణలో ముఖ్య అతిథి మంత్రి మల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పదేండ్లలో జిల్లాలో చేపట్టిన వివిధ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను , రాష్ట్రం ఏర్పడక ముందు, రాష్ట్రం ఏర్పాటైన తర్వాత, ప్రస్తుతం జరిగిన అభివద్ధిని సమావేశంలో వివరించారు. ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి మంత్రి మల్లారెడ్డి అవార్డులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలోని స్వయం సహాయక సంఘాలు (సెల్ఫ్ హెల్ప్ గ్రూపు)లకు రూ.18 కోట్ల 35 లక్షల 33 వేల నిధులను ఆ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మజారాణికి చెక్కు రూపకంగా అందించారు. అలాగే మెప్మా వారికి రూ.16 కోట్ల 61 లక్షలకు సంబంధించిన చెక్కును పీడీ అనిల్‌కు మంత్రి అందజేశారు. 176 స్వయం సహాయక సంఘాలకు, 1,978 స్ట్రీట్ వెండర్స్ (వీధి వ్యాపారులు)లు ఈ నిధుల ద్వారా స్వయం సమద్ధి సాధించి అభివృద్ధి చెందాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, కమిషనర్ ఆఫ్ పోలీస్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, పోలీసు అధికారులు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు రవి, మల్లయ్యతో పాటు ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

రైతు దినోత్సవ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో శనివారం నిర్వహించనున్న రైతువేడుకల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా వ్యవసాయాధికారిణి రేఖామేరీ, కీసర ఆర్డీవో రవి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా అధికారులతో రైతు దినోత్సవ కార్యక్రమాల పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉన్న తొమ్మిది రైతు వేదికల వద్ద జిల్లా వ్యవసాయాధికారిణి రేఖామేరీ పర్యవేక్షిస్తుండగా రైతువేదికలకు సంబంధించి ప్రత్యేక అధికారిగా కీసర ఆర్డీవో రవిని నియమించి ఆయా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22వ తేదీ వరకు నిర్వహించు కార్యక్రమాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అన్ని రైతువేదికలును మామిడి తోరణాలు,పూలతో అలంకరించి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ లను అందంగా అలంకరించి డప్పులు, వాయిద్యాలతో ఊరేగింపుగా రైతు వేదికల వద్ద పర్యవేక్షించాల న్నారు. ప్రతీ కేంద్రాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని, సమావేశంలో రైతులకు పంటలపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని, అలాగే రైతులకు ప్రభుత్వం అందించిన రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్తు తదితర అంశాలపై లబ్ది పొందిన రైతులతో మాట్లాడించాలని సూచించారు. సభలో గ్రామా వారీగా రైతు వారీగా వ్యవసాయ విస్తరణధికారులు ప్రోగ్రెస్ రిపోర్ట్ చదివి వినిపించాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయా ఉద్యాన శాఖలు ప్రచురించిన కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించి పంపిణి చేయాలన్నారు. వెయ్యి



మంది రైతులకు మంచి భోజనం పెట్టాలన్నారు. అణువైన స్థలంలో భోజన ఏర్పాట్లు చేయాలని అవసరమైన షామియానాలు, కుర్చీలు, తాగునీరు సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. రైతు వేదికలతో పాటు విత్తన,రసాయన ఎరువుల దుకాణాలు, రైతు ఆగ్రో సేవా సంస్థలు, మండల వ్యవసాయ కార్యాలయాలు, ఫాక్స్ కేంద్రాలకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సభలో రైతుబంధు సమితి నాయకులు, సర్పంచులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, ఫ్యాక్స్ చైర్మన్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో పాటు మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొనేలా అందరిని ఆహ్వానించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, కీసర ఆర్డీవో రవి, జిల్లా ప్రత్యేకాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ విజన్ వల్లే అన్ని రంగాల్లో అభివృద్ధి

- జలమండలి ఎండీ దానకిశోర్
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రజల ఎన్నో ఏండ్ల స్వరాష్ట్ర కాంక్షను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు సాకారం చేశారని జలమండలి ఎండీ దానకిశోర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఎండీ ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జల మండలి వినియోగ దారులకు, ఉద్యోగులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎండీ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రాష్ట్ర ప్రజల్ని ఏకం చేసి, ఎన్నో ఏండ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కాంక్షను సీఎం కేసీఆర్ నెరవేర్చారని అన్నారు. అంతేకాకుండా తెలంగాణను దేశానికే తలమానికంగా నిలపడం గొప్ప విషయమని కొనియాడారు. ఒకవైపు హైదరాబాద్ నగర ప్రజలకు వందేండ్లకు సరిపడా నీటి నిల్వకు భరోసా కల్పించారని, దీనికోసం భారీ రిజర్వా యర్లను నిర్మించారని ఉద్ఘాటించారు. మరోవైపు రోజూ ఉత్పన్నమయ్యే మురుగునీటిని 100 శాతం శుద్ధి చేయ డానికి ఎస్టీపీలను నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇదంతా సీఎం కేసీఆర్ విజన్ వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మన వంతు పాత్రగా తాగునీటి సరఫరా, మురుగు శుద్ధి నిర్వహణలో సమర్థంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారా యణ, ఈఎన్సీ, ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కష్ణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, ఫైనాన్స్ డైరెక్టర్ వాసుదేవనాయుడు, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్, తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సీజీఎంలు, జీఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పట్టుదల ఉంటే యువత ఏదైనా సాధిస్తుంది

- రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ క్రిశాంక్

నవతెలంగాణ-కంటోన్మెంట్

పట్టుదల ఉంటే యువత ఏదైనా సాధిస్తుందని తెలంగాణ మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ క్రిశాంక్ అన్నారు యువతలో ఉత్సాహాన్ని పెంచేందుకు వారి సమస్యలు తెలుసుకునేందుకు 6వ వార్డ్ లోని గోల్డెన్ పాయింట్ కేఫ్‌లో మన్నె క్రిశాంక్ 5వ "కేఫ్ పాలిటిక్స్" కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన యువతకు ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు ఏ విధంగా పొందాలి పోటీ పరీక్షలు ఏ విధంగా రాయాలి అనే అంశాలను యువతకు చెప్పారు. యువత రాజకీయాల్లో ఏవిధంగా రావాలన్న విషయాన్ని కూడా



చెప్పారు. సమస్యలపై ఏ విధంగా స్పందించాలి, యువత ప్రసంగాలు ఏ విధంగా చేయాలని వివరించారు. క్రిశాంక్ తెలిపిన అంశాలను యువత కూడా ఆసక్తిగా విన్నారు. కార్యక్రమంలో సంజయ్, నవీన్, రఘు, కళ్యాణ్, హరీష్, ఉదయ్ తదితర యువకులు పాల్గొన్నారు..

బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయాలి

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-మల్కాజిగిరి

బంగారు తెలంగాణా దిశగా అడుగులు వేయాలని స్థానిక శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం మల్కాజ్ గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. అమర వీరుల స్తూపం దగ్గర నివాళ్లర్పించి కేక్ కటింగ్ చేసి అనంతరం ఉద్యమకారులను సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాముయాదవ్, మీనా ఉపేం దర్ రెడ్డి, నాయకులు రాముయాదవ్, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు, సత్యమూర్తి, పివి సత్యనారాయణ, సూరి, గుండా నిరంజన్, సిద్ధిరాములు,మోహన్ రెడ్డి, సంతోష్ రాందాస్, కష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మల్కాజిగిరి జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యలయంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ రాజు, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాముయాదవ్, రాజలక్ష్మి, మీనా ఉపేందర్ రెడ్డి, జితేంద్ర నాథ్, నాయకులు పిట్ల శ్రీనివాస్,రాముా యాదవ్,గుండా నిరంజన్, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు, సత్యమూర్తి, పీవీ సత్యనారాయణ, సూరి తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి కోర్టుకు సంబంధించి ఒక కోర్టును శుక్రవారం డైట్ కళాశాలలో మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బీఆర్ మధుసూదన రావు ప్రారంభించారు. కీసర పీఎస్ అధికార పరిధి కేసులను కోర్టు విచారించనుంది. పారంభోత్సవానికి పలువురు న్యాయవాదులు జిల్లా జడ్జీలు మహిళా న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కిరణ్ కుమార్, ఫస్ట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జై విక్రమ్, రెండో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ మహేష్‌నాథ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ పూజ, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ పీ వరుణ్ తేజ్, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, సెకండ్ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దిలీప్ నాయక్, మూడో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ చిరాకు మెహతా, మల్కాజిగిరి కోర్టు జిల్లా అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కోట రామచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో రైల్ భవన్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైల్ భవన్‌లో శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విజన్ వల్లే రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించిందనీ, ప్రస్తుతం అనేక రంగాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందనితెలిపారు. నగరంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో హైదరాబాద్ మెట్రో రైల్‌ది కీలక పాత్ర అని, ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. హెచ్ఎంఆర్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద్ మోహన్, జనరల్ మేనేజర్లు రాజేశ్వర్, ఎం. విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఈవై సాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదేండ్ల తెలంగాణ ప్రగతి రతనాల వీణ

- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి
- పలు ప్రాంతాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నాచారం

పదేండ్ల ప్రగతి రతనాల వీణ నా తెలంగాణ అని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ ఎఫ్‌సీ ఎలిఫెంట్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై అమరవీరులకు ఆయన నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘనమైన చరిత్ర, విశిష్ట సంస్కృతులకు నిలయమైన తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లలో ఎన్నో విజయాలు సాధించి, మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి, సకల జన సుఖినోభవంతులా సాగిపోతున్న తెలంగాణ అభివద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నందికొండ శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు



కిరణ్ కుమార్, తండా వాసుదేవ్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు, నాయకులు పాల్గొన్నారు.

నాచారం డివిజన్ వార్డు కార్యాలయం వద్ద దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, వేముల మారయ్య, కట్ట బుచ్చి గౌడ్, తుంగ తిరుపతి, తాటిపల్లి రవీందర్ రెడ్డి, సుగుణాకర్ రావు, రాజబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కాప్రా : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జాతీయ జెండాను ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ



కమిషనర్ శంకర్, కార్పొరేటర్లు స్వర్ణ రాజు, సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, జెరిపోతుల ప్రభుదాస్, పన్నలా దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ వార్డు కార్యాలయంలో జాతీయ జెండాను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆవిష్కరించారు. డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, సంక్షేమ సంఘ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు మోహన్, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, అలీముద్దిన్, అశోక్ రెడ్డి, కుమార్, సాయి కుమార్, నవీన్, రామక్రిష్ణ, మల్లేష్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని న్యూక్లియర్ ఫ్యూజన్ కాంప్లెక్స్ ఆవరణలో గల అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ,మాజీ కంటోన్మెంట్ ఇన్‌చార్జ్ గొల్లూరి అంజయ్య, ఎన్ఎఫ్‌సీ ఉద్యోగులు, ఉద్యమకారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ పరిధిలో జయ శంకర్ విగ్రహానికి , చక్రిపురం లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. కార్యక్రమంలో





డివిజన్ నాయకులు,ఉద్యమకారులు పాల్గొన్నారు.

శ్రీ భావనాఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, పద్మశాలి టౌన్ షిప్ ముందు మెయిన్ గేట్ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సొసైటీ అధక్షులు సీత ఆంజనేయులు పతాకావిష్కరణ చేశారు. కార్యదర్శి పున్న రమేష్, కోశాధికారి అవ్వారు రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు వీడేం సుదర్శన్, కర్నాటి నాగభూషణం, గుర్రం విశ్వేశ్వర్ రావు, సొసైటీ సభ్యులు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కంటెన్మెంట్ : తెలం గాణ మినరల్ కార్పొరేషన్ చైర్మెన్‌మన్నె క్రిశాంక్ కంటోన్మెంట్‌లోని 3వ వార్డు అంబేద్కర్ హట్స్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానికులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.అశోక్, వెంకట్, కనకసుందర్, గురు వయ్య, బాలరాజు, అంజి, మోని, రఘు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.



చక్రిపురం కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కే బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు డీఎం కొండారెడ్డి , ఎస్ అశోక్, కోశాధికారి అర్జున్ వరాల, సంయుక్త కార్యదర్శులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, జీ మురళి, ప్రచార కార్యదర్శి వెంకటేష్ గుప్తా, యాకయ్య ,సలహాదారులు ఎం వేణు గోపాల్ రెడ్డి , కేసి గంగిరెడ్డి, పి వెంకట్ రెడ్డి, ఏం లక్ష్మణ్ గౌడ్ ,జి పాండు ,ఎం వెంకటేష్ పాల్గొన్నారు.



నాగారం లో బీఆర్ఎస్ పార్టీ జెండా అవిష్కారిస్తున్న నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్



రాంపల్లిలోని కేజీఆర్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ పీవీ రమణారావు ,చైర్మెన్ గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో కళశాల ప్రిన్సిపాల్‌లు విజయ్ కుమార్‌లు రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు.



నాగారం సెరినిటీ పాఠశాలలో వేడుకలు



కీసరలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కీసర ఎంపీపీ

నవతెలంగాణ-మేడ్చల్

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. NO. 1452 OF 2022

Between:-
Union Bank of India [A Govt. of India under taking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law) &Authorized Officer
......Plaintiff
And
Gulammahmood Khan, ...Defendant
To
Gulammahmood Khan, S/o.Gulamghose Khan, Aged about 33 Years, Occ: Business, R/o.H.No.19-3-263/A/60/2, New achireaddy Nagar, Hyderabad-500064.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,81,878-10ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 08-06-2023.

In case of your failure to attend before the Court on 08-06-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

//BY ORDER OF THE COURT//
T. Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD.
I.A. No. 52 OF 2022 IN O.S.No. 50 of 2016.

Between:
M. Vthal Died Per Lrs.
.....Petitioner /Plaintiff
AND
Narsingh Rao & Others
....Respondent /Defendants
To,
M. Sunitha W/o Mr. Mahesh & D/o M. Narsing Rao, Age about 38 years, Occ: Housewife, H.No. 13-4-606/2, (Part of 13-4-6060/1) Jiyaguda, Hyderabad. (Respondent No.4)
M. Saikiran S/o late M. Narsing Rao, Age about 26 years, Occ : Business H.No. 13-4-606/2, (Part of 13-4-6060/1) Jiyaguda, Hyderabad. (Respondent No.5)

Take notice that the Plaintiff herein namely M. Vithal Per Lrs M. Kalpana & others filed the above Suit for DECLARATION OF TITLE AND RECOVER OF POSSESSION before the Hon'ble Court and the same is posted to 07.06.2023 for your appearance. Hence you are hereby directed to appear either in person or through Advocate on **07.06.2023 at 10:30 AM** before the Hon'ble Court lest the matter would be decided as per law.

By order of Court
M.VIDYA SAGAR
Advocates
13-6-460/115, Maheshnagar,
Gudimalkapur, Hyd.
Mobile No: 99480-46972

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
I.A.No 60 OF 2022 In O.S.No. 923 OF 2016

Between:-
Amber Balram Mudiraj and others
.....Petitioners / Plaintiffs
AND
Smt. Keerthana @ Sumalatha
.....Respondents / Defendants

NOTICE

To
1) Smt. Keerthana @ Sumalatha W/o Late Amber Harikanth Mudiraj @ Haribabu D/o Kolanu Narender Mudiraj, Aged about: 41 years, Occ: Household, R/o Plot No.21, Sanjiva Colony, Opp Balaji Temple, New Bowenpally, Secunderabad, and also R/o H.No.7-4-78/1, Madhavi Nagar, Ferozguda, Bowenpally, Secunderabad, T.S.
2. Mohammed Nusrath Ali S/o. Quader Ali Aged about: 48 years, Occ: Business, R/o H.No.16-6-134, Osmanpura, Chaderghat, Hyderabad, T.S.

Take notice that in the above I.A.Nos.60 and 61 of 2022 filed against you for passing final decree in terms of preliminary decree with respect to schedule A and Schedule B Property and also appointment of Advocate Commissioner for meets and bounds and to entitlement of the 1/8th share each to suit schedule A & B Properties and the same stands posted on 15-06-2023 in the above referred court. You are required to appear in the court personally or through a pleader on **15-06-2023 at 10.30 AM** or otherwise the matter shall be decided in your absence on merits.

(BY THE ORDER OF THE COURT)
Sd/-
Mohammed Zakir Hussain
Advocate
O/o at 19-3-294/A/33/161B, Fatima Nagar, Vattepally, Hyderabad,
Cell No.9391124928

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT; HYDERABAD.
O.S NO. 2337 OF 2023

Between:
Palangthod Kavita and Others
....Petitioners.
AND
The Tahsildar/MRO and All Concerned
....Respondent.
To
The Tahsildar/MRO and All Concerned,

Please take notice that the above named plaintiffs have filed suit for Declaration of Legal Status/Heir of Late Palangthod Ramesh Lal, S/o.Palangthod Kishan Lal If any person are persons having any objection (s) in that regard may kindly approach the Hon'ble 19th Junior Civil Judge City Civil Court at Hyderabad on 07-06-2023 at 10.30 A.M. failing which the matter will be heard according to law.

// BY ORDER OF COURT //
M/s.SUNIL GAWSANE B.COM, LLB,
Advocate
D.No.16-1-570, Saidabad
Hyderabad-59
Ph.No .9491380880

ఆలిండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ అంబర్‌పేట డివిజన్ ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

ఆలిండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ అంబర్‌పేట డివిజన్ ఉపాధ్యక్షులుగా పటేల్ నగర్‌కి చెందిన దేవరకొండ ఎల్లయ్య చారి నియమతులయ్యారు. శుక్రవారం ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ బ్రహ్మాజీ లక్ష్మణాచారి, తెలంగాణ ఇన్‌చార్జి శ్రీశైలం శ్రీనివాస్ చారి, అంబర్ పేట కాన్స్టెన్సీ జనరల్ సెక్రెటరీ సింగ్ జి.నరేందర్ చారి, శ్రీ జైన్ కుమార్ చారి సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఎల్లయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. విశ్వకర్మల ఐక్యత, వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.



బీఆర్ఎస్ నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు పూల బొకే అందించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పత్తి అనిల్‌కుమార్‌కు కిషన్‌రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ సీనియర్ నాయకులు పత్తి అనిల్ కుమార్‌ని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.గౌతమ్ రావు, మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, గంధమాల ఆనంద్ గౌడ్, యశ్వంత్, తిరుపతి గుప్తా తదితరులు ఉన్నారు.

స్వరాష్ట్ర సాధన ఉద్యమ అమర వీరులకు జోహార్లు

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర దశాబ్ది వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరులకు జోహార్లు అర్పిస్తున్నానని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ పోలీసు వందనం స్వీకరించి జాతీయ జెండా ఎగరేసిన అనంతరం మాట్లాడుతూ నీళ్ళు, నిధులు నియమకాల కోసం 14 ఏండ్ల పాటు సుదీర్ఘంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల ఆత్మ బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం దశాబ్దానికి చేరుకుంటున్నదన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం వల్ల ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి సంక్షేమ పథకాలను వినూత్న పద్ధతిలో అమలు చేసి దేశంలోనే రాష్ట్రం ఆదర్శంగా నిలిచేలా చేశారన్నారు. జీహెచ్ఎంసీ మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన ప్రజా రవాణా కోసం ఆధునిక రోడ్డు వ్యవస్థ, సంక్షేమం, సామాజిక, ఆర్థిక పరమైన అభివృద్ధికి నగర వాసులకు జీహెచ్ఎంసీ ద్వారా పూర్తి తోడ్పాటు అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి, అడిషనల్ కమిషనర్ ప్రియాంక అలా, ఈఎన్‌సీ జియా ఉద్దీన్, ప్రాజెక్ట్ సీఈ దేవానంద్, అడిషనల్ కమిషనర్లు సరోజ, విజయలక్ష్మి, జయరాజ్ కెనడీ, యాదగిరిరావు, సీసీపీ దేవేందర్ రెడ్డి, అడిషనల్ సీసీపీ శ్రీనివాసరావు, హౌసింగ్ ఎస్ఈ విద్యాసాగర్, ప్రాజెక్ట్ ఎస్ఈలు వెంకటరమణ, రవీందర్ రాజు, ఎస్‌డబ్ల్యూఎం కోటేశ్వరరావు, చీఫ్ ఎంటమాలజిస్ట్ డా.రాంబాబు తదితర విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సెట్విన్‌తో లక్షా 20 వేల మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాధి

- సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాలరావు
- మెరిట్ సర్టిఫికెట్ల ప్రదానం



నవతెలంగాణ-ధూల్‌పేట్

సెట్విన్ సంస్థ లక్షా 20 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ వృత్తి విద్యా నైపుణ్య కోర్సుల్లో శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు ఇచ్చిందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయంలో గతేడాది సంస్థలో శిక్షణ పొంది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కోర్సుల వారీగా మెరిట్ సర్టిఫికెట్లను ప్రదానం చేసే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగరేశారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. సెట్విన్ ఆధ్వర్యంలో సుమారు 50 కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి సబ్జెక్ట్‌లో అన్ని కేంద్రాలను కలిపి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 2023 మే వరకు లక్షా 20 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ వృత్తి విద్యా నైపుణ్య కోర్సుల్లో శిక్షణ అందించామన్నారు. వీరిలో అనేక మంది విదేశాల్లో కూడా ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో డీజిల్ మెకానిక్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, ఆటో ఎలక్ట్రీషియన్ తదితర కోర్సులకు మంచి డిమాండ్ ఉండటంతో ఎక్కువ మంది ఇక్కడ ఉద్యోగాల్లో స్థిరపడిపోయారన్నారు. రాష్ట్రంలో వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో సెట్విన్ ముందంజలో ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువ మందికి నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ అందించాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ ఎం.ఎ. మోయిజ్, సూపరింటెండెంట్ పిబిఎస్. ప్రసాదావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తూ నల్ల జెండాలు, నల్ల బెలూన్స్‌తో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ మిడతనపల్లి విజయ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నామనీ, అన్ని విద్యార్థి సంఘాలు ఏకతాటి పైకి వచ్చి నిర్ణయం తీసుకుని తమ నిరసన తెలియజేస్తున్నామని తెలిపారు. తెలంగాణ విద్యార్థి అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ ప్రత్యేక రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ దోపిడీకి గురై అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందన్నారు. దగా పడ్డ తెలంగాణలో కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బతుకు తెలంగాణ కావాలని ప్రజలు కోరుకుంటుంటే బార్ల తెలంగాణగా మార్చారన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి దశాబ్ది ఉత్సవాలను విరమించుకుని ప్రగతి తెలంగాణ కోసం పాటుపడాలనీ, లేదంటే త్వరలోనే అన్ని విద్యార్థి సంఘాలు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి విద్యార్థి గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించిని ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉరిబెండి వెంకట్ యాదవ్, రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నాయకులు గంటెపంగు నాగరాజు, దాత్రిక స్వప్న, ఈశ్వర్, దేవేందర్, గిరిజన మహాశక్తి స్టేట్ ప్రెసిడెంట్ చందర్ నాయక్, మాదిగ జేఏసీ స్టేట్ సెక్రెటరీ జెస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్, విద్యార్థి సంఘం దశరథ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం.ప్రసాద్, నక్క మహేష్, గణేష్, నరేష్, కిరణ్, రేవంత్ బొమ్మెర స్టాలిన్ పాల్గొన్నారు.

నిద్రావస్థలో ఇంజినీరింగ్ అధికారులు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు



నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ ఇంజినీరింగ్ విభాగం అధికారుల అలసత్వానికి పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హబ్సిగూడ కూడలిలో ఫుట్ పాత్ నిర్మాణం కోసం రెండు నెలల క్రితం రత్నదీప్ నుంచి స్ట్రీట్ నెంబర్ 1 సమీపంలో ఉన్న ప్రధాన రహదారి వెంట రోడ్డు తవ్వి వర్క్ చేయకుండా వదిలేశారు. దీంతో నిత్యం ఇక్కడ పలు షాపింగ్ మాల్స్, స్థానికంగా ఉంటున్న వారు, ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నట్టు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రధాన రహదారిపై నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి కానీ నెలలు గడుస్తున్నా పనులు నత్తనడకన చేయడం స్థానికులు ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఎంతో మంది స్వల్పంగా గాయపడ్డారనీ, ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వీడి నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయంలో ఉప్పల్ సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం ఈఈ, ఏఈని సంప్రదించగా వారు స్పందించక పోవడం శోచనీయం.

4న జరిగే లింగయత్ ర్యాలీని వ్యతిరేకిస్తున్నాం



నవతెలంగాణ-బంజారాహిల్స్

వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ కబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు మస్తాన్ అశోక్, మఠాధిపతులు పీఠాధిపతులు పాల్గొని ఈనెల 4వ తేదీన జరిగే లింగాయత్ ర్యాలీని వ్యతిరేకించాలనీ, వీరశైవ లింగాయతులు ఎవరూ ఆ ర్యాలీలో పాల్గొనవద్దని పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లా డుతూ సాంస్కృతులు ఒక్కటే ఆచారాలు వేరైనప్పటికీ కలిసి ఉందామని చెప్పి రాజకీయ లబ్ధి కోసం విడగొట్టే ప్రక్రియ చేపడుతున్న ఈ ర్యాలీ ఉద్దేశాన్ని వ్యతిరేకిస్తూ ఈ ర్యాలీలో పాల్గొనవద్దని వీరశైవ లింగాయ తులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వీరశైవులు అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు జహీరాబాద్ ఎంపీ బీబీ పటేల్ సహకారం గొప్పదని కొనియాడుతూ వీటిని విచ్ఛిన్నం చేయడానికి మహారాష్ట్ర కర్ణాటక లింగా యతులను ఇక్కడ కలిపి ఓసీలో ఉన్నవారు ఓబీసీలో ఉన్న తమను విచ్ఛినం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఓబీసీ లింగాయత్ ర్యాలీ అంటే తాము పాల్గొంటామని అలా ర్యాలీకి నామకరణం చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. లింగాయత్ అధ్యక్షులు ఈశ్వరప్ప శంకర్పటేళ్ల ఈ సవాల్‌ను స్వీకరించి నేటి రాత్రి 12 గంటల వరకు తమకు సమాధానం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బసవ సంఘం అధ్యక్షులు ఈశ్వర ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు రుద్రమదేవి, దిగంబర్ మఠాధిపతులు పీఠాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తార మైదాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రజిత, స్టాఫ్ నర్స్ స్రవంతి, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్. ఏఎన్ఎంలు లక్ష్మీ, స్వాతి, ఆశావర్కర్‌లు విజయలక్ష్మి, సంధ్య, కవిత, హైమది, నజియా, రజిత, విజయ పాల్గొన్నారు.

ఇసామియా బజార్‌లో..

ఇసామియా బజార్, సుల్తాన్ బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహక,పీహెచ్ఎన్ లు రామలక్ష్మి, విజయమ్మ, ఏఎన్ఎంలు, ఫార్మసిస్టు రాధిక, ల్యాబ్ టెక్నీషియన్ సునీల్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గుల కుంటలో..

బొగ్గులకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మజ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ప్రియాంక, ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతి, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్‌లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



కింగ్ కోఠి జిల్లా హాస్పిటల్‌లో..

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రామదాస్, ఫార్మసిస్ట్ జ్యోతి, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్‌లో..

కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, హెచ్‌ఓడీ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, ఆర్ఎంఓ డాక్టర్ జయ మనోహరి, డాక్టర్ కరుణ, ఆఫీస్ సూపరింటెండెంట్ సునీల్, సీనియర్ అసిస్టెంట్ బి.రాజు, సంతోష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రవి, స్రవంతి, నిహారిక, టి.రాజు పాల్గొన్నారు.



కోఠి డీఎంహెచ్ఎస్ ఆవరణలో

కోఠి డీఎంహెచ్ఎస్ ఆవరణలో ఉన్న ప్రాంతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శిక్షణ కేంద్రం వద్ద నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో ఆరోగ్య విద్యా విస్తరణ అధికారి డి.వెంకటరామనరసయ్య, డాక్టర్ రాజశేఖర్, గెజిటెడ్ ఆఫీసర్ ఎస్.రామాంజనేయులు, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ వసంత, జయలలిత, నర్సు బాయి పాల్గొన్నారు.

ఓయూ : విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యను అందిస్తున్న వారిలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలు పెంపొందించి వారి భవితకి పెద్దపీట వేస్తామని కె.వెంకన్న జూనియర్ కళశాల వైస్ ఛైర్మన్ కె.భిక్షపతి అన్నారు. శుక్రవారం తార్నాకలోని కె.వెంకన్న జూనియర్ కళాశాలలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ



జెండాను ఎగురవేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రాం బాబు, వైస్ ప్రిన్సిపాల్ రాజేష్, కాలేజ్ అడ్మిన్ సునీల్ కుమార్, నీట్ ఐఐటీ అధ్యాపకులు ఆర్కే పాండే, జి.గౌరవ వేంద్రసింగ్, పష్పి, యశస్కర్, శ్రీనివాస్, విద్యార్థులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఓయూ నాన్ టీచింగ్ హెూంలో..

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఓయూ మూడు బోధనేతర సంఘాల అధ్వర్యంలో నాన్ టీచింగ్ హెూంలో జాతీయ పతాక ఆవిష్కరణ, ఆచార్య జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలి చేశారు. బి.జ్ఞానేశ్వర్, తెలంగాణ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయేస్ అసోసియేషన్ అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ విజయ్ కుమార్, రవి, అక్బర్ బేగ్, భీమయ్య, జలీల్, భూమ రావు, శంకర్ నాయక్, సురేష్, శ్రీనివాస్ శంకరయ్య, రాకేష్, ఆంజనేయులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో..

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీఆరేస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మోటపోతుల రమేష్ గౌడ్ అద్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆరెస్ రాష్ట్ర నాయకులు రాంనర్సింహ గౌడ్, బీఆరేస్వీ నేతలు కొంపల్లి నరేష్, గణేష్, విజయ్, శ్రావణ్, సంజయ్, శేఖర్, శ్రీధర్, నరేష్, అజీజ్, సికిందర్ పాల్గొన్నారు.

ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట..

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట బీఆర్ఎస్ సీనియర్ నేతలు మంద సురేష్, బండారు వీరబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్ నాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి పాలనను కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



విజయ డెయిరీలో..

విజయ డెయిరీలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డెయిరీ చైర్మన్ సోమ శరత్ కుమార్ జెండాను ఎగరేశారు. సీఎం కేసీఆర్ తోడ్పాటు తో సమాఖ్య రాష్ట్రంలో నిర్వీరామంగా ఉన్న డెయిరీకి మేఘ డెయిరీ నిర్మాణం, రైతులకు రూ. 4 ఇన్సెంటివ్ ఇస్తూ పాడి రైతులను వెన్నుతట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ, రిటైర్డ్ ఐఏఎస్ ఆధార్ సిన్హా, జీఎంలు మల్లయ్య, మల్లికార్జున్, కమేష్, దేవేందర్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట..

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట ఓయూ వీసీ ప్రొ.రవీందర్ జాతీయ జెండాను ఎగరేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణ, అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ధూల్‌పేట్ : రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం చాంద్రాయణ గుట్ట సర్కి ఫూల్ బాగ్ లోని జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కార్యాలయంలో జోనల్ పరిధిలోని సర్కిల్‌ల అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జోన్ జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్..



ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో..

ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరిస్తున్న హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, హాస్పిటల్ యంత్రాంగం, తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్‌లో..


రాష్ట్ర దశాబ్ది వేడుకల సందర్భంగా చార్మినార్ నియోజకవర్గంలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో డారుల్ షిఫాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరాసత్ అలీ బాక్రి.

అంబర్‌పేట : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహంకాళి ఆలయంలో ప్రచార రథం వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంబర్‌పేట చే నెంబర్ చౌరస్తాలో జాతీయ జెండా ఎగురవేసి అనంతరం బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్, సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్, నాగేష్ గౌడ్, జీవన్ గౌడ్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న నాయకులు..

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గాప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు











పంజాల గిరిధర్ గౌడ్, హబీబ్, అంజి, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కాలేరు

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్‌లో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఉత్సవాలను ప్రారంభించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అలీ కేఫ్ చౌరస్తా, గోల్నాకలోని డీ మార్ట్, బాగ్ అంబర్ పేటలోని రెడ్ బిల్డింగ్, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా, కాచిగూడలోని లింగంపల్లి చౌరస్తాలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, చంద్రమోహన్, ఎర్ర భీష్మ దేవ్, కొమ్ము శ్రీను, సీనియర్ నాయకులు, డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ హన్నస్ స్కూల్‌లో..

సెయింట్ హన్నస్ స్కూల్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు చైర్మన్ ఎం.సల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.





తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దేవత సోనియాగాంధీ

- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ విగ్రహం వద్ద టీపీసీసీ జాయింట్ సెక్రటరీ బండారి నవీన్ గౌడ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి హజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కొండకింది పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బందీగా బాలనర్సింహ, సీనియర్ నేత పుష్పరాజ్ హాజరై సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎరువుల మహేందర్, హేమంత్, మదారి శ్రీను, శామ్యూల్,ఆకుల నరేందర్, జహంగీర్, రిషి యాదవ్, డివిజన్ యూత్ ప్రెసిడెంట్ భరత్, చిటుకోరు క్రిష్ణ, వినోద్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

నవ తెలంగాణ- మేడ్చల్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మేడ్చల్ మున్సిపాల్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు నందా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, వైస్‌చైర్మన్ చీర్లరమేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు మర్రి నర్సింహారెడ్డి, విష్ణుచారి, నడికొప్పు నాగరాజు, మల్లేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రవీందర్, మధుకర్, నరేందర్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరుల కలలు కమ్యూనిస్టులతోనే సాధ్యం



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ అమరుల కలలు కమ్యూనిస్టులతోనే సాధ్యమని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కార్యదర్శి ఈ .ఉమా మహేష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి అధ్యక్షత జాతీయ పతాకాన్ని ఆయనతోపాటు సీపీఐ సీనియర్ నాయకులు నారాయణలు ఎగరేశారు. ఈ సందర్భంగా ఈ .ఉమా మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు కేవలం బీఆర్ఎస్ కాకుండ యావత్తు తెలంగాణ సమాజం పోరాడిందని.. కానీ నేడు కేవలం కేసీఆర్, కేటీఆర్‌లు బీఆర్ఎస్ లు పోరాడినందుకే వచ్చినట్లు వ్యవహరించడం తగదని ఇది హాస్యాస్పదమన్నారు. నాడు తెలంగాణ వ్యతిరేకులు నేడు తెలంగాణ క్యాబినెట్‌లో ఉండడం సిగ్గుగా ఉందని నేడు ప్రజలు తెలంగాణ కొంతమంది కి మాత్రమే వచ్చిందని బాధపడుతున్నారని అన్నారు. బీజేపీ ,ప్రధాని మోడీ తెలంగాణ ఏర్పాటునే అవమాన పరిచేలా నిండు పార్లిమెంట్ లో మాట్లాడటం మోడీకి తెలంగాణ పై ఉన్న ద్వేషం తెలియచేస్తుందని ఇక్కడి బీజేపీ నాయకులు ముందుగా మోడీ నుండి జవాబు తీసుకొని చెప్పాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత సీపీఐ గా తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారని వాటిని సీపీఐ గా అమలు కొరకు పోరాడేందుకు సిద్ధం అని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కూడా సీపీఐ మెజారిటీ స్థానాల్లో పోటీచేసి బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయం సీపీఐ అని భావించేలా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్ కార్యదర్శి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్,సీపీఐ నాయకులు రాజు, నగేష్ చారి, ఖయుమ్, మహబూబ్, నరేందర్,రాములు,శంకర్,మల్లేష్,మునలయ్య,వెూగిలెయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

కేపీహెచ్‌బీ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బాలాజీనగర్ పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు లు పాల్గొని కె.పి.హెచ్.బి కాలనీ రోడ్ నెంబర్ 1, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ కార్యాలయం వద్ద, వివేక్ నగర్ వద్ద, బాలాజీనగర్ విజయదుర్గ సెంటర్ వద్ద , రాఘవేంద్ర కాలనీ లలో కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల



ప్రాణత్యాగాల స్పూర్తితో సాధించిన తెలంగాణలో స్వరాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో అభివృద్ధి సంక్షేమం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే నినాదంతో పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపిన ధీరుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ముఖ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళామణులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హైదర్నగర్ డివిజన్లో ....

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర అవతారణ దశాబ్ది ఉత్సవాలలో హైదర్ నగర్ డివిజన్ పరిధి సమతా నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో , హెచ్ఎంటీ శాతవాహన నగర్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొని ఆయా ప్రాంతాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలులతో



కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ ప్రతినిధులు, ఉద్యమకారులు, పాత్రికేయ మిత్రులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ డివిజన్‌లో..

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని 9 వ ఫేస్ లోని భారత రాష్ట్ర సమితి కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, పాతురు గోపి, రామారావు, వెంకటరెడ్డి రాంబాబు నాయుడు, గఫూర్ భారతి ,హేమ ,వెంకటలక్ష్మి ప్రభాకర్, పద్మ, లీల, రాము వెంకటరమణ, వెంకటేశ్వరరావు, ప్రతాప్ ప్రసాద్, కృష్ణమూర్తి, భాస్కర్ నాయి, రాజా వెంకటరావు సుమతి, బేగం , మహిళలు పాల్గొన్నారు.

కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. జోనల్ కమిషనర్ మమతలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఎం కేసీఆర్ సచివాలయంలో చేపట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. డీసీలు, ఎస్ఈలు, సీపీ ఈఈలు, ఏసీపీలు, ఏఎంఓహెచ్‌లు, ఇతర జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

" ప్రగతి నివేదిక-బుక్ లెట్" ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శుక్రవారం పేట్ బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గడిచిన 9 ఏళ్లలో రూ 6 వేల కోట్లతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల"ప్రగతి నివేదిక" "బుక్‌లెట్" ను ఎమ్మెల్యే జర్నలిస్టు యూనియన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నాడు-నేడు జరిగిన ప్రగతిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిజం అనేది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. అందరం కలిసి పని చేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలుగుతామని చెప్పారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చర్చా వేదికగా నిలిచేలా తన తండ్రి స్వర్గీయ కే.ఎం. పాండు జ్ఞాపకార్థం ప్రెస్ క్లబ్ సమావేశ మందిరాన్ని సొంత నిధులతో నిర్మిస్తానని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టులకు తానెప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు , ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటనన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అర్హులైన జర్నలిస్టులకు అందజేసేందుకు తప్పక సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాల కంటే నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఇన్చార్జీలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



కేసీఆర్ సారధ్యంలోనే తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కలను సార్థకం చేసుకుని నేటికీ 9 ఏండ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వ ఆధ్వర్యంలో. నేడు ప్రతిష్టాత్మకంగా 21 రోజులపాటు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జరుపుతోంది. అందులో భాగంగా బాలానగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. అమరులకు నివాళులర్పించి అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణ చేసి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంద్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ మెరుపు ఉద్యమంతో ఉవ్వెత్తున ఎగసిపడి 2014లో కేంద్ర ప్రభుత్వం హయాంలో తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) కీలక పాత్ర వహించిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దశలవారీగా అభివృద్ధి చెందుతూ రైతులకు సాగునీరు, ఉచిత విద్యుత్ ఇస్తూ పంటల దిగుబడిని భారీగా పెంచిందని చెప్పుకొచ్చారు. అంతేకాక ఐటీ రంగం, విద్యా వ్యవస్థ, ఆరోగ్య రంగం ఇలా చాలా రంగాల్లో తెలంగాణ రాష్ట్రం చెప్పుకోదగ్గదని అభివృద్ధిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కాలనీ బస్తీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. శుక్రవారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలసి ఎమ్మెల్యే ఓల్డ్ బోయినపల్లిలోనిపలు ప్రాంతాలలో రూ.137 లక్షల నిధులతో సీసీ రోడ్డు పునరుద్ధరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పైప్ లైన్ల కొరకు రోడ్లు తవ్వడంతో రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కొన్ని రోజులు దానిపై రోడ్డు వేసే పరిస్థితి లేదని, అందుకు రోడ్డు పునరుద్ధరన పనులను త్వరితగతిన చేపడుతున్నామని తెలిపారు. అంతేకాకుండా కూకట్‌పల్లిని ఆదర్శ



నియోజకవర్గంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే 95% పనులు పూర్తయ్యా యని తెలిపారు. డివిజన్ పరిధిలోని స్వర్ణధామ నగర్ కమాన్, ఆర్ఆర్ నగర్, వల్లభ నగర్, ఫాతిమా మజీద్, ప్రేమ్ సాగర్ అపార్టుమెంట్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్ల పనులనుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నో అద్భుత సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్



- జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్
- ఉద్యోగులతో కలిసి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ.. నివాళి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఉదయం గృహకల్ప ప్రాంగణంలోని టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయంత్రం జిల్లా కార్యవర్గం, అన్ని యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, వందలాది ఉద్యోగులతో కలసి జిల్లా కార్యాలయం నుంచి అమరవీరుల స్తూపం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో గత తొమ్మిదేండ్లుగా జరిగిన ప్రగతిని వివరించారు. రాష్ట్రంలో ప్రజల కోసం కేసీఆర్ ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు.సుపరిపాలన అంచెలంచెలుగా ముందుకు సాగుతుందన్నారు. ఈ శుభతరుణంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికిపైగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలు, హెల్త్ కార్డులు విడుదల చేయాలని, పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, జిల్లా కార్యవర్గం కె.ఆర్.రాజ్ కుమార్, బాలరాజు, కుర్రాడి శ్రీనివాస్, ఖలీద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శంకర్, శ్రీధర్, ముకీమ్, దేవేందర్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, కుతుబుద్దీన్, రాజ్ కుమార్, రజ్వి, కృష్ణ తదితర వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

వాకిటి రామ్ రెడ్డి కవితల్లో ఎంతో విశిష్టత

- పారిశ్రామిక వేత్తలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి రంగారెడ్డి నగర్ డివిజన్, రంగారెడ్డి నగర్ ప్రాం తానికి చెంది న మానస టూల్ టెక్ అధినేత, అభినవకవి, పుడమి అవార్డు గ్రహీత వాకిటి రామ్‌రెడ్డికి గాంధీనగర్ ఐలా కార్యాలయ ఆవరణలో పారిశ్రామిక వేత్తలు సన్మానం నిర్వహించారు. ఐలా కమిషనర్ విజయ ముఖ్య అతిథిగా పాల్గొని రామ్ రెడ్డి ని సన్మానించారు .ఈ సందర్భముగా ఆమె మాట్లడుతూ వాకిటి రామ్ రెడ్డి పారిశ్రామిక వేత్తగా, పలువురికి ఉపాధి కల్పిస్తూ ,ప్రవృత్తిగా జనచైతన్య పాటలు రాసిపాడుతూ సభికులను మైమరిపిస్తారని ,తెలంగాణ అభివృద్ధి పై అద్భుతమైన పాటలు రాసారని అభినందిస్తూ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో చెర్మన్ వెంకట్ రాజం ,ఇండస్ట్రియల్ అధ్యక్షులు పైడిపల్లి స్వామిగౌడ్ ,రవిందర్ రావు ,జగదీష్ ,ఇంద్రసేనా రెడ్డి ,సుధాకర్ ఐలా అదికారులు సుధాకర్ ,నరసింహ్మ ,దయానంద్ , సిబ్బంది తదితరులు పాల్గొని అమరులకు నివాళిలు అర్పించారు

విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంనిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ సుందరయ్య భవన్ వద్ద జన విజ్ఞాన వేదిక నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక నాయకుడు అఖిల్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అఖిల్‌రెడ్డి జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి మల్లాచారి మాట్లాడుతూ ప్రజల కొరకు, ప్రజలకై, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల సంక్షేమంకోసం, అభివృద్ధికోసం పనిచేయాలని తెలిపారు.. విద్య-వైద్యం ప్రజలందరికి అందుబాటులో ఉండాలని వ్యవసాయం, పారిశ్రామిక, సేవారంగాలు అభివృద్ధి చెందినప్పుడే వ్యక్తి కొనుగోలు శక్తి పెరుగుతుంది. తద్వారా రాష్ట్ర తలసరి ఆదాయం, రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో అభివృద్ధి జరుగుతున్నప్పటికి అదే విధంగా సైన్స్ ఎంతో వేగంగా నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి చెందుతుంది. కాని ప్రజలలో కూడ మూఢ విశ్వాసాలు పెరుగుతున్నాయని, పాఠశాల స్థాయిలోనే శాస్త్రీయ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులలో ప్రశ్నించేతత్వం పెరుగాలని, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆ వైపు దృష్టి మరింత పెంచాలని జనవిజ్ఞాన వేదిక ఆ దిశగా వెళుతుందని, విద్యా విధానంలోనే ఆ మార్పు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక బాచుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు జి అనంత కుమార్, కే. శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి సర్టిఫికెట్ల ప్రదానం

నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యాలయ పరేడ్ గ్రౌండ్,అంతాయిపల్లి జిల్లా అధికారుల సమీకృత భవన సముదాయంనందు రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు, నైపుణ్యాభివృద్ధి శాఖా చామకూర మల్లారెడ్డి. ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య ,సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, అతిథులుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సందేశం అనంతరం జిల్లా వ్యాప్తంగా పలు మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ ఆయా విభాగాల అధికారులకు, సిబ్బందికి, సర్టిఫికేట్లు అందించారు. ఎన్. ఎం. సి. కమిషనర్ రామకృష్ణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రశాంతికి, ఏఈ రాకేష్ కి సర్టిఫికేట్ లను ప్రధానం




చేయడం జరిగింది. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్థానిక జిల్లా క్రీడాకారులకు అవార్డ్ లు, ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల ,మున్సిపల్ కార్పొరేషన్ల, గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భరత సింహారెడ్డి




నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం. కార్పొరేట్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి.ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య , కృష్ణ , సాయిలు , నార్లకంటి ప్రతాప్ , వీరారెడ్డి , బాలయ్య , రామస్ , నర్సింగ్ రావు , ప్రభాకర్ రెడ్డి , రమేష్ , చక్రి , రాజు , బి చౌదరి సతీష్, నవీన్ రెడ్డి, పాపయ్య , శంకర్ ,అంజయ్య , సింహాద్రి ,శ్రీనివాస్ ముదిరాజ్ , నందు గౌడ్ , శ్రీకాంత్ రెడ్డి , మహేష్ గౌడ్ , నందు గౌడ్ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల వేడుకలో భాగంగా డా. బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచవాలయంలో వేడుకలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ దశాబ్ది సందేశం,ప్రసంగం కార్యక్రమంలో మంత్రి వర్యులు మల్లారెడ్డితో కలిసి పాల్గొన్న మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి , ప్రజాప్రతినిధులు.

నవతెలంగాణ-దుండిగల్


సిరిసిల్ల జిల్లాలో మంత్రి కేటీఆర్


సిద్దిపేట జిల్లాలో మంత్రి హరీశ్ రావు


కామారెడ్డి జిల్లాలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి


రంగారెడ్డి జిల్లాలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి


మేడ్చల్ జిల్లాలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి


కరీంనగర్ జిల్లాలో మంత్రి గంగుల కమలాకర్


జనగామ జిల్లాలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


నిర్మల్ జిల్లాలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



భూపాలపల్లి జిల్లాలో పల్లా రాజేశ్వర్ రెడ్డి


మహబూబాబాద్ జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్


సూర్యాపేట జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డి


జగిత్యాల జిల్లాలో మంత్రి కొప్పుల ఈశ్వర్


ఉన్నత విద్యామండలి కార్యాలయంలో..


వనపర్తి జిల్లాలో మంత్రి నిరంజన్‌రెడ్డి


నిజామాబాద్ జిల్లాలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి


రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైకోర్టులో జాతీయ జెండాను ఎగురవేసిన సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు.


టీఎన్‌జీఓ కార్యాలయంలో...

ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు

నవతెలంగాణ-విలేకరులు

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు జిల్లాల్లో మంత్రులు పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. పదేండ్ల కాలంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. రాబోయే రోజుల్లో జిల్లాల్లో మరింత అభివృద్ధి చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.


అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో..


మెదక్ జిల్లాలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్


మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రి శ్రీనివాస్ గౌడ్


ఖమ్మం జిల్లాలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్


గాంధీ భవన్ వద్ద లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్

నవచిత్రం


నిఖిల్

స్వయంభూ..

హీరో నిఖిల్ తాజాగా భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం విదితమే. ఇది నిఖిల్ నటిస్తున్న 20వ చిత్రం. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి 'స్వయంభూ' అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు మేకర్స్. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. ఈ ఫస్ట్-లుక్ పోస్టర్‌లో నిఖిల్ యుద్ధభూమిలో పోరాట యోధుడిలా కనిపించారు. ఈ ఏడాది ఆగస్టు నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్ట్ ఫస్ట్‌లుక్‌తో క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. నిఖిల్ కెరీర్‌లోనే అత్యంత భారీగా, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో రూపొందనుంది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, డీవోపీ : మనోజ్ పరమహంస, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జిటి ఆనంద్.

రెయిన్ బో చివరే.. ఒక వర్ణం చేరెలే

'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 'బొమ్మరిల్లు' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' అనే సినిమాతో సరికొత్తగా అలరించనున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో దివ్యాంశ కౌశిక్ కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 9న తెలుగు, తమిళ భాషల్లో భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సరికొత్త మేకోవర్‌తో కనిపిస్తున్న సిద్ధార్థ్ ఈ చిత్రంతో మరో భారీ విజయాన్ని అందుకోవడం ఖాయమనే అంచనాలున్నాయి. అలాగే ఈ సినిమా నుంచి విడుదలైన 'కయ్యాలే', 'పెదవులు వీడి మౌనం', 'ఊపిరే' పాటలు విశేష ఆదరణ పొందాయి. లేటెస్ట్‌గా ఈ చిత్రం నుంచి 'రెయిన్ బో' అనే పాట విడుదలైంది.


'టక్కర్' నుంచి 'రెయిన్ బో' అనే నాలుగో పాటను శుక్రవారం రిలీజ్ చేసింది చిత్ర బృందం. ఈ చిత్రానికి నివాస్ కె ప్రసన్న సంగీతం అందించగా, కృష్ణకాంత్ అన్ని పాటలకు సాహిత్యం అందించారు. 'కయ్యాలే' ఫుల్ వీడియో సాంగ్‌ని విడుదల చేసి సరికొత్త ట్రెండ్‌కి శ్రీకారం చుట్టిన మేకర్స్, 'రెయిన్ బో' సాంగ్‌ని కూడా ఫుల్ వీడియో విడుదల చేసి ఆ ట్రెండ్‌ని కొనసాగించారు. నాయకానాయికలు కారులో వెళ్తూ, దారిలో కలిసిన వారితో సరదాగా గడుపుతున్నట్టుగా పాట చిత్రీకరణ సాగింది. నివాస్ కె ప్రసన్న మరోసారి తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశారు. సంగీతానికి తగ్గట్టుగా సిద్ధార్థ్ తన ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో ఆకట్టుకున్నారు. 'రెయిన్ బో చివరే ఒక వర్ణం చేరెలే' అంటూ కృష్ణకాంత్ పాటను ఎత్తుకోవడమే కొత్తగా ఎత్తుకున్నారు. ఆయన సాహిత్యం ఎప్పటిలాగే కట్టిపడేసేలా ఉంది. సంగీతానికి, సాహిత్యానికి తగ్గట్టుగా బెన్నీ దయాల్, వృష బాబు ఎంతో ఉత్సాహంగా పాటను ఆలపించారు. మొత్తానికి 'టక్కర్' నుంచి విడుదలవుతున్న ప్రతి పాట ఎంతగానో ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను పెంచేస్తున్నాయి అని చిత్ర బృందం తెలిపింది. ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకుని, ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ ఎంతో నమ్మకంగా ఉన్నారు.

అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీశ్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: వాంచినాథన్ మురుగేశన్, ఎడిటర్: జీఏ గౌతమ్, ఆర్ట్ డైరెక్టర్: ఉదయ కుమార్ కె, స్టంట్స్ కొరియోగ్రఫీ: దినేష్ కాశి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మయాంక్.


దివ్యాంశ కౌశిక్, సిద్ధార్థ్



ఓ సామాన్యుడి సంతకం


విరాట్ కర్ణ

శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో ద్వారకా క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి ఓ సినిమాని నిర్మిస్తున్నారు. విరాట్ కర్ణను హీరోగా పరిచయం చేస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ శుక్రవారం ప్రకటించారు.

ఈ సినిమా కోసం పవర్ ఫుల్, మాస్-అప్పీలింగ్ టైటిల్ 'పెద కాపు-1'ని దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల లాక్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విరాట్ కర్ణని ఇంటెన్స్, రగ్గడ్‌గా ప్రెజెంట్ చేశారు. భారీ జనసమూహంలో విజయానికి సంకేతంగా అభివాదం చేస్తూ కనిపించారు కర్ణ. 'ఓ సామాన్యుడి సంతకం' అనేది సినిమా ట్యాగ్‌లైన్. ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. మిర్యాల సత్యనారాయణ రెడ్డి సమర్పిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. సరికొత్త కాన్సెప్ట్‌తో భిన్న కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ సినిమా అందరినీ కచ్చితంగా మెప్పిస్తుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఈ చిత్రానికి సంగీతం - మిక్కీ జె మేయర్, డీవోపీ - చోటా కె నాయుడు, ఎడిటర్ - మార్తాండ్ కె వెంకటేష్, ఫైట్స్: పీటర్ హెయిన్స్, కొరియోగ్రాఫర్ - రాజు సుందరం.

నయా క్రైమ్ థ్రిల్లర్

బిఎన్‌కె ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ప్రొడక్షన్ నెం1గా రూపుదిద్దుకుంటున్న చిత్రం గురువారం ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. మనోజ్ ఎల్లుమహంతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంతో ప్రదీప్ విరాజ్ హీరోగా పరిచయం అవుతుండగా, ఆయన సరసన దివ్య ఖుష్వా హీరోయిన్‌గా నటించనుంది. లవ్ అండ్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రాన్ని బిఎన్‌కె (బంగారు నవీన్ కుమార్) భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా క్లాప్ కొట్టగా, దర్శకుడు వి.సముద్ర కెమెరా స్విచ్ఛాన్ చేశారు. వ్యాపారవేత్త రామ్ ఎర్రమ్ స్క్రిప్ట్‌ని చిత్ర యూనిట్‌కు అందించారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈ చిత్రం గురించి నిర్మాత బిఎన్‌కె మాట్లాడుతూ,' దర్శకుడు మనోజ్ చెప్పిన మంచి కథతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఆయన కథ చెప్పిన విధానం ఎంతగానో నచ్చింది. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి. అందుకే బడ్జెట్ విషయంలో రాజీ పడకుండా నిర్మించనున్నాం. మంచి క్యాస్ట్ అండ్ క్రూని దర్శకుడు సెలక్ట్ చేస్తున్నారు. మా బ్యానర్ నుంచి వస్తున్న ఈ మొట్టమొదటి చిత్రం ఘన విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం' అని అన్నారు.

'క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ప్రతీ సీన్ ఉత్కంఠతను కలిగించేలా ఈ సినిమా ఉంటుంది. నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత బిఎన్‌కెకి ధన్యవాదాలు. ఆయన నమ్మకాన్ని ఖచ్చితంగా నిలబెట్టుకుంటాను. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తాం' అని దర్శకుడు మనోజ్ తెలిపారు.

ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: పంకజ్ తట్టోడ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ప్రసన్న ఆంజనేయులు, స్టోరీ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: మనోజ్ ఎల్లుమహంతి.


ప్రదీప్ విరాజ్, దివ్య ఖుష్వా



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.